

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



ప్రకాశం

16

శుక్రవారం 5 జనవరి, 2018

(Dwaraka) https://t.me/telugudailynews

డీసీఎంఎస్ పాలకవర్గం రద్దు!

6 లో



సంతనూతలపాడు మండలం పి.గుడిపాడులో అక్రమంగా ఆన్‌లైన్ చేసిన డొంక పోరం బోకు భూమి

డొంకభూమి ఆన్‌లైన్

రెవెన్యూ అధికారుల అక్రమాలకు అంతులేకుండా పోతోంది. డబ్బిస్తే ఎటువంటి భూమి అయినా వారిపేరున ఆన్‌లైన్ అయిపోతోంది. ఒక మండలంలో కాకుంటే మరో మండలంలో నమోదు అవుతోంది. ఎస్ఎన్‌పాడు మండలంలో కొందరు అక్రమార్కులు అధికారులతో కుమ్మక్కై తహసీల్దార్, కంప్యూటర్ ఆపరేటర్‌కు మాత్రమే తెలిసిన డిజిటల్ కీని ఉపయోగించి 4.52 ఎకరాల డొంక పోరంబోకు భూమిని ఓ మహిళ పేరు మీద ఆన్‌లైన్ చేయించారు. ఇందుకుగాను నజరానాగా సుమారు పది లక్షల రూపాయలు ముట్టజెప్పారు. చివరకు విషయం తెలుసుకున్న ఆ మండల అధికారులు నోరెళ్లబెట్టారు. ఇదెలా సాధ్యమంటూ తలలు పట్టుకున్నారు. తమ ప్రమేయం లేకుండా, ఎటువంటి ఆధారాలు లేకుండా ఆన్‌లైన్ చేయడంపై పాలుపోని స్థితిలో ఉన్నారు.

- నాలుగు కోట్ల విలువైన భూమి కబ్జా
- డిజిటల్‌కీ తెలుసుకొని మార్పిడి
- ఒక మండల భూమి మరో మండలంలో ఆన్‌లైన్లో నమోదు
- నజరానాగా రూ. 10 లక్షలు
- 4.52 ఎకరాలు అప్పనంగా పరాధీనం
- వెలుగుచూస్తున్న రెవెన్యూ లీలలు
- ఎలా చేశారో తెలీక తలలు పట్టుకుంటున్న అధికారులు

15 లో



విశాఖలో ఆత్మహత్య చేసుకున్న హెచ్ఎంపాడు మండలం పెదగొల్లపల్లికి చెందిన రాజేష్‌రెడ్డి కుటుంబం

ఉసురు తీసిన ఆర్థిక ఇబ్బందులు

- ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న భార్యాభర్తలు
- విశాఖలో ఘటన
- మృతులది కనిగిరి ప్రాంతం

వివరాలు 7లో..

జిల్లాకు వచ్చే నెలలో జగన్ పాదయాత్ర

7 లో

సన్నద్ధం కావాలని బాలినేని, సజ్జల పిలుపు



ఫొటోలు లేకుండా పంపిణీ చేసిన కొత్త రేషన్ కార్డు

తప్పుల తడక

- నమోదుకాని కుటుంబ సభ్యుల పేర్లు
- ఫొటోలు అప్‌లోడ్ చేసినా మిస్సింగ్
- మళ్లీ ఫొటోలు కావాలంటున్న సిబ్బంది
- ఘొల్లుమంటున్న కార్డుదారులు

వివరాలు 15లో..



కందుకూరులో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్, పక్కన ఎమ్మెల్యే పోతుల

- అర్హులందరికీ అందజేస్తాం
- ఈ జన్మభూమిలోనే మంజూరు
- మార్చి 1 నుంచి అమలు
- కలెక్టర్ వినయ్ చంద్
- కందుకూరులో ఎమ్మెల్యే పోతులతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఉగాదికి కొత్త పింఛన్లు

15 లో



బాలుడి కిడ్నాప్

రూ. 70 లక్షల డిమాండ్

15వ పేజీలో...

(Dwaraka) https://t.me/telugudailynews

- ఆడపిల్లలకు ఆదరువుగా సైకిళ్ల పంపిణీ
- తగ్గిన డ్రాపవుట్స్
- సమయం, డబ్బు ఆదాతోపాటు ఆరోగ్యమూ మెరుగు
- సత్ఫలితాలిస్తున్న పథకం

'బడికొస్తా'.. చదివిస్తా...!

చీరాల, జనవరి 3 : ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే వారిలో ఎక్కువ మంది పేద, మధ్య తరగతులకు చెందిన పిల్లలే ఉంటారు. అలాంటి వారికి సుమారు 4, 5వేల రూపాయల విలువ చేసే సైకిళ్ల ఉచితంగా ఇవ్వడం మంచి తోడ్పాటు, ప్రోత్సాహం కూడా. అంతేగాక ఒకే ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థినులు ఒకరికొకరు తోడుగా సైకిళ్లపై రావటం అలవాటు చేసుకోవటంతో వారి మధ్య స్నేహసంబంధం పెంపొందటంతోపాటు సమయమూ ఆదా అవుతుంది. ఇంకో ముఖ్యమైన అంశం రక్షణగా కూడా దొరుకుతోంది. చీరాల మునిసిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు సుమారు 3, 4కిలోమీటర్ల నుంచి వచ్చే వారూ ఉన్నారు. అలాంటి వారికి సైకిల్ ఎంతగానో ఉపయోగపడుతోంది. ఇది ఒకరకంగా డబ్బు, సమయంతో పాటు ఆరోగ్యమూ మెరు గుపడుతుందని ఉపయోగపడుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. చీరాల మున్సిపల్ పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఒక్క కస్తూర్బా బాలికోన్నత పాఠశాలలో నే 135పై కిళ్ల పంపిణీ చేయడం గమనార్హం.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి.. డ్రాపవుట్స్ పూర్తిగా తగ్గాలి.. చదువుపై మరింత ఆసక్తి పెరగాలి.. ఇదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సంకల్పం. ఈ మార్పు అంగన్‌వాడీ కేంద్రాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు జరగాలి. అందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోంది. అలాంటి వాటిల్లో బడికొస్తా కార్యక్రమం ఒకటి. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో గత ఆగస్టు నెలాఖరు నాటికి 10,582 సైకిళ్లను వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు అందజేశారు. ఈ కార్యక్రమం వల్ల డ్రాపవుట్స్ కొంత మేర తగ్గిందని విద్యాధికారులు చెబుతున్నారు.


సైకిళ్లపై స్కూల్‌కు వస్తున్న విద్యార్థినులు

డబ్బు, సమయం ఆదా



టి.షాలిని, రామాపురం
రామాపురం నుంచి రానూపోనూ రోజూ 12 కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన సైకిల్ వలన సమయం, డబ్బు ఆదా అవుతుంది. మాకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

రోజూ రానూపోనూ 6 కిలోమీటర్లు



షేక్ షర్మిళ, 10వ తరగతి, సంపత్‌నగర్
చీరాల కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నా. రోజూ రానూపోనూ 6కిలోమీటర్ల దూరం ఉంటుంది మా ఊరు. ప్రభుత్వపరంగా మాకు అందించిన సైకిల్ ఎంతగానో ఉపయోగపడుతోంది. రోజూ సైకిల్ తొక్కడం వల్ల శారీరక వ్యాయామమూ చేసినట్లు ఉంటోంది.

కలిసే వస్తాం, వెళ్తాం



రెడ్డి శ్రీలక్ష్మి, రోశయ్య కాలనీ
స్కూల్‌కు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు మా దారిలో వారందరం కలిసిమెలిసి వెళతుంటాం. దీనివల్ల మా మధ్య స్నేహబంధం పెరుగుతోంది. పాఠ్యాంశాలకు సంబంధించి ఒకరి తెలియని విషయాలను మరొకరం షేర్ చేసుకుంటాం. అన్నింటికి మాకు సైకిల్ ఉపయోగపడుతుంది.

తరుణి

కుట్టు.. కుట్టులో రాణింపు

టైలరింగ్, మగ్గం వర్క్‌లలో రాణిస్తున్న బెస్తపాలెం మహిళలు

తరుముతున్న అవసరం.. సంపాదించే మార్గాన్ని అన్వేషిస్తుంది.
పట్టువిడవని అంకితభావం.. పనిలో నైపుణ్యాన్ని నేర్పుతుంది.
సమర్థ దక్షత.. విజయపథాన నిల్పోబెడుతుంది.

అవసరం, అంకితభావం, సమర్థ దక్షత మూడు జత అయితే ఎంచుకున్న రంగంలో సులువుగా నిలదొక్కుకోవచ్చు. అంతేగాక మరికొందరికి ఉపాధి కల్పించడానికీ వీలుపడుతుంది. చీరాలలో టైలరింగ్, మగ్గం వర్కులలో రాణిస్తున్న ఆషానే నిదర్శనం.


మగ్గం వర్క్‌ను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఆషా

చీరాల, జనవరి 4 : సాధారణంగా చాలా మంది మహిళలు కుట్టుమిషన్లపై వస్త్రాలు తయారు చేయడమేగాక కుట్టు, అల్లికలు చేస్తుంటారు. అలా కొందరు సరదాగా నేర్చుకున్న కుట్టు, అల్లికల్లో క్రమక్రమంగా ప్రావీణ్యం పొందారు. నేడు అవే జీవనోపాధికి మార్గాలు అయ్యాయి. ఆ కోవలోకే చెందిన వ్యక్తే ఆషా. చీరాల మున్సిపాలిటీ పరిధిలోని బెస్తపాలెంలో ఆషా టైలరింగ్ నిర్వాహకురాలు ఆషా తనతో పాటు మరో 9మందికి ఉపాధి కల్పిస్తోంది. 2003 నుంచి టైలరింగ్‌లో రాణిస్తూ తన కాళ్ల మీద తాను నిలబెడింది. దశాబ్దకాలంగా మగ్గం వర్క్ కూడా మొదలుపెట్టారు. మారుతున్న కాలానికనుగుణంగా కొత్తకొత్త మోడళ్లను అందిస్తుండడంతో వ్యాపారంలో బాగా నిలదొక్కుకున్నారు. దీంతో రెండో బ్రాంచ్‌ను కూడా ప్రారంభించారు.

టైలరింగ్ కేంద్రంగా బెస్తపాలెం

బెస్తపాలెంలోని ఎంజీసీ మార్కెట్ పరిసరాలు మగ్గం వర్క్, టైలరింగ్ షాపులు ప్రత్యేకతను సొంతం చేసుకున్నాయి. ఆ రంగంలో రాణిస్తున్న మహిళల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఇక్కడ మగ్గం వర్కు చేయించేందుకు ఇతర ప్రాంతాల మహిళలు స్థానికులతో పాటు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఒక్కో చీర లేదా డ్రెస్‌పై ఆయా డిజైన్ల మేరకు మగ్గం వర్క్ చేసినందుకు రూ.1000 నుంచి రూ.6వేల వరకు చెల్లిస్తున్నారు.

ప్రత్యక్షంగా 13 మందికి, పరోక్షంగా 15 మందికి ఉపాధి

ఆషా తన రెండు షాపుల పరిధిలో తొమ్మిది మంది మహిళలు, నలుగురు పురుషులు ప్రత్యక్షంగా 13 మందికి... వీరుగాక పరోక్షంగా మరో 15 మందికి ఉపాధి చూపి స్తున్నారు. కొత్తకొత్త డిజైన్లకు అనుగుణంగా వస్త్రాలను కత్తిరించి ఇంటి వద్ద మిషన్ కుట్టే వారికి వాటిని పంపిస్తూ ఆ డిజైన్ ప్రకారం కుట్టిస్తున్నారు. దుస్తులు సిద్ధమ య్యాక షాపుల వద్దకు తీసుకొచ్చి ఇస్తుంటారు. ఇలా మరో 15మందికి ఉపాధి కల్పిస్తున్నారు. తన దగ్గర పనిచేసే టైలర్స్‌కు రోజుకు రూ.200, మగ్గం వర్కర్స్‌కు 500 నుంచి 600 రూపాయల వరకు ఇస్తున్నారు. తమతో పాటు మరికొందరికి ఉపాధిని కల్పిస్తున్న ఆషా లాంటి మహిళలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.


డిజైన్లు కత్తిరిస్తున్న ఆషా

రుణపరపతి కల్పిస్తే మరింతమందికి ఉపాధి కల్పిస్తా



ఆషా, లేడీస్ టైలర్, బెస్తపాలెం
చిన్నప్పుడు ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ అవసరాల నేపథ్యంలో టైలరింగ్ నేర్చుకున్నా. నాన్న కూడా సూట్లు కుట్టే టైలర్. ఆ విధంగా స్వతాహాగా టైలరింగ్‌పై అవగాహన ఉంది. ఆ తరువాత మగ్గం వర్క్ నేర్చుకున్నా. ప్రస్తుతం నాతో పాటు మరో 10మంది ఉపాధి పొందుతున్నారు. బ్యాంకు రుణపరపతి కల్పిస్తే మరింతమందికి ఉపాధిని కల్పించేందుకు అవకాశం ఉంటుంది. అందుకోసం ప్రయత్నిస్తున్నా.

రోజుకు రూ.200 ఇస్తున్నారు



లావణ్య, టైలర్, బెస్తపాలెం
కుటుంబ అవసరాలకు కుట్టుపని ఆసరాగా నిలుస్తోంది. రోజుకు రూ. 200 సంపాదిస్తున్నా. ఇక్కడ పనిచేసే వారందరం కలిసి మెలసి ఉంటాం. కుట్టు పనితో పాటు మగ్గం వర్క్ కూడా చేస్తున్నా. దాని వలన అదనపు ఆదాయం ఉంటోంది.

టైలరింగ్‌పై మక్కువతో నేర్చుకుంటున్నా



లత, టైలర్, బెస్తపాలెం
టైలరింగ్, మగ్గం వర్క్‌లకు సంబంధించి సహాయకురాలిగా ఉంటున్నా. నాకు ఈ రంగం అంటే ఇష్టం. రోజుకు రూ.150 ఇస్తున్నారు. పని పూర్తిగా నేర్చుకుంటే ఆదాయం పెరుగుతుంది. అందుకోసం క్రమశిక్షణతో పనిచేస్తున్నా.

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్షిప్తంగా



ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి

మేదరమెట్ల, జనవరి 4: పొలానికి నీరు పెట్టడానికి ప్రమాద వశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందాడు. గురువారం ఉదయం పమిడిపాడులో పొలానికి నీరు కట్టడానికి కూలికి వెళ్లిన పాలపర్తి అంజయ్య(27) ప్రమాద వశాత్తు బావిలో పడి మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొరిశపాడు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏడుకొండలు కేసు నమోదు చేశారు.

కోడి పందెం నిర్వాహకుల అరెస్టు

పాతసింగరాయకొండ (సింగరాయకొండ రూరల్) జనవరి 4 : మండలంలోని అయ్యప్పనగర్ పొలాల్లో గురువారం కోడిపందేలు నిర్వహిస్తున్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూ.5210 స్వాధీనం చేసుకున్నారు. కోడి పందేలు ఎక్కడైనా నిర్వహిస్తే సమాచారం తెలపాలని ఎస్‌ఐ హజరత్తయ్య కోరారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈకి గాయాలు

గుడ్లూరు, జనవరి 4: మండలంలోని పూరేటిపల్లిలో గురువారం నిర్వహించిన జన్మ భూమి-మాఊరు గ్రామసభకు హాజరై తిరిగి ద్విచక్రవాహనంపై గుడ్లూరు వస్తుండగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌కి, ఇరిగేషన్ జెఈ మనోహర్‌కు గాయాలయ్యాయి. మలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి పక్కగా ఉన్న పంట కాలువలోకి పడింది. గుడ్లూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వారిని పలువురు అధికారులు పరామర్శించారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి - ఇద్దరికి తీవ్ర గాయాలు

- **అద్దంకి మండలం బొమ్మనంపాడు, గిద్దలూరులో సంఘటనలు**

అద్దంకి, జనవరి 4: దుస్తులు ఆరవేస్తూ విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతి చెందిన సంఘటన అద్దంకి మండలంలోని బొమ్మనంపాడులో గురువారం జరిగింది. స్థానికుల కథనం మేరకు బోయపాటి సుబ్బాయమ్మ(50) భర్త చనిపోవడం, కుమార్తెకు వివాహం కావడంతో ఒంటరిగా ఉంటోంది. గురువారం ఉదయం ఇంట్లో దుస్తులను ఉతికి ఇంటి పోర్టికో కింద ఆ రవేస్తుండగా డెకరేషన్ లైట్లు కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు తగిలింది. తడి దస్తులు కావడంతో విద్యుత్ షాక్‌కు గురయిన సుబ్బాయమ్మ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందింది. స్థానికులు గమనించి వచ్చేలో పుగానే సుబ్బాయమ్మ ప్రాణాలు విడిచింది. గ్రామంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో హాజరయ్యేందుకు వెళ్లిన ఎస్‌ఐ సుబ్బరాజు విషయం తెలుసుకొని సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు.



మృతి చెందిన సుబ్బాయమ్మ

గిద్దలూరు, జనవరి 4 : విద్యుత్ షాక్‌కు గురై ట్రాన్స్‌కో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న గడ్డం పుల్లయ్య, రమేష్ గాయపడ్డారు. పుల్లయ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మీటర్లు ఏర్పాటు చేసే కార్యక్రమం గత కొన్ని రోజులుగా జరుగుతున్నది. గురువారం పట్టణ శివార్లలోని టివిఎస్ షోరూం వద్ద ఉన్న ట్రాన్స్‌పార్మర్‌కు మీటర్ బిగించేందుకు ఎల్‌సి తీసుకున్నారు. పని చివరి దశలో ఉన్న సందర్భంలో గడ్డం పుల్లయ్య అక్కడి నుండి శివాజీ లాడ్జి వద్దకు వచ్చి అక్కడి ట్రాన్స్‌ఫార్మర్‌కు సిటిమీటర్ బిగించేందుకు వీలుగా జంపర్లు ఎత్తివేసేందుకు ఎల్‌సి తీసుకున్నారా, లేదా అనే విషయం మరచి స్తంభం ఎక్కాడు. జంపర్లు ఎత్తివేసే ప్రయత్నం చేయగా విద్యుత్ ప్రసారమై తీవ్రంగా గాయపడి పై నుంచి కిందపడిపోయాడు. పుల్లయ్యకు విద్యుత్‌షాక్ తగులగానే విద్యుత్ వెనుకకు ప్రసరించి టివిఎస్ షోరూం వద్ద స్తంభం ఎక్కి ఉన్న రమేష్‌కు కూడా షాక్ తగిలి కిందపడి గాయపడ్డాడు. వాస్తవంగా రమేష్ ఎక్కిన స్థలం వద్ద ఎల్‌సి తీసుకున్నప్పటికీ పుల్లయ్య ఎల్‌సి తీసుకోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద స్తంభం ఎక్కి కరెంటు తీగలు ముట్టుకోగానే విద్యుత్ వెనుకకు ప్రసరించినట్లు తెలిసింది. గాయపడిన ఇరువురిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. పుల్లయ్య శరీరానికి ఎక్కువ భాగం కాలిపోవడంతో ఇతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు హుటాహుటిన అక్కడకు వచ్చి వారికి ఉన్నత వైద్యం అందించే చర్యలు చేపట్టారు.



తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న పుల్లయ్య



గాయపడ్డ రమేష్



నిందితుడు శ్రీనివాస్‌తో సీఐ, ఎస్సై

గుప్త నిధుల తవ్వకాల కేసులో మరో నిందితుడి అరెస్టు

దొనకొండ, జనవరి 4 : మండలంలోని కొచ్చర్లకోట రెవెన్యూ పరిధిలోని గొంగటికొండను గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన కేసులో పోలీసులు మరో నిందితుడిని గురువారం అరెస్టు చేశారు. ఎస్సై కొత్తపల్లి అజయ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు మార్కాపురంలో బియ్యం వ్యాపారం చేసుకునే ఇమ్మడి శ్రీనివాస్ గొంగటికొండలో గుప్త నిధులు ఉన్నాయంటూ తవ్వకాలు జరిపించిన ప్రధాన నిందితుడు రవీంద్రరెడ్డితో పరిచయం ఏర్పడింది. తవ్వకాల్లో బయటపడ్డ నిధుల్లో వాటా ఇస్తామని తెలిపిన రవీంద్రారెడ్డి మాటలకు నమ్మి తవ్వకాలు జరిపేందుకు శ్రీనివాస్ తనవంతుగా ఆర్థికంగా సహకరించాడు. పొదిలి సిఐ ఎం.శ్రీనివాసరావు శ్రీనివాస్‌పై నిఘా పెట్టి గురువారం బోడపాడు సమీపంలో అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్శి కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేటు శ్రీనివాసరావు 14 రోజులు జుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ కేసులు మొత్తం 74 మంది నిందితులు కాగా ప్రారంభంలో రవీంద్రారెడ్డితో పాటు 64 మందిపై కేసు నమోదు చేయగా ఇటీవల ఇద్దరు, ప్రస్తుతం ఒకరు మొత్తం 70 మందిని అరెస్టు చేయటం జరిగిందన్నారు. మరో నల్గురు నిందితులపై నిఘా పెట్టామని త్వరలో పట్టుకొని అరెస్టు చేస్తామని ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

నిందితుడికి 14 రోజుల రిమాండ్

గుడ్లూరు, జనవరి4: మండలంలోని తెట్టు గ్రామంలో ఇటీవల రెండు కుటుంబాల మధ్య తలెత్తిన వివాదంలో బాధితుడు ఎస్‌కె ఖాశీంసాహెబ్ తన కుమార్తెపై అసభ్యంగా ప్రవర్తించిన ఎస్‌కె సుల్తాన్‌బాషాపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ ఉన్నం వేమన నిందితుడిని అరెస్టు చేసి కందుకూరు కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించగా ఒంగోలుకు తరలించారు.

జిల్లాలో 896 సీసీ కెమెరాలు ఏర్పాటు : ఎస్పీ

కనిగిరి, జనవరి4 : నేరాలు అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా 896 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ సత్య ఏసుబాబు వెల్లడించారు. స్థానిక పోలీసు స్టేషన్ సందర్శనలో భాగంగా గురువారం కనిగిరి వచ్చిన ఎస్పీ సత్యఏసుబాబు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పబ్లిక్ సెక్టార్ యాక్టు ప్రకారం కమ్మర్షియల్ ప్రాంతాల్లో సీసీ కెమేరాలు సమకూర్చుకునేందుకు వ్యాపార వర్గాలు సహకరించాలని కోరారు. ఇప్పటికే 800 సీసీ కెమెరాలు ఏపీ ఫైబర్ గ్రిడ్‌కు అనుసంధానం చేశామన్నారు. నేరాలు జరిగిన సమయంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కనిగిరి ప్రాంతంలోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రౌడీషీటర్లు, కేడీలు, పూర్వపు ముద్దాయిలు గుర్తించేందుకు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ ఈవేప్ జిల్లా వ్యాప్తింగా అప్‌లోడ్ చేస్తున్నామన్నారు. వీరి వివరాలు బయోమెట్రిక్ ద్వారా నమోదు చేస్తున్నామన్నారు. నేరాలు జరిగిన సమయంలో బయోమెట్రిక్ ద్వారా నిందితులను వెంటనే గుర్తించడం సాధ్యమని ఎస్పీ సత్యఏసుబాబు చెప్పారు. కనిగిరి ప్రాంతంలో జరిగిన నేరాలపై సమీక్ష చేశామని, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నేరాలు గుర్తించామన్నారు. నేరాల దర్యాప్తు వేగవంతంగా ఉండాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలు సైతం కేడీలు, నేరగాళ్లు విషయంలో నూతన సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ ద్వారా నేరగాళ్ళ గురించి తెలుసుకోవచ్చునన్నారు. రాజమహేంద్రవరం మసీదులో జరిగిన హ త్య కేసును వెంటనే ఛేదించిన సీఐ ఎం.సుబ్బారావును ఎస్పీ సత్యఏసుబబాబు అభినందించారు. సమావేశంలో సీఐ ఎం.సుబ్బారావు, ఎస్సై ఉప్పు శ్రీనివాసులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ సత్యఏసుబాబు

రాజాఖైని...వేలిముద్రలే పట్టించాయి

- **రాజమండ్రిలో మౌజన్ హత్యకేసును రెండురోజుల్లో ఛేదించిన కనిగిరి సీఐ**
- **ఉన్నతాధికారుల ప్రశంసలు**

కనిగిరి, జనవరి 4 : రాజమండ్రి మసీద్‌లో సంచలనం సృష్టించిన మౌజన్ హత్యకేసు ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించబడిన కనిగిరి సీఐ ఎం.సుబ్బారావు రెండు రోజుల్లో ఛేదించి ప్రశంసలందుకున్నారు. హంతకుడి అచూకీ కనిపెట్టడంలో నిందితుడి వేలిముద్రలు, రాజా ఖైని పట్టించాయి. రెండురోజుల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకోవటంలో కీలకంగా వ్యవహరించిన కనిగిరి సీఐకి ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందుకున్నారు. రాజమహేంద్రవరంలో గత డిసెంబర్ 29 రాత్రి మసీద్‌లో మౌజన్‌మహమ్మద్ ఫరూక్ హత్యగావింపబడటం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృ ష్టించింది. హత్యలు, నేరాల్లో నిందితులను గుర్తించడంలో దిట్టగా పేరొందిన కనిగిరి సీఐ ఎం.సుబ్బారావుకు పోలీసు ఉన్నతాధికారులు రాజమండ్రి హత్య కేసు బాధ్యతలు అప్పగించారు. 30వ తేదీ రాజమహేంద్రవరంలో సీఐ దర్యాప్తు చేపట్టారు.



సంఘటన స్థలంలో సీఐ సుబ్బారావు

రాజమహేంద్రవరం మసీద్‌లో జరిగిన హత్యా ప్రదేశంలో సీఐ ఎం. సుబ్బారావు రాజాఖైని ప్యాకెట్లు, బీడీ ముక్కలు గుర్తించి హత్య ప్రాంతంలో జరిగిన వేలిముద్రలను పరిశీలించారు. హుండిలోని నగదు కోసమే హత్యచేసివుంటారని భావించి ఆ ప్రాంతంలో నవంబర్ నెలలో దేవాలయంలో జరిగిన ఒక హుండి దొంగతనం కేసులో నిందితుడి వేలిముద్రలతో పోల్చగా సరిపోయాయి. అక్కడ రాజాఖైని ప్యాకెట్లు లభ్యమైనట్టు గుర్తించారు. నిందితుడు అరుముగం మణిరత్నం అలియాస్ మణిగా గుర్తించి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు ప్రాంతంలో నిందితుడు మణిరత్నంపై కేసులు, దొంగతనం, రౌడీషీట్లు ఉన్నట్టు గుర్తించి అక్కడి నుండి క్షణాల్లో సీఐ ఎం.సుబ్బారావు సమాచారాన్ని తెప్పించుకొని కనిగిరి నుండి పోలీసులను అనంతపురం జిల్లా ఊరవకొండకు పంపి అక్కడి పోలీసులతో కలిసి గాలించి నిందితుడిని మణిని అరెస్ట్ చేశారు.



సీఐ సుబ్బారావు

అభినందించిన ఎస్పీ

కనిగిరి పోలీసుస్టేషన్ తనిఖికి గురువారం వచ్చిన ఎస్పీ సత్య ఏసుబాబు సీఐ ఎం. సుబ్బారావును అభినందించారు. పోలీసు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల పీసీపల్లి మండలంలో చిన్నారి సియోని కుమారి హత్య కేసు దర్యాప్తులో హోంమంత్రి, డీజీపీ నుండి అవార్డు అందుకున్న విషయం తెలిసిందే.

మీ సేవలో... ఆంధ్రజ్యోతి

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరుకైనా ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

ఫోన్ నెంబర్లు :
బ్రాంచి మేనేజరు : 9985411481
ఏ.సి.యం. (సర్క్యులేషన్) : 9985411484

గిద్దలూరు



చెంబుకు శవయాత్ర

కంభం, జనవరి 4: కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల, తురిమెళ్ళ కళాశాల విద్యార్థులు గురువారం స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా చెంబుకు శవయాత్ర చేశారు. బహిరంగ మలవిసర్జన మానుకోవాలని, చెంబుతీసుకొని బయటకు వెళ్లడం మానాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన వ్యాధులకు దూరంగా ఉండాలని నినాదాలు చేశారు.

సంక్షిప్తం

గ్రంథాలయాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న పోలిరెడ్డి

బేస్తవారపేట, జనవరి 4: బేస్తవారపేట, అర్థవీడు గ్రంథాలయాలను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాదర్శి వెన్నా పోలిరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో రిజిష్టర్‌లను పరిశీలించారు. ంటంతో సంతృప్తి వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతికకు అనుగుణంగా గ్రంథాలయంలో కంప్యూటర్స్‌ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు పి.వి.సుబ్బారెడ్డి, కంభాల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

అర్థవీడు(బేస్తవారపేట), జనవరి 4: అర్థవీడు మండలంలోని పాపినేనిపల్లెలో సంక్రాంతి, శ్రీ అవధూత రామయ్య తాత తిరునాళ్ళ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను తహసీల్దార్ ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలవైపు మొగ్గుచూపాలని చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని అన్నారు. గురువారం పాపినేనిపల్లె, దొనకొండ జట్ల మధ్య మ్యాచ్ నిర్వహించారు.

రాచర్లలో నేటి నుంచి

రాచర్ల, జనవరి 4: సంక్రాంతి సందర్భంగా రాచర్ల మోడల్ స్కూల్ మైదానంలో నేటి నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్ల పరమేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.12,116, రెండో బహుమతిగా రూ.6,116తోపాటు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 99488 98259 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

కందిపంట దగ్ధం

రాచర్ల, జనవరి 4: మండలంలోని ఓబులరెడ్డిపల్లెకి చెందిన సూరా రామచంద్రారెడ్డికి చెందిన కందిపంట ప్రమాదవశాత్తూ దగ్ధమైంది. ఇటీవలే తన రెండెకరాల కందిపంటను కొట్టి ఒక చోట చేర్చారు. ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని కందిపంట పూర్తిగా దగ్ధమైంది. దాదాపు రూ.లక్ష మేర నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు. గిద్దలూరు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ మంటలను అదుపులోకి తెచ్చింది.

తాగునీటి సమస్యకు పరిష్కారం

జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గిద్దలూరు టౌన్, జనవరి 4: తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మోడంపల్లిలో సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వచ్చే వేసవి నాటికి పట్టణంలో నీటి సమస్య ఉండదని, ఇందుకు ప్రభుత్వం రూ.6 కోట్లు కేటాయించి, గుండ్లమోటు నుంచి నీటిని పట్టణానికి పైపుల ద్వారా తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు ఇటీవల ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, మురికినీటి కాలువలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారు వెంకటసుబ్బమ్మ, కమిషనర్ క్రిష్ణమూర్తి, డీఎస్‌వో ఖాదర్‌బాషా, వైద్యాధికారి బి.వి.రంగారావు, పశువైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్, పార్టీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, మస్తాన్, బాలరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి సహకరించాలి: ఆర్డీవో

కంభం, జనవరి 4: ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛభారత్ సాధ్యమని ఆర్డీవో పెంచల కిషోర్ అన్నారు. జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో భాగంగా గురువారం మండలంలోని రావిపాడు, హెచ్‌గూడెం సభల్లో ఆర్డీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి గృహంలో మరుగుదొడ్డి నిర్మాణాన్ని ఒక ఉద్యమంలా చేపట్టిందన్నారు. మరుగుదొడ్ల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మరుగుదొడ్లు లేక మహిళలు బయటకు వెళ్ళాలంటే పడుతున్న ఇబ్బందులు, అసౌకర్యాలను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. గ్రామాలలో, వీధులలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అంతకుముందుగా ఆర్డీవో చిన్నారులకు అన్నప్రాసన, బాలింతలకు సీమంతాలు నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను, రైతులకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి మూర్తి, ఎంపీపీ కొత్తపల్లి జ్యోతి, ఎంపీడీవో గాలెయ్య, తహసీల్దార్ ఉషారాణి, సర్పంచి కోటయ్య, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



రావిపాడులో మాట్లాడుతున్న ఆర్డీవో



కళాకారుల ప్రదర్శన

అలరించిన నృత్యాలు

రావిపాడులో జన్మభూమి గ్రామసభలో నిర్వహించిన జానపద నృత్యాలు అలరించాయి. ఉన్నత పాఠశాల విద్యార్థులు, స్వచ్ఛభారత్‌పై, మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై చేసిన నాటికలు ప్రజలను అలరించాయి. విద్యార్థులకు ఆర్డీవో బహుమతులు అందజేశారు.

టీడీపీ హయాంలోనే అభివృద్ధి

కొమరోలు, జనవరి 4: టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నల్లగుంట్లలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి రేషన్ కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కామూరి అమూల్య, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు వి.వి.రాఘవరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు ఎదురు శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో నరసయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఏకేపీ ఏపీఎం శ్రీరామ్, ఏపీవో పుష్పారాణి పాల్గొన్నారు.

రాచర్లలో..

రాచర్ల, జనవరి 4: మండలంలోని సత్యవోలు, యడవల్లి గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా అర్హులకు రేషన్ కార్డులు, పించను మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జి.నాగేశ్వరరావు, తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణి, సర్పంచులు షేక్ మహబూబ్‌బీబీ, భూపని వెంకటలక్ష్మమ్మ, హౌసింగ్ ఏఈ షేక్ ఖదీర్‌బాషా, వ్యవసాయాధికారి షేక్ మహబూబ్‌బాషా, ఏపీవో మహాలక్ష్మి, ఉపాధి హామీ ఈసీ షేక్ తమీమ్, షేక్ మునాఫ్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు



రిలే దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కంభం, జనవరి 4: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ అరెస్ట్‌కు నిరసనగా ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి షాలేంరాజు మాట్లాడుతూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు నాన్చుడు ధోరణి అవలంబించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. క్రిష్ణమాదిగను అరెస్ట్ చేస్తే ఉద్యమం ఉధృతమవుతుందే తప్ప నీరుగారి పోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేదరపల్లి జయరాజ్, నియోజకవర్గ నాయకులు రమేష్, రాజు, శ్రీకాంత్, అజయ్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

గిద్దలూరు, జనవరి 4: గిద్దలూరులోని ఎస్‌వీఎన్ఎస్ భారత్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం, వంట గ్యాస్ వినియోగంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. భారత్‌గ్యాస్ మేనేజర్ ఎం.శివప్రసాద్‌రెడ్డి, సీనియర్ సేల్స్ మేనేజర్ వై.సూర్య ప్రకాశ్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో 1906టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని పేర్కొన్నారు. 10 మంది రక్తదానం చేయగా 300 మంది మహిళలకు లైటర్లను ఉచితంగా అందజేశారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



డిపో మేనేజర్‌ను కలిసిన బక్కిరెడ్డి

కంభం, జనవరి 4: ప్రతి శనివారం కంభం నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, నెమలిగుండ్ల రంగస్వామి ఆలయాలకు ప్రత్యేక బస్సులు నడపాలని ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు కె.బక్కిరెడ్డి గిద్దలూరు డిపో మేనేజర్‌ వి. సుందరావును కలిసి విజ్ఞప్తి చేశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సుందరావును మర్యాద పూర్వకంగా కలిసిన బక్కిరెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతికి కంభం నుంచి నేరుగా బస్సులు నడపాలని ఆయన కోరారు. కంభం ఆర్టీసీ బస్టాండ్‌లో మంచినీటి సౌకర్యం, టీవీ, ఫర్నీచర్, ఫ్యాన్‌లు ఏర్పాటు చేయాలన్నారు.

విద్యార్థుల ర్యాలీ

గిద్దలూరు, జనవరి 4: జన్మభూమి-మా ఊరులో భాగంగా బహిరంగ మలమూత్ర విసర్జన వలన కలిగే అంటువ్యాధులపై అవగాహన కలిగించేందుకు గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- హలో
శ్రీనివాస	- జూలియెట్
వెంకటేశ్వర	- ఎంసీఏ
నటరాజ్	- రాజా ది గ్రేట్

(Dwaraka) https://t.me/telugudailynews

పొగాకు సాగు విరమించుకునే రైతులకు

రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలి

కేంద్రమంత్రిని కోరిన ఎంపీ వైవీ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4: పొగాకు పంట సాగు నుంచి స్వచ్ఛందంగా వైదొలిగే రైతులకు రూ.10 లక్షలు నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కేంద్ర వాణిజ్యశాఖా మంత్రి సురేష్ ప్రభును కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. పొగాకు సాగు చేస్తున్న ప్రతి రైతు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికే పొగాకు రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోయారని కొంత మంది రైతులు అత్మహత్య కూడా చేసుకున్నారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. పొగాకు పంట ఆలస్యం కావడం వల్ల రైతులు సుమారు రూ.300 కోట్ల మేర నష్టపోయినట్లు తెలిపారు. అందువల్ల ఆరుతడి పంటలు సాగు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రొత్సహించాలని కేంద్రమంత్రిని కోరారు. పొగాకు క్యూరింగ్‌కు అవసరమైన వివిధ రకాల పరికరాలను 25నుంచి 50శాతం రాయితీతో అందించే వారని, వాటిని నిలిపివేశారని, దానిని పునరుద్ధరించి రైతులను అదుకోవాలని కోరారు. ఆయా అంశాలపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

చేనేతల సమస్యలను పరిష్కరించాలి

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీ వైవీ కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర టెక్స్‌టైల్స్, సమాచార శాఖ మంత్రి స్మృతి ఇరానీని కలిసి విజ్ఞప్తి చేశారు. నూలుడిపో ఏర్పాటు చేసి చేనేతలకు రాయితీతో నూలును అందించే విధంగా చూడాలన్నారు. చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా కింద ఈఎస్ఐ హాస్పటల్ గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా చూడాలని కోరారు. జిల్లాలో 110 కిలో మీటర్లు తీర ప్రాంతం ఉందని, రెడియో సిగ్నల్స్‌ను మెరుగుపర్చే విధంగా చూడాలని కేంద్రమంత్రిని కోరారు.

బాలోత్సవానికి చైనీయుడి చేయూత

- భారతీయ సంస్కృతిపై మక్కువతో భాగస్వామ్యం
- నాలుగేళ్లుగా జంగ్‌షావోమింగ్‌కు చీమకుర్తితో అనుబంధం

చీమకుర్తి, జనవరి 4: రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించే బాలోత్సవాలకు చైనా వాసి జంగ్‌షావోమింగ్ అనే గ్రానైట్ వ్యాపారి చేయూత అందించడానికి ముందుకు వచ్చారు. గ్రానైట్ వ్యాపారిగా కొంత కాలంగా చీమకుర్తితో అనుబంధమున్న ఈయన భారతీయ సాంప్రదాయాల పట్ల ఆకర్షితులై ఈ కార్యక్రమంలో భాగస్వాములైనట్లు జంగ్‌షావోమింగ్ తెలిపారు. బారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు ఉట్టిపడేలా, నేటి తరం బాలలకు వాటి మాధుర్యాన్ని చవిచూపటానికి గత నాలుగేళ్లుగా చీమకుర్తిలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బాలోత్సవాన్ని నిర్వహిసున్నారు. ఈ ఏడాది ఈనెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్నారు. కాగా గత రెండు సంవత్సరాల నుంచి బాలోత్సవంలో ప్రదర్శనలు, శాస్త్రీయ, సాంప్రదాయ, జానపద, దేశభక్తి గీతాలు, చిన్నారుల నృత్యాలు స్థానికులకే కాక చైనాకు చెందిన గ్రానైట్ వ్యాపారిని కూడా అబ్బురపరిచాయి. జేటీ స్టోన్స్ కంపెనీ అధినేత, చైనాకు చెందిన గ్రానైట్ వ్యాపారి జంగ్ షావోమింగ్‌కు గత కొన్నేళ్ళుగా చీమకుర్తితో అనుబంధముంది. గెలాక్సీ గ్రానైట్ బ్లాకులను కొనుగోలు చేయటానికి చైనా నుంచి చీమకుర్తికి రాకపోకలు సాగిస్తుంటారు. ఘనంగా నిర్వహిస్తున్న బాలోత్సవాన్ని గత రెండేళ్ళుగా ప్రత్యక్షంగా తిలకించిన జంగ్‌షావోమింగ్ ఈ ఏడాది నిర్వహించే బోలొత్సవంలో తాను భాగస్వామిని అవుతానని రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపకుడు చెరుకూరి రఘుకిరణ్‌ను సంప్రదించారు. రూ.1.5 లక్షల నగదు ఆందజేయడంతో పాటు బాలోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో హుషారుగా పాల్గొంటున్నారు. విద్యార్థులతో ముచ్చటించటం, వారి ప్రతిభా పాటవాలను ప్రత్యక్షంగా తిలకిస్తూ మరిసిపోవటం విశేషం. వ్యాపార పనుల్లో నిత్యం బిజీగా ఉండే జంగ్ షోవోమింగ్ బాలోత్సవానికి ఆర్థికంగా చేయుత ఇవ్వడంతో పాటు నిర్వహణలో కూడా భాగస్వామి కావడం పట్ల రోటరీక్లబ్ అధ్యక్షుడు శిద్దా సరేష్, కార్యదర్శి ముప్పూరి చలమయ్య, ఇతర ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. జంగ్ ఆంధ్రజ్యోతి తో మాట్లాడుతూ భారతీయ, సాంస్కృతి, సాంప్రదాయాలు, చిన్నారులు ఉత్సహం తనను ఆకట్టుకున్నాయని, ఇలాంటి ఉదాత్త కార్యక్రమంలో భాగస్వాములు కావటం ఎంతో సంతృప్తిని కల్గిస్తుందన్నారు. చైనాలోని తన మిత్రులకు బాలోత్సవ వీడియోను చూపించటం జరిగిందన్నారు. కాగా ఈనెల 7న బాలికలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నుట్లు తెలిపారు.



క్లబ్ సభ్యులతో జంగ్‌షావోమింగ్

రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన

- పదేళ్లుగా పోరాటం చేస్తున్న మదర్ థెరిసా కాలనీ వాసులు
- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందించిన ఆర్డీవో కిషోర్ కుమార్



మదర్‌థెరిస్సా కాలనీకి వెళ్ళే రోడ్డు స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డీవో

కంభం, జనవరి 4: కంభంలోని మదర్ థెరిస్సా కాలనీకి వెళ్లే రోడ్డు నిర్మాణాకి అవసరమైన స్థలాన్ని మార్కాపురం ఆర్డీవో పెంచల కిషోర్‌కుమార్ పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ వెనుక పదేళ్ల క్రితం 182 మంది ఎస్సీ లబ్ధిదారులకు పక్కా గృహాలు మంజూరు చేశారు. అయితే అక్కడ గృహాలు నిర్మించేందుకు అవసరమైన నీటి సౌకర్యం, విద్యుత్, రోడ్ సౌకర్యం లేకపోవడంతో వారిలో కేవలం 48 మంది ఇళ్లను అసంపూర్తిగా నిర్మించుకొని వదిలివేశారు. ఐదు కుటుంబాల వారు మాత్రం గృహాలు నిర్మించుకొని అక్కడే ఎలాంటి సౌకర్యాలు లేకున్నా బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. రోడ్డు నిర్మాంచాలని గత పదేళ్లుగా వారు పోరాటం చేస్తున్నారు. కాగా గత వారం ఆంధ్రజ్యోతి మినీలో మదర్ థెరిసా కాలనీ వాసుల కష్టాల గురించి ప్రత్యేక కథ నం రావడంతో స్పందించిన ఆర్డీవో పెంచల కిషోర్‌కుమార్ గురువారం సాయంత్రం సర్వేయర్ సిలార్‌ఖాన్, డీటీ జితేంద్ర, వీఆర్వో రమణలతో గోడౌన్ పక్కన రోడ్డు స్థలాన్ని పరిశీలించారు.

'పేస్' విద్యార్థికి సిక్స్‌సిగ్మా సర్టిఫికెట్ ప్రదానం

ఒంగోలు విద్య, జనవరి 4: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగానికి చెందిన గుర్రం వెంకట సాయి పవన్ లక్ష్మణ్‌కుమార్ అనే విద్యార్థికి ప్రముఖ పరిశోధనా సంస్థ కేపీఎంజీ నిర్వహించిన కార్యక్రమంలో సిక్స్‌సిగ్మా గ్రీన్‌బెల్టు సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ గత నంబరు 30 నుంచి డిసెంబర్ 3 వరకు దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు, కంపెనీల నుంచి వచ్చిన విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో ప్రతిభా పాటవాలు చూపిన పేస్ కళాశాల విద్యార్థికి గుర్తింపు సర్టిఫికెట్ రావడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగ సాధనకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని శ్రీదర్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసన్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో సుమారు 50 మంది విద్యార్థులు వివిధ కోర్సులను ఆభ్యసించేందుకు కళాశాల యాజమాన్యం ప్రోత్సహించిందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈసీఈ విభాగాదిపతి కె.సందీప్ మాట్లాడుతూ మిగిలిన విద్యార్థులు కూడా లక్ష్మణ్‌ను ఆదర్శంగా తీసుకొని తమ ప్రతిభ చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఇంజనీరింగ్ విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థిని ఆభినందించారు.

గిరిజన యువతకు ఉపాధిలో శిక్షణ

ఒంగోలు నగరం, జనవరి 4: జిల్లాలోని గిరిజన యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి కె.రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని ఐటీడీఏ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పదవ తరగతి ఫెయిల్ అయిన వారికి ఎలక్ట్రీషియన్ కోర్సులో మూడు నెలలు, పదో తరగతి పాసైన వారికి ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ కోర్సులో రెండు నెలలు శిక్షణ ఉంటుందని తెలిపారు. రీటెయిల్ ట్రైనీ అసోసియేట్ కోర్సులో 45 రోజుల శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి గల యువత నెల్లూరు జిల్లాలో వెంకటాచలం మండలం ఎర్రగుంటలోని యూత్ ట్రెయినింగ్ సెంటర్‌కు ఈనెల 8వ తేదీన నేరుగా సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె కోరారు. ఇతర వివరాలకు సెంటర్ మేనేజర్ ఎం.బాలాజీని 81878 99877లో సంప్రదించాలని ఆమె కోరారు.

శిక్షణకు హాజరుకావాలి

ఒంగోలు నగరం, జనవరి 4: నెల్లూరులో జిల్లా లీగల్ సెల్ అథారిటీ మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని గిరిజన యువత హాజరు కావాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి కె.రాజ్యలక్ష్మి కోరారు. గిరిజన ప్రాంతాల్లో భూ సంబంధిత హక్కుల విషయంపై ఈ శిక్షణ ఉంటుందని ఆమె తెలిపారు. నెల్లూరులోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో ఈ శిక్షణ ఉంటుందని ఆమె తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆసక్తి ఉన్న గిరిజన యువత ఈ నెల 10వ తేదీలోగా ప్రగతిభవన్‌లోని జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదిం చాలని ఆమె కోరారు.

స్వచ్ఛభారత్‌కు అందరూ సహకరించాలి

గిద్దలూరు, జనవరి 4: ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్‌కు సహకరించి, పరిసరాలను పరిశుభ్రంగా కోవాలని బీజేపీ స్వచ్ఛభారత్ జిల్లా ప్రముఖ్ గోలి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో 5 మండలాలకు స్వచ్ఛ భారత్ మండల ప్రముఖ్‌లను ఎంపిక చేశారు. వీరికి శిక్షణ ఇచ్చి స్వచ్ఛభారత్ సక్రమంగా జరిగే విధంగా చూస్తామని ఈసందర్భంగా పేర్కొన్నారు. బేస్తవారపేట మండలానికి పసుపుల గోపాలక్రిష్ణ, కొమరోలు మండలానికి బి.సుబ్బారావు, గిద్దలూరు రూరల్ మండలానికి చిక్కుల ఆంజనేయులు, పట్టణానికి ఏనుగుల పవన్‌కుమార్, కంభం మండలానికి పి.శ్రీనివాసులును స్వచ్ఛభారత్ మండల ప్రముఖులుగా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, ఏనుగుల పద్మావతి, సారె ఓబులపతి, రామకోటయ్య, ఖాదర్‌వలి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జిల్లా స్వచ్ఛభారత్ ప్రముఖ్ నాగేశ్వరరావు

వెలిగొండను త్వరగా పూర్తి చేయాలి

వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వ నిధులను దోచుకున్నదని విమర్శించారు. నత్తనడకన జరుగుతున్న వెలుగొండ టన్నెల్ పనులను వేగవంతం చేయాలని, 2018 నాటికైనా టన్నెల్స్‌ను పూర్తి చేసి నీటిని అందించాలని కోరారు.

నేటి నుంచి సాహితీ త్రిధామము

ఒంగోలు కల్చరల్, జనవరి 4: ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు 'సాహితీ త్రిధామము' నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బి.హనుమారెడ్డి, పొన్నూరి వెంకట శ్రీనివాసులు తెలియజేశారు. తాతా ప్రసాదు కల్యాణమండపంలో తొలి రోజైన శుక్రవారం జరిగే సాహిత్యసభలో మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు పాల్గొని సాహిత్యోపన్యాసం చేస్తారు. శనివారం జరిగే సభలో ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోక్ తేజ పాల్గొంటారు. సాహితీ త్రిధామంలో చివరి రోజైన ఆదివారం జరిగే సభకు తిరుపతికి చెందిన భాషోద్యమ నేత కోటా పురుషోత్తంచే సాహిత్య ప్రసంగం ఉంటుందన్నారు. కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొని సభలను విజయవంతం చేయాలని వారు కోరారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

జాతీయ బేస్‌బాల్ పోటీలకు ఏబీఎం విద్యార్థి

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 4: జాతీయ బేస్ బాల్ పోటీలకు ఒంగోలు ఏబీఎం జూనియర్ కళాశాలకు చెందిన కె.విజయకుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌జేడీ పరంధామయ్య, ఆర్ఎం మనోహర్ బాబు, ఏబీఎం కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్ సదానందం, పీడీ కొండముది డేవిడ్‌రాజు విద్యార్థి విజయకుమార్‌ను అభినందించారు.

అమ్మసేవే అమ్మవారి సేవ

డాక్టర్ గరికపాటి నరసింహారావు



ఒంగోలు కల్చరల్, జనవరి 4: కన్నతల్లిని సేవిస్తే ముగ్గురమ్మల మూలపుటమ్మ జగన్మాతను సేవించినట్లేనని, అందుకే పెద్దలు మాతృదేవోభవ అంటూ ప్రథమంగా తల్లికి అగ్రస్థానమిచ్చారని మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం వకుళారాధన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 'అమ్మ ప్రాశస్త్యం' అనే అంశంపై ప్రధాన ఉపన్యాసం చేశారు.

ప్రతి వ్యక్తి నడక నేర్చుకొనే వయసు నుంచి జీవించినంతకాలం తనకు ఏ కష్టం కలిగినా ముందు అమ్మా అని అంటాడే కాని మమ్మీ అని అనడని నేటి కాన్వెంటు చదువులపై గరికపాటి చురకలంటించారు. అదేవిధంగా హిందూ ధర్మశాస్త్రాలు, పురాణేతిహాసాలు సైతం అమ్మ గొప్పతనాన్ని ఎంతగానో చాటి చెప్పాయన్నారు. శ్రీ మహావిష్ణువు భూమ్మీద ఎన్ని అవతారాలు ఎత్తినప్పటికీ తల్లి ప్రేమను ఒక సామాన్య మానవుడిగా అనుభవించి అమ్మ ఔదార్యాన్ని, అమ్మకు ఉన్న ఉన్నతస్థానాన్ని చాటి చెప్పారన్నారు. నేడు తల్లిదండ్రులు అటువంటి పురాణేతిహాసాలను తమ పిల్లలకు చదివి చెప్పటం ద్వారా వారికి తల్లిదండ్రుల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు.

అమ్మ ఎంతగొప్పదో అమ్మభాష సైతం అంతే ఉన్నతమైనదని డాక్టర్ గరికపాటి అన్నారు. అటువంటి అమ్మభాష తెలుగును స్పష్టంగా మాట్లాడేవిధంగా నేటి తరాన్ని తీర్చిదిద్దే విధంగా తల్లిదండ్రులు, గురువులు కృషి చేయాలన్నారు. ఈ వకుళారాధన కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సువర్ణ అష్టదళ పద్మ పాదార్చన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకట రమణారావు, సభ్యులు ఆలూరు రామకృష్ణారావు, ప్రరసం అధ్యక్షుడు బి.హనుమారెడ్డి, పద్యసారస్వత పరిషత్ జిల్లా అధ్యక్షుడు మాగంటి శ్రీరామమూర్తి, శ్రీనాధ సాహిత్యపీఠం అధ్యక్షుడు ఎంవీఎస్.శాస్త్రి, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గరికపాటి నరసింహారావును ఆలయ పాలకవర్గం ఘనంగా సత్కరించారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

గుంటూరు రేంజ్ సీజీఎస్‌టీ కమిషనర్ శ్రీహరిరావు



మాట్లాడుతున్న కమిషనర్ శ్రీహరిరావు

మార్కాపురం, జనవరి 4: వ్యాపారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు గుంటూరు రేంజ్ సీజీఎస్‌టీ కమిషనర్ ఎం.శ్రీహరిరావు అన్నారు. గురువారం మార్కాపురంలో నూతనంగా ఏర్పాటుచేసిన సీజీఎస్‌టీ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యాపారుల సౌలభ్యం కోసం మార్కాపురం రేంజ్ కార్యాలయాన్ని ఇక్కడ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యాలయ పరిధిలో పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, పెద్దారవీడు, దోర్నాల, దొనకొండ, కురిచేడు, దర్శి, పొదిలి, కంభం, కనిగిరి, కొనకనమిట్ల, తర్లుపాడు, మార్కాపురం, అర్ధవీడు, బేస్తవారపేట, రాచర్ల, గిద్దలూరు, కొమరోలు మండలాలు ఉంటాయన్నారు. వ్యాపారులు సీజీఎస్‌టీపై ఎటువంటి సందేహాలు ఉన్నా కార్యాలయాన్ని సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చునని అన్నారు. వ్యాపారుల సౌలభ్యం కోసం ఈ కార్యాలయంలో ఒక గదిని సేవా కేంద్రంగా ఏర్పాటు చేస్తామని, వారికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఒక ఉద్యోగి అందుబాటులో ఉంటారని చెప్పారు. ఇప్పటివరకు ఉన్న నాకాబంది, చెక్‌పోస్టులు వంటి వాటిని తీసివేసి ప్రభుత్వం వ్యాపారులకు అందుబాటులో ఇటువంటి కార్యాలయాలను ఏర్పాటు చేసిందని, సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్‌లు శేఖర్ రెడ్డి, హెజి హిలార్సన్, అసిస్టెంట్ కమిషనర్ శరవణ కుమార్, నెల్లూరు రేంజ్ సూపరింటెండెంట్‌లు రాఘవ, పి.నాగేశ్వరరావు, ఒంగోలు రేంజ్ సూపరింటెండెంట్ కేఎ.విజయరాజు, చీరాల సూపరింటెండెంట్ పి.వీరభద్రరావు, మార్కాపురం సూపరింటెండెంట్ జి.వెంకట రామయ్య, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థాన చైర్మన్ యక్కలి కాశి విశ్వనాధం, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ పాలకవర్గం రద్దుకు నోటీసులు జారీ

ఒంగోలు విద్య, జనవరి 4: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) పాలకవర్గం రద్దుకు జిల్లా సహకార అదికారి డి.రాజేశ్వరరావు సొసైటీ పాలకవర్గ సభ్యులకు నోటీసులు జారీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు బీరం వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాసులు, డైరెక్టర్లు ఎం.శ్రీనివాసరావు, జి.వీరమ్మ, సీహెచ్.నాగులు, బి.రామకృష్ణారావులకు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు 15 రోజులలోపు సంజాయిషీ ఇమ్మని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సొసైటీ బైలాలు, సహకార నిబంధనలకు విరుద్ధంగా డీసీఎంఎస్ సినిమా వ్యాపారం నిర్వహించి పీకల్లోతు నష్టాల్లో మునిగిపోయేందుకు పాలకవర్గం కారణమైంది. దీనికితోడు సొసైటీలో ఇతర ఆర్థిక అవకతవకలు కూడా జరగడంతో రాష్ట్ర సహకార శాఖ కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్ (ఆర్‌సీఎస్) జె.మురళి ఏపీ సహకార సంఘాల చట్టం 1964 సెక్షన్ 57 ప్రకారం విచారణకు ఆదేశించారు. నర్సరావుపేట డీఆర్ సీహెచ్. పురషబాబు విచారణ నిర్వహించి నివేదిక సమర్పించారు. విచారణ నివేదికలో పేర్కొన్న అంశాల మేరకు డీసీఎంఎస్ పాలకవర్గాన్ని రద్దు చేయమని కమిషనర్ సెప్టెంబరు 24న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులపై ఎట్టకేలకు 70 రోజుల అనంతరం డీసీఎంఎస్ పాలకవర్గం రద్దుకు సంజాయిషీ నోటీసులు జారీ అయ్యాయి.

నేడు పాఠశాలల్లో విద్యావికాసం

ఒంగోలు విద్య, జనవరి 4: జన్మభూమి - మన ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అన్ని పాఠశాలల్లో విద్యావికాసం కార్యక్రమాన్ని నిర్వహించాలని డీఈవో బీఎస్.సుబ్బారావు ఉపవిద్యాధికారులను, మండల విద్యాధికారులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కోసం పాఠశాలలు ఉన్న అన్ని ఆవాస ప్రాంతాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీలు నిర్వహించి జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆయన సూచించారు. శుక్రవారం ఉదయం, సాయంత్రం పాఠశాలలో పండుగ వాతావరణం ఉట్టి పడేలా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాపరమైన, ఆటపోటీలు నిర్వహించమన్నారు. పాఠశాలలో విద్యార్థులు నేర్చుకొన్న అంశాలపై వారిని మాట్లాడించడం చిన్న నాటికల ద్వారా వారిలోని సృజనాత్మకను వెలికితీసే కార్యక్రమాలను చేపట్టమన్నారు. పాఠశాలల్లో సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించమన్నారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులందరిని ఈ కార్యక్రమాలకు పిలిచి విద్యార్థుతో సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభా పాటవాలను అందరికి తెలియజేయాలి. పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్న నమ్మకాన్ని అందరికి కలిగించాలని. పాఠశాలల్లో ఈ కార్యక్రమాల నిర్వహణ గురించి ఫొటోలు తీసి వాట్సాప్‌లో డీఈవో మెయిల్‌కు పంపించాలని సుబ్బారావు కోరారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

గోల్డ్ ఫైనాన్స్
■ [illegible] 96427 96420, 96427 96421
AJO-433414

సోలార్ వాటర్ హీటర్స్
■ [illegible] V-GUARD [illegible] సెల్: 98497 59598.
AJO-433427

సినిమా అవకాశం
■ [illegible] సెల్: 72889 51285
AJO-406081

PLOT FOR SALE
■ [illegible] ILTD [illegible] ఫోన్: 99592 26383
AJH-411665

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో [illegible] సెల్ : 95739 44799
AJB-442472

అఖిల మ్యారేజ్ లింక్స్
■ [illegible] 1000/- [illegible] సెల్: 99497 12838.
AJR-3754

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో [illegible] సెల్ : 91606 90477
AJB-442477

LOANS
■ [illegible] Unlimited Finance [illegible]
AJH-510

GOLD FINANCE
■ సంప్రదించు సెల్ : 99515 29962 [illegible]
AJB-442416

BUSINESS OFFER
■ రూ.500 పెట్టుబడితో నెలకు అధికంగా లాభాలను ఆర్జించే అద్భుతమైన అవకాశం కొరకు సంప్రదించండి ☎ 9100889946 / 9100889947
AJH-15888

వెంటనే కావలెను
■ [illegible] ATM [illegible]
AJW-31

ఆయుర్వేద వైద్యం
■ [illegible] 7995392747, 9603065647
AJG-631

పుట్టగొడుగుల పెంపకం
■ [illegible] సెల్: 93923 71493
AJB-442377

WANTED
■ [illegible]
AJY-438672



పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
-మేనేజర్





(Dwaraka) https://t.me/telugudailynews

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్య

- విశాఖపట్టణంలో దారుణం
- అన్న కూతురు సహస్ర కిడ్నాప్‌లో మృతుడు నిందితుడు
- కనిగిరి ప్రాంతంలో ఉత్కంఠ

కనిగిరి, జనవరి 4: ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం పెదగొల్లపల్లికి చెందిన దేవిరెడ్డి రాజేష్‌రెడ్డి, సౌమ్య దంపతులు, ఇద్దరు పిల్లలతో విశాఖపట్నంలో గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరి ఆత్మహత్యలకు ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తుంది. గతంలో మృతుడు రాజేష్‌రెడ్డి తన అన్న కూతురు సహాస్రను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసి కటకటాలపాలయ్యాడు.

హనుమంతునిపాడు మండలం పెద గొల్లపల్లికి చెందిన అనంతారెడ్డికి మృతుడు రాజేష్‌రెడ్డితోపాటు శ్రీనివాసరెడ్డి కుమారులు. శ్రీనివాసరెడ్డి, ఆతని భార్య మల్లేశ్వరి మండలంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. మృతుడు రాజేష్‌రెడ్డి కుటుంబం అప్పట్లో విజయవాడలో ఉన్నారు. 2016 మార్చి 31న మృతుడు రాజేష్‌రెడ్డి అన్న కుమార్తె సహస్ర(5) కిడ్నాప్ చేసి నగదు డిమాండ్ చేయటం, పోలీసులు వలపన్ని రాజేష్‌రెడ్డిని అప్పట్లో అరెస్ట్ చేశారు. ఆ తర్వాత రాజేష్‌రెడ్డి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఆ తర్వాత తన సోదరుడి కుటుంబంతో పాటుతల్లిదండ్రులుతో పెద్దగా సంబంధాలు లేవని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో గత ఏడాది క్రితం విజయవాడ నుండి రాజేష్ కుటుంబం విశాఖకు మకాం మార్చారు. అక్కడ కూడా ఆశించిన స్థాయిలో ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. కుటుంబపరంగా కూడా ఆర్థికంగా ఆదుకునేవారు లేక పోవటంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో విశాఖలోని తన ఇంటిలో దేవిరెడ్డి రాజేష్ రెడ్డి, భార్య సౌమ్య, కుమారుడు కుమార్తె జోష్ణవి, కుమారుడు విష్ణు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన కనిగిరి ప్రాంతంలో సంచలనం సృష్టించింది. అందిన సమాచారం మేరకు తమ మరణానికి ఎవరూ కారణం కాదని లేఖ రాసినట్టు తెలుస్తుంది. గురువారం పొద్దుపోయేవరకు వీరి బంధువులను ప్రయత్నించినా స్పందించడం లేదు.



రాజేష్‌రెడ్డి దంపతులు (ఫైల్ ఫొటో)

జిల్లాకు వచ్చే నెలలో జగన్ పాదయాత్ర

- సన్నద్ధం కావాలని బాలినేని, సజ్జల పిలుపు
- హోదా అంశం పట్టించుకోకపోవడంపై అసంతృప్తి



వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సజ్జల, బాలినేని

ఒంగోలు, జనవరి 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఫిబ్రవరిలో జిల్లాలో జరగనుంది. ఆ నెల మొదటి వారం ఆయన జిల్లాలోకి ప్రవేశిస్తారని మాజీ మంత్రి, వైసీపీ ఒంగోలు లోకసభ నియోజకవర్గ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాస రెడ్డి, పార్టీ జిల్లా పరిశీలకు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆ పార్టీ స్థానిక కార్యాలయంలో నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో తొలుత అందర్నీ ఉద్దేశించి బాలినేని, సజ్జల మాట్లాడిన అనంతరం సమ న్వయకర్తలతో విడివిడిగా కూడా మాట్లాడారు. దర్శి సమన్వయ కర్తగా కొత్తగా నియమితులైన బాదం మాధవరెడ్డి కూడా హాజరుకాగా, చీరాల సమన్వయకర్త యడం బాలాజీ గైర్హాజరయ్యారు. తొలుత ఇద్దరి నేతలు మాట్లాడుతూ జగన్ పాదయాత్ర జిల్లాలో దిగ్విజయం చేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చినట్లు తెలిసింది. నెల్లూరు జిల్లా నుంచి కందుకూరు నియో జకవర్గంలోకి ప్రవేశించడం ద్వారా జిల్లాలోకి పాదయాత్ర వస్తుందని, ఎన్ని రోజులు ఏయే నియో జకవర్గాల ద్వారా పాదయాత్ర కొనసాగించాలన్న అం శంపై తదుపరి నిర్ణయం తీసుకోనున్నారు.

సమన్వయకర్తలపై అసంతృప్తి

ఇదేసమయంలో పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రత్యేక హోదా అంశానికి సమన్వయకర్తలు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆ పార్టీ రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ప్రత్యేక హోదా సాధనకు అనుగుణంగా వివిధవర్గాల ప్రజల నుంచి సంతకాలు సేకరించాలని పిలుపునిచ్చినట్లు సమాచారం. అయితే పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రత్యేక హోదాపై పార్టీ ఇచ్చిన పిలుపు ప్రకారం ప్రజ ల్లోకి వెళ్లడం లేదని, ఈ నెలలో ఆ అంశానికి ప్రాధా న్యత ఇవ్వాలని సూచించినట్లు తెలిసింది. జిల్లాలో నేతలు గిద్దలూరులో వైవీ రెడ్డి, కొండపిలో అశోక్, కనిగిరిలో మధుసూదన యాదవ్‌లు ఎక్కువ రోజులు నియోజకవర్గాల్లో తిరుగుతున్నారని అన్నట్లు సమాచారం. మిగిలిన వారిలో కొందు ఫర్వాలేదని, మరికొందరు అడపాదడపా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నట్లు తెలిసింది. వారు కూడా కార్యక్రమాలు పెంచాలని, తిరిగి వచ్చే నెలలో ఈనెల రోజుల కార్యక్రమాలపై సమీక్షి స్తామని వారు తెలిపారు.

బాలినేనితో బూచేపల్లి, బాదం భేటి

ఇలా ఉండగా, దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూచేపల్ల శివప్రసాదరెడ్డి, ఆ నియోజకవర్గ పార్టీ స మన్వయకర్తగా నియమితులైన బాదం మాధవరెడ్డి వి డివిడిగా బాలినేని శ్రీనివాసరెడ్డితో భేటి కావడం విశేషం. సమా వేశానికి ముందు బాలినేనిని ఆయన ఇంట్లో వీరివురూ కలిశారు. వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని బూచేపల్లి నిర్ణయించుకోవడం, ఆయన స్థానంలో మాధవరెడ్డిని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంపికచేయడం, ఈ ఎంపిక విషయంలో బూచేపల్లి పూర్తి స్థాయిలో సానుకూలంగా లేరన్నప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతలు బాలినేనితో విడివిడిగా భేటి కావడం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఉదయం 8 గంటల ప్రాంతంలోనే బూచేపల్లి బాలినేనిని కలిశారు. వారివురూ కొంతసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారు. దర్శి విషయంపైనే చర్చి సాగినట్లు స మాచారం. మాధవరెడ్డి నియామకంపైనా చర్చ జరిగి నట్లు తెలిసింది. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తానని అంటూనే మాధవరెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలో తిరిగే విషయంపై బూచేపల్లి స్పష్టత ఇవ్వలేదని తె లుస్తోంది. అయితే జగన్ ద్వారా బూచేపల్లికి తగిన గౌరవాన్ని ఇచ్చే ప్రతిపాదన వచ్చిందని, ఆవిషయంపై వారివురి మధ్య చర్చ సాగినట్లు తెలుస్తోంది.

ఇంకోవైపు మధ్యాహ్న సమయంలో బాదం మాధవరెడ్డి బాలినేనితో భేటి అయ్యారు. మర్యాద పూర్వకంగానే కలిసిశారని చెబుతున్నప్పటికీ దర్శి నియోజకవర్గనికి సంబంధించిన రాజకీయ అంశాల తోపాటు శివప్రసాదరెడ్డ వ్యవహార శైలిపైనే చర్చ జరిగినట్లు సమాచారం. తన నియామకంపై శివప్రసాద రెడ్డి ఇష్టంగా లేరన్న విషయాన్ని మాధవరెడ్డి బాలినేని దృష్టికి తీసకెళ్లినట్లు సమాచారం. నేను పార్టీపై అ భిమానంపై రాజకీయాల్లోకి వచ్చానని, పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పుడూ చేయబోనని, బూచేపల్లి కుటుంబ సభ్యులను కలసి మద్దతు కోరతానని చెప్పినట్లు సమాచారం. కాగా పార్టీ సమావేశం అనంతరం పరిశీలకుడు రామకృష్ణారెడ్డి మాధవరెడ్డిని తన వాహనంలో ఎక్కించుకుని ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిసింది. ఆయన కూడా దర్శి నియోజకవర్గంలో ఎలా ముందుకుపోవాలన్న అంశంపై సూచనలు చేసినట్లు సమాచారం.

100 శాతం సబ్సిడీతో సూక్ష్మపోషకాలు

- రూ.7.00కోట్ల సబ్సిడీతో 6,000మెట్రిక్ టన్నుల పంపిణీ

ఒంగోలు వ్యవసాయం, జనవరి 4: రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి రైతులకు ఇప్పటి వరకు 100శాతం సబ్సిడీతో సుమారు 6,000 మెట్రిక్ టన్నుల సూక్ష్మ పోషకాలను సరఫరా చేసింది. దీనిని భూసార పరీక్ష ద్వారా లోపాలను తెలుసుకుని సాయిల్ హెల్త్ కార్డు ఆధారంగా భూమికి అవసరమైన సూక్ష్మపోషకాలను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసేందుకు ముందుకు వచ్చింది. జిల్లాకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు మొత్తం రూ.5,37,52,400 లు విలువ కలిగిన సూక్ష్మ పోషకాలు 4,760 మెట్రిక్ టన్నులు సరఫరా చేస్తుంది. దీని విలువ సుమారు ఐదున్నర కోట్లకు పైగా ఉంది. రైతులు విధిగా తమ పంట భూములను మట్టి నమూనాలు పరీక్షలు చేయించి, వాటిలో లోపాలను తెలుసుకుని వ్యవసాయాధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించడం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగబడులను సాధించవచ్చు.

జిల్లాలో 2017-18ఖరీఫ్ సీజన్‌కు జిల్లాలోని 12 వ్యవసాయ సబ్ డివిజన్‌లకు జింకు సల్ఫేట్ 940 మెట్రిక్ టన్నులు, జిప్సం 5,000 మెట్రిక్ టన్నులు, బోరాన్ 23 మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేసినట్లు జెడిఏ జె.మురళీ కృష్ణ తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో లక్ష్యాన్ని అధిగమించి 118శాతం సూక్ష్మ పోషకాలు పంపిణీ చేశామని, రబీ సీజన్‌లో ఇప్పటి వరకు 70శాతం సూక్ష్మపోషకాలను పంపిణీ చేశామన్నారు. సూక్ష్మ పోషకాల పంపిణీవల్ల మంచి ఫలితాలను రైతులు చూస్తున్నారని మురళీకృష్ణ తెలిపారు. ప్రతి రైతు విధిగా తమ భూములను తరచూ మట్టి నమూనా పరీక్షలు చేయించుకుని లోపాలను నివారిం చుకోవాలని కోరారు. సూక్ష్మ పోషకాల లోపాలను నివారిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను సాధించవచ్చునని తెలిపారు.

నత్రజని, పొటా షియం రసాయనిక ఎరువులను రైతులు విచ్చల విడిగా వాడడం వల్ల భూమిలో సూక్ష్మపోషకాలు లోపిస్తున్నాయి. మొక్క ఎదుగుదలకు అవసరమైన జిప్సం, బోరాన్, జింకు దాతు సూక్ష్మ పోషకాలు భూమిలో లోపించడం వల్ల పెట్టుబడులు పెట్టి, కష్టపడి శ్రమించినప్పటికీ పంట దిగుబడులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సూక్ష్మ పోషకాలు లోపంతో మొక్క ఎదుగుదల తగ్గిపోయి పంట ఉత్పత్తులు గణనీయంగా పడిపోతున్నాయి. భూమిలోని సూక్ష్మ పోషక లోపాలను తెలుసుకుని వాటిని నివారించినప్పుడే రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో సూక్ష్మ పోషకాల సరఫరాకు ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత మట్టి నమూనా పరీక్షలను ఒక ఉద్యమంగా చేపట్టింది. మట్టి నమూనాలల్లో వచ్చిన ఫలితాల ఆ ధారంగా భూమిలోని లోపాలను తెలుసుకుని తదను గుణంగా సూక్ష్మ పోషకాలను రాష్ట్ర ప్రభుత్వం రైతు లకు ఉచితంగా సరఫరా చేస్తుంది. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో సూక్ష్మ పోషకాల పంపిణీలో రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించింది.

(Dwaraka) https://t.me/telugudailynews

నిధులు ఉన్నా..నిష్ప్రయోజనం

- సమస్యలతో కూనారిల్లుతున్న పంచాయతీలు
- కార్మికులకు అందని వేతనాలు
- 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు
- జాయింట్‌సిగ్నేచర్‌తో నిధుల డ్రాకు సర్పంచ్‌ల వెనకడుగు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4 : నిధులు ఉన్నా గ్రామ పంచాయతీల్లో సమస్యలతో కూనారిల్లుతున్నాయి. 14వ విడత ఆర్థిక సంఘం మూడవ విడత నిధులను పంచాయతీలను మంజూరు చేసినా ఆ నిధుల వినియోగం అంతంత మాత్రంగానే ఉండటంతో అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. నిధుల మంజూరులో అంతంత మాత్రంగా ఉండగా వచ్చిన నిధుల వినియోగంలో కూడా పలు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 14వ ఆర్థిక సంఘం మూడవ విడత నిధులు గత నెలలో సుమారు రూ.78కోట్లు మంజూరయ్యాయి. అయితే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను డిసెంబరు ఆఖరు నాటికి పంచాయతీలకు జమ చేశారు. అయితే జనాభాకు అనుగుణంగా పంచాయతీలకు నిధులను కేటాయింపు చేస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కొక్క వ్యక్తికి రూ.140 చొప్పున ఆ గ్రామ పంచాయతీల్లో ఎంత మంది ఉంటే అంత డబ్బులు జమ అవుతాయి. అయితే గత ఏడాది జిల్లాలో విషజ్వరాలు తీవ్ర రూపం దాల్చడంతో ఆర్థిక పరిపుష్టిలేని పంచాయతీలు అప్పులు తెచ్చి పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే ఆర్థిక సంఘం మంజూరు చేసిన నిధులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పలు పథకాలకు కేటాయించాల్సి ఉంది. సీపీడబ్ల్యూ స్కీంలకు 25శాతం, విద్యుత్ బిల్లులకు 18 శాతం, ఒక్కొక్క తాగునీటి బోరుకు రూ.1000 చెల్లింపుతో పాటు పారిశుధ్యం, కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలను వినియోగించాల్సి ఉంది. ఈ విధంగా ఆయా పంచాయతీలకు కేటాయించిన నిధుల్లో సుమారు 60నుంచి 70 శాతం వాటికి కట్ అవుతాయి. మిగిలిన 30 శాతం నిధులతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తోంది. వచ్చిన డబ్బులు సకాలంలో డ్రా చేసేందుకు కూడా పంచాయతీలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీల డబ్బులు డ్రా చేయాలంటే జాయింట్ సిగ్నచర్‌తో డ్రా చేయాల్సి ఉంది. అయితే ఆ డబ్బులు డ్రా చేసేందుకు కూడా పర్సేంటేజీలు ఇవ్వాల్సి రావడంతో కొంత మంది సర్పంచ్‌లు డ్రా చేసేందుకు కూడా ముందుకు రావడం లేదు. దీంతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలు కష్టతరంగా మారింది.



పంచాయతీ కార్మికుల ఆందోళన

మరో వైపు జిల్లాలోని అనేక గ్రామ పంచాయతీల్లో కార్మికులకు నెలవారి వేతనాలు వస్తున్న పరిస్థితి లేకుండాపోయింది. ఆయా పంచాయతీల్లో సకాలంలో ఇంటి పన్నులు వసూలు చేసి పనిచేసే కార్మికులకు వేతనాలు చెల్లిస్తారు. కానీ ఇంటి పన్ను వసూళ్ళలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. పేర్నమిట్ట, బేస్తవారిపేటతో పాటు మరో 40 పంచాయతీల్లో ఈ పరిస్థితి అధికంగా ఉంది. పంచాయతీల్లో పనిచేసే కార్మికులకు ప్రతినెల వేతనాలు ఇవ్వాలని పంచాయతీ కార్మిక సంఘాలు గత కొన్నేళ్ల నుంచి ఆందోళనలు కూడా చేస్తున్నాయి. పంచాయతీ కార్మికులకు కూడా 010 పద్దు కింద ప్రతినెల వేతనాలు ఇవ్వాలనే డిమాండ్ ఒక వైపు కొనసాగుతుండగా మరో వైపు పంచాయతీల్లో నిధులు కొరతతో ఇచ్చే వేతనం కూడా ప్రతినెలా చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది.



గ్రామస్తులు ఉమ్మడిగా వేసిన బోరుబావి

మోటార్ల ద్వారా చెరువులోకి నీరు పంపింగ్ చేస్తున్న దృశ్యం



'భరద్వాజ' బహుముఖ ప్రజ్ఞ !

- సాహిత్యరంగానికి పెద్దాయన ఆర్.వి.యస్.భరద్వాజ
- తొమ్మిది పదుల వయస్సులోనూ అక్షరసేద్యం
- నటుడిగా, చిత్రకారుడిగా, దర్శకుడిగా, కవిగా రాణింపు
- వందల సంఖ్యలో పురస్కారాలు
- నేడు ఒంగోలులో డాక్టర్ గరికపాటిచే ఘనసన్మానం



వేమన రచించిన శతకానికి 'వినుర వేమన' అని..సుమతి శతకకారుడు రచించిన శతకంలో 'వినరా సుమతీ' అని.. పద్యమకుటాలు మనకి కనిపిస్తాయి. సాహిత్యరంగంలో ఒక జాతీయ కవి తాను రచించిన పద్యాలకు తన సమకాలీన రచయిత పేరును మకుటంగా ఉంచితే ఆయన ఎంత గొప్పవాడో మనకు ఇట్టే అర్థమవుతుంది. ఆ జాతీయకవి డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు కాగా అయితే ఆయన పద్యాలకు మకుటంగా నిలిచిన సాహితీవేత్త 'ఆర్.వి.యస్.భరద్వాజ'. నాగభైరవ తన పద్యగ్రంథంలో ప్రతిపద్యం చివరలో 'భరద్వాజ' అనే మకుటాన్ని ఉంచి నాడు రచన చేశారు. అటువంటి భరద్వాజ తొమ్మిది పదుల వయస్సులోనూ అలుపెరుగని అక్షరసేద్యం చేస్తూ తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నారు..!



భరద్వాజ గ్రంథాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ సి.నారాయణరెడ్డి (ఫైల్)

ఒంగోలు కల్చరల్: ఆర్.వి.యస్.భరద్వాజ పూర్తిపేరు రావినూతల వెంకటసుబ్బయ్య. తన పేరులోని పొడి అక్షరాలకు తన గోత్రమైన 'భరద్వాజ'ను జోడించి ఆయన ఆర్.వి.యస్. భరద్వాజగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను విఖ్యాతినొందారు. 1928 సంవత్సరం జూన్ 15న ప్రకాశం జిల్లా పొందూరు గ్రామంలో లక్ష్మీనారాయణ, తులశమ్మ దంపతులకు భరద్వాజ జన్మించారు. ఆయన మంచి చిత్రకారుడు. చిత్రలేఖనంలో గ్రూప్-2 సర్టిఫికెట్‌ను సాధించి ప్రకాశం, గుంటూరు, కర్నూలు జిల్లాల్లో డ్రాయింగ్ టీచరుగా పనిచేశారు. అనేక అద్భుత చిత్రాలు ఆయన కుంచె నుంచి జాలువారాయి. అంతేగాకుండా భరద్వాజకు చిన్నతనం నుంచి సాహిత్యం, నటన, ధార్మిక చింతన పట్ల మక్కువ ఎక్కువ. అదే ఆయన్ను ఒక కవిగా, ధార్మిక రచయితగా, నటుడిగా కూడా నిలిపింది.

'నాగభైరవ'తో సాహిత్యానుబంధం

దాదాపు ఐదు దశాబ్దాల క్రిందట డాక్టర్ నాగభైరవ కోటేశ్వరావుతో భరద్వాజకు ఏర్పడిన చిరుపరిచయం వారి మధ్య నెలకొన్న సాహిత్యానుబంధాన్ని శిఖరాగ్రస్థాయికి చేర్చింది. అప్పట్లో ప్రతిరోజు వారి మధ్య సాహిత్యచర్చలు జరిగేవి. దీంతో భరద్వాజ కలం మరింతగా ఉరకలెత్తింది. సుమతి శతకం-పేరడి పద్యాలు, కొత్తవాన వంటి హైకూలు, గీతామృతం వంటి ఆధ్యాత్మిక స్తోత్రములు, ధృవతారలు, చెణుకులు వంటి సామాజిక రచనలు ఎన్నో సువర్ణ సిరాక్షరాలై ఆయన కలం నుంచి ప్రాణం పోసుకున్నాయి. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత దివంగత డాక్టర్ సి.నారాయణరెడ్డి తాను పాల్గొన్న ప్రతి సభలోను ఆర్.వి.యస్. భరద్వాజ రచించిన సుమతి శతకం పేరడీ పద్యాల్లోని ఏదోఒక పద్యాన్ని చదివి వినిపించేవారు.

సవ్యసాచిగా..

ఆర్.వి.యస్.భరద్వాజ కేవలం చిత్రకారుడు, రచయిత మాత్రమే కాదు. ఆయనలో ఒక మంచి నటుడు, దర్శకుడు కూడా ఉన్నారు. ఆయన కుటీరం, లీ డర్ల ఖార్ఖానా, పునర్జన్మ వాపస్, వెంకన్న కాపురం, చింతామణి, పారక, హరిశ్చంద్ర వంటి ఎన్నో నాటకాలకు దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తూనే వాటిలో అనేక వేషాలను ధరించి ప్రేక్షకుల మన్ననలందుకున్నారు. భరద్వాజ నివాసగృహం ఒక పుస్తక భాండారమని చెప్పొచ్చు. అలనాటి ప్రముఖ కవుల రచనల మొదలు నేటి ఆధునిక కవుల రచనల వరకు ఆయన వందలాది గ్రంథాలను తన ఇంటిలో భద్రపరిచారు. అంతేగాకుండా సాహిత్యం పట్ల ఆయనకున్న మక్కువకొద్ది ఆయన కొన్ని సంవత్సరాల పాటు అక్షరభారతి అనే 'లిఖితపత్రిక'ను నడిపారు. అంటే దాదాపు ఎనిమిది పేజీల పత్రికను ఆయన చేతితో రాసి దాని కాపీలను సాహిత్యవేత్తలకు ఉచితంగా పంపిణీ చేసేవారు.



భరద్వాజ సుమతీశతక పేరడీలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు (ఫైల్)

వ్యంగ్యం.. సామాజిక దృక్పథం ఆయన సొంతం

భరద్వాజ పద్యాల్లో వ్యంగ్య చతురత, సామాజిక దృక్పథం అధికంగా గోచరిస్తాయి. ఉదాహరణకు ప్రస్తుత కాన్వెంట్ చదువులను గురించి సుమతీ శతక పద్యానికి ఆయన రాసిన పేరడీ...

మమ్మీ డాడీ చదువులు..
గుమ్ముగ కాన్వెంటులందు కురియుచునుండన్!
అమ్మెవరికి కావలయును..
మమ్మీ సంస్కృతియే చాలు మహిలో కుమతీ !!

అంటూ అమ్మ సంస్కృతిని మరచి మమ్మీ బాట పట్టిన నేటి పిల్లల దుస్థితిని ప్రతిబింబిస్తారు. ఇలాంటి ఎన్నో పదునైన రచనలు ఆయన కలం నుంచి వెలువడ్డాయి !

రచయితలకు పెద్దాయన

సహజంగా సాహిత్యరంగంలో ప్రవేశంచిన వారు కొద్దికాలం తర్వాత సొంతంగా ఒక సాహిత్య సంస్థను ప్రారంభించటం పరిపాటి. అయితే 50 సంవత్సరాలకు పైగా సాహిత్య రంగంలో ఉన్న భరద్వాజ సొంతంగా ఎటువంటి సాహిత్య సంస్థను ప్రారంభించలేదు. జిల్లాలోని ఏ సాహిత్యసంస్థ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినా ఆయనకు ఆహ్వానం అందుతుంది. ఆయన ఇప్పటికీ హాజరవుతునే ఉంటారు. అందుకే ఆయన జిల్లాలోని రచయితలందరి చేత 'పెద్దాయన'గా పిలిపించుకుంటున్నారు.

500లకు పైగా పురస్కారాలు

భరద్వాజ ప్రతిభకు గుర్తింపుగా ఆయనకు దాదాపు 500లకు పైగా వేదికలపై జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సత్కారాలు లభించాయి. ఆయనకు లభించిన పురస్కారాల గురించి చెప్పాలంటే ఒక గ్రంథమే అవుతుంది. అందులో ఆంధ్ర అసోసియేషన్, ఢిల్లీ వారిచే 2000వ సంవత్సరంలో నేటి ఉపరాష్ట్రపతి, నాటి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ఎం.వెంకయ్యానాయుడు, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.పి.ఠాకూర్ చేతులమీదుగా జరిగిన సన్మానం, హైదరాబాద్ రామ్‌కీ ఫౌండేషన్ వారి సత్కారం, యునెస్కో క్లబ్ వారిచే 'సాహిత్యభూషణ్' బిరుదు ప్రదానం, 1975లో హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో అత్యుత్తమ చిత్రకారుడిగా ప్రభుత్వం చే అధికారిక ప్రశంసాపత్రం, హైదరాబాద్ మనోరంజని సినీసాహితీ కళా అవార్డు వారిచే ఉగాది పురస్కారం, తెనాలి భారతీమిత్ర సాహితీ సంస్థచే దేవులపల్లి కృష్ణశాస్త్రి సాహితీపురస్కారం.. ఇలా ఎన్నో వందల పురస్కారాలు రత్నమాలికలై ఆయన కంఠాన్ని అలంకరించాయి. ఇక ప్రకాశం జిల్లాలో ఆయన్ను సత్కరించి మురిసిపోని సాహిత్య, సాంస్కృతిక సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. అంతటి ప్రతిభాశాలిని జిల్లా సాహిత్యరంగం శుక్రవారం సాయంత్రం మరొకసారి సత్కరించి పులకించబోతుంది. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ప్రకాశం జిల్లా రచయితల సంఘం వార్షిక సాహిత్యసభలో ప్రముఖ సాహితీవేత్త, మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు చేతుల మీదుగా ఆర్.వి.యస్.భరద్వాజ ఘన సత్కారాన్ని అందుకోనున్నారు.



వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న భరద్వాజ (ఫైల్)

- ఆర్టీసీ ఆర్ఎం ఆదాంసాహెబ్
- లాభాల్లో కనిగిరి, నష్టాల్లో ఒంగోలు డిపోలు



సంక్రాంతి పండుగకు
341 ప్రత్యేక బస్సులు

ఒంగోలు వ్యవసాయం, జనవరి 4 : సంక్రాంతిని పురస్కరించుకుని ప్రజల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఈ నెల 5వ తేదీ నుంచి ఏర్పాటు చేసిందని రీజనల్ మేనేజర్ కొచ్చెర్ల ఆదాంసాహెబ్ తెలిపారు. గురువారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లోని రీజనల్ మేనేజర్ కార్యాలయంలోని ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి ప్రయాణికుల కోసం జిల్లాలోని 8 డిపోలకు 341 సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. అలాగే చెన్నై నుంచి ఒంగోలుకు 9, బెంగళూరు నుంచి ఒంగోలుకు 9 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ సిద్ధం చేస్తుందని చెప్పారు. ప్రయాణికులు ముందుగానే ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకునే సౌకర్యం ఆర్టీసీ కల్పించిందని, దీనివల్ల ప్రత్యేక అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేసేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి ఒంగోలుకు 42 బస్సులు, అద్దంకికి 28, చీరాలకు 23, గిద్దలూరుకు 48, కందుకూరుకు 42, కనిగిరికి 69, మార్కాపురం 54, పొదిలి డిపో నుంచి 35 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ నుంచి జిల్లాకు తిరిగే రెగ్యులర్ షెడ్యూల్ బస్సులు 66 ఉన్నాయని, వీటిలో రిజర్వేషన్ చేసుకునే వారికి సాధారణ చార్జీలే వర్తిస్తాయని, అయితే ఈ బస్సుల్లో మొత్తం టిక్కెట్లు అయిపోయినట్లు వెల్లడించారు. ప్రత్యేక బస్సుల్లో కూడా 90శాతం వరకు రిజర్వేషన్‌లు పూర్తి అయినట్లు పేర్కొన్నారు. అవిగాక పండుగ సందర్భంగా అదనంగా ఏర్పాటు చేసిన 341 సర్వీసులకు 50శాతం అదనపు చార్జీగా (ఒకటిన్నర రెట్లు)ప్రభుత్వ అనుమతితో నిర్ణయించారు. ప్రత్యేక బస్సులను 5వ తేదీ నుంచే హైదరాబాద్ నుంచి ఆర్టీసీ నడుపుతుంది. 8వ తేదీ నుంచే రద్దీ పెరుగుతుందని భావించిన అధికారులు సోమవారం నుంచి ఎక్కువ బస్సులు తిరిగేలా ప్రణాళికలను రూపొందించామని చెప్పారు. 8వ తేదీన 15 బస్సులు, 9, 10వ తేదీల్లో 60 బస్సులు వంతున నడుస్తాయి. 11న 85సర్వీసులు, 12వ తేదీన అధిక సంఖ్యలో 90 బస్సులు, 13వ తేదీ 15 ప్రత్యేక బస్సులు హైదరాబాద్ నుంచి జిల్లాకు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు.

హైదరాబాద్‌లో ఒకటి, రెండు స్టాపింగ్‌లే..

హైదరాబాద్‌లో అన్ని స్టేజిల్లో స్టాపింగ్ లేకుండా ప్రతి బస్సు కేవలం ఒకటి, రెండు స్టాపింగ్‌లతో నగరంలో నుంచి బయటికి వచ్చేలా ప్లాన్ చేసినట్లు ఆర్ఎం తెలిపారు. హైదరాబాద్‌లో 15 సెంటర్లలో స్పెషల్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, 100 మంది అధికారులను నియమించినట్లు చెప్పారు.

తిరుగు ప్రయాణానికి 421 ప్రత్యేక సర్వీసులు

జిల్లాలోని 8 డిపోల నుంచి సంక్రాంతి పండుగకు వచ్చిన ప్రజలు తిరుగు ప్రయాణం కోసం వీలుగా 421 ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నారు. హైదరాబాద్‌కు 380 సర్వీసులు, చెన్నైకు 26, బెంగళూరుకు 15 సర్వీసులు నడుస్తాయని ఆర్ఎం వెల్లడించారు. సంక్రాంతికి ఒంగోలు, మార్కాపురం డిపోల నుంచి విజయవాడకు ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నామని, ప్రతి 15నిమిషాలకు ఒంగోలులో అందుబాటులో ఉంటాయన్నారు.

రూ.15.8కోట్ల నష్టం

ఆర్టీసీ ప్రకాశం రీజియన్‌కు గత ఏడాది రూ.34.67కోట్లు నష్టం వాటిల్లగా ఈ ఆర్థిక సంవత్సరం నవంబరు వరకు రూ.15.8కోట్లు నష్టం వచ్చిందని, కేవలం పల్లెవెలుగు బస్సుల్లోనే రూ.32కోట్లు నష్టం సంభవించినట్లు ఆర్ఎం తెలిపారు. నవంబరు వరకు కనిగిరి డిపో రూ.3.05కోట్లు లాభాలను ఆర్జించగా, ఒంగోలు డిపో అత్యధికంగా రూ.4.16కోట్లు నష్టాన్ని చవిచూసింది. ఒంగోలు నుంచి అనధికారికంగా 39 ప్రైవేటు బస్సులు తిరుగుతున్నందున ఆర్టీసీ రూ.6లక్షలు రాబడిని కోల్పోతుందని ఆర్ఎం ఆదాంసాహెబ్ తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో డిప్యూటీ సీటీఎంలు మురళీబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

కరువుపై విజయం

రాజకీయాలను పక్కన పెట్టారు. వర్గ విభేదాలను విడనాడారు. గ్రామాభివృద్ధి కోసం ఏకమయ్యారు. పంటలు పండించేందుకు నీటి వనరుల సద్వినియోగంపై దృష్టిసారించారు. అనుకుందే తడవుగా తమ ఆలోచనలకు పదును పెట్టి కరువును జయించారు. జలసంరక్షణకు నడుంబిగించారు. గ్రామస్తుందరి సహకారంతో 150ఎకరాల్లో వరి సాగుకు సాగునీరు అందించే ప్రయత్నంలో సఫలీకృతులవుతున్నారు...మర్రిపూడి మండలంలోని కాకర్ల గ్రామస్తులు..!

- నూతన వరవడికి శ్రీకారం
- కాకర్ల గ్రామస్తుల్లో వెల్లివిరిసిన ఐకమత్యం
- నీటివనరుల వినియోగంపై ఒక్కటైన జనం

మర్రిపూడి, జనవరి 4 : మర్రిపూడి మండలంలోని కాకర్ల గ్రామంలో కరువు నేలను పండించేందుకు గ్రామస్తులు ఏకమయ్యారు. పంటలు పండించుకునేందుకు ఐక్యంగా ముందుకుసాగుతున్నారు. గత సెప్టెంబరు నెలలో కురిసిన వర్షాలకు గ్రామంలోని చెరువులోకి నీరు చేరింది. దీంతో అన్ని వర్గాలకు చెందిన రైతులు ఉత్సాహంతో 150 ఎకరాలకు పైగా వరిసాగు చేపట్టారు. అయితే అక్టోబరు నెల నుంచి వర్షాలు లేకపోవడంతో చెరువులో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. 150 ఎకరాల్లో సాగుచేసిన వరి పైరు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాకుండా గ్రామాభివృద్ధి కోసం చేపట్టిన చేపల పెంపకం కూడా ప్రమాదంలో పడింది. అటు చేపలు పెంపకం.. ఇటు పైరు నష్టపోయో ప్రమాదం నెలకొనడంతో గ్రామస్తుల్లో ఆందోళన మొదలైంది. ఏదిఏమైనా వరిపంటను కాపాడుకోవాలని ముక్తకంఠంతో నిర్ణయించుకున్నారు. అందుకోసం పలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారు. జలసంరక్షణమే శరణ్యమని భావించారు. చెరువులో ఉన్న నీటి నిల్వలను కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మాగాణి భూముల్లో ఉన్న వ్యవసాయ బోర్లనీటిని ఆయకట్టు రైతులందరికీ వంతుల వారీగా అందించాలని నిర్ణయించుకున్నారు. వరి ఆయకట్టు భూమికి సైతం నీటితడిని అందించేందుకు ఏర్పాటు చేశారు. చెరువు అలుగు కాలువ ద్వారా రైతులు ఉచితంగా తమ బోరు నీటిని మళ్లించారు. దీంతో చిన్నకారులు రైతులు సైతం పంటలను కాపాడుకుంటున్నారు. మిగిలిన సమయాల్లో వ్యవసాయ బోర్లకు చెందిన నీటిని చెరువులోకి వదిలేస్తున్నారు. గ్రామంలో ఉండే డీప్‌బోరు నీటిని సైతం పంటకాలువల ద్వారా మాగాణికి అందిస్తున్నారు. అందుకోసం గ్రామస్తులు నీటి పంపిణీలో ఎలాంటి వివాదం లేకుండా జాగ్రత్తలు వహిస్తున్నారు. చాపలపెంపకంపై వచ్చిన ఆదాయంతో చెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. చెరువు తొట్టిలో ఉన్న తూటాకును తొలగించి నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచారు. అంతేకాకుండా ప్రత్యేకంగా చెరువు అలుగు కింద ఉమ్మడి బోరు ఏర్పాటు చేసి నీటిని వరిపైరు సంరక్షణకు వినియోగిస్తున్నారు. దీంతో గ్రామంలో ఈ ఏడాది వరి పైరు నిక్కచ్చిగా పండుతుందని భరోసా ఏర్పడింది. రైతుల ఆలోచన సఫలీకృతమైతే గ్రామానికి వరి పంట దిగుబడి ద్వారా రూ.75లక్షల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉంది. దీంతోపాటు మరో రూ.25లక్షల విలువ చేసే పశుగ్రాసం అందుబాటులోకి రానుంది. చేపల పెంపకం ద్వారా గ్రామానికి మరో రూ.4లక్షల ఆదాయం సమకూరనుంది. గ్రామస్తుల ఐకమత్యం, నూతన ఆలోచనా విధానం ఇతర గ్రామాల రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



పచ్చటి పైరుతో కళకళలాడుతున్న మాగాణి



చెరువులో సమృద్ధిగా ఉన్న నీరు

గ్రామస్తుల నిర్ణయం అభినందనీయం



రైతులు నిస్వార్థంతో గ్రామాభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయం అభినందనీయం. చెరువులో నీటి నిల్వలు కాపాడటం వల్ల వ్యవసాయ బోర్లలో భూగర్భ జలమట్టం పడిపోలేదు. దీంతో బోర్లలో నీటిధారలు సమృద్ధిగా వస్తున్నాయి. ఎలాంటి నీటి అవకాశం లేని దళిత రైతులమైన మాకు సైతం పంట దిగుబడిపై నమ్మకం కుదిరింది. గ్రామస్తులు ఇదే పంథాను కొనసాగిస్తే కరువును సులభంగా అధిగమించటం కష్టం కాదు.

- కొమ్ము రమణయ్య, గ్రామరైతు

వైభవంగా రామయోగిస్వామి తిరునాళ్ల

- స్వామివారి సమాధి వద్ద మంత్రి శిద్దా పూజలు



మంత్రి శిద్దా రాఘవరావును ఆశీర్వదిస్తున్న ఆలయ పూజారి

పొట్లపాడు(కురిచేడు), జనవరి 4: కురిచేడు మండలంలోని పొట్లపాడు గ్రామంలో సజీవ సమాధి అయ్యి భక్తుల కోర్కెలు తీరుస్తున్న రామయోగిస్వామి తిరునాళ్ల గురువారం వైభవంగా జరిగింది. పొంగళ్లు నైవేద్యంగా పెట్టేందుకు మహిళా భక్తులు బారులు తీరారు. గుడి పైభాగంలో స్వామి చిత్రపటం, సమాధి భాగాన్ని సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గుడి క్రింది భాగంలో సజీవ సమాధిని దర్శించుకు న్నారు. సజీవ సమాధికి వెళ్లే దారి ఇరుకుగా వంగి నడచి వెళ్లవలసి రావడంతో వృద్ధులు పైభాగంలో సమాధి భాగాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాగా రాష్ట్ర అటవీ శాఖా మంత్రి శిద్దా రాఘవరావు రామయోగి స్వామి సమాధికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. 5 విద్యుత్ ప్రభలు నిర్మించారు. జిల్లాలో ఇదే ప్రథమంగా జరిగే తిరునాళ్ళ కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పోలీసులు భక్తులకు అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. తిరునాళ్లకు వచ్చిన భక్తులకు పలు ధార్మిక సంస్థల వారు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కాకతీయ కమ్మ సేవా సంఘంతో పాటుగా దేవాలయం, గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



గుడి క్రింది భాగంలో మొక్కుకుంటున్న భక్తులు



పూజలందుకుంటున్న సమాధి పైభాగం

(Dwaraka) https://t.me/telugudailynews

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these
2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these
3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures
4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these
5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above
6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above
7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these
8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these
9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these
10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above
11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these
13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these
14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these
15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above
16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these
17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these
18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above
19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these
20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these
21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these
22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types
23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these
24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these
25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD
26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these
27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above
28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these
29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these
30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these
31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these
32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these
33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these
34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these
35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

(Dwaraka) https://t.me/telugudailynews

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన
4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం
5. p విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం
7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన
10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
    1) విశ్లేషణ 2) సంశ్లేషణ
    3) అభిరుచి 4) వినియోగం
11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
    1) జ్ఞానం 2) వినియోగం
    3) నైపుణ్యం 4) అవగాహన
12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
    1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
    1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
    3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
    1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
    2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
    3) సాపేక్ష సిద్ధాంతం
    4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
    1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
    2) తక్షణ పునశ్చరణ సూత్రం
    3) స్వీయగమన సూత్రం
    4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
    1) లక్ష్యాత్మక పరిశీలన
    2) తరగతి కాలం
    3) పాఠ్యాంశ నిడివి
    4) తరగతి పరిమాణం
17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
    1) సింహావలోకనం 2) ప్రదర్శన
    3) సామాన్యీకరణం 4) నియోజనం
18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
    1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
    2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
    3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డీఎస్సీ
ప్రత్యేకం



    4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం
19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
    1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
    3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
    1) పోస్టర్ 2) డయేరియా
    3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్
21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
    1) చార్ట్ 2) చిత్రం
    3) నిజవస్తువు 4) నమూనా
22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
    1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
    3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
    1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
    3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్
24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
    1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
    3) అయస్కాంత ధృవాల నియమం
    4) అయస్కాంత బలరేఖలు
25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
    1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
    3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
    1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
    1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
    3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
    1) యుణికా 2) శాస్త్ర కేరళం
    3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
    1) రూపన 2) సంకలన
    3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత
30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
    1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
    2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
    4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
    1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
    3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
    1) బయోగ్యాస్---------శక్తి వనరు
    2) ------------తరగని శక్తి వనరు
    3) -----------గ్యాస్------శక్తి------
    4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
    1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
    2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
    3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
    4) కాలగమనంలో మార్పులు చెందవు
34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
    1) గ్రీసు 2) ఈజిప్టు
    3) ఇంగ్లాండ్ 4) ఇండియా
35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
    1) నైతిక 2) బౌద్ధిక
    3) సాంస్కృతిక
    4) వృత్తిపరమైన




శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
    1) సాకెట్ 2) జాక్సన్
    3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
    1) సాధారణీకరించును
    2) సరైన ప్రయోగ విధానం సూచించును
    3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
    1) అధ్యయన 2) అన్వేషణ
    3) పరిశీలన 4) సృజనాత్మకత
39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
    1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
    1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
    3) బహుమానం
    4) మాటల ద్వారా ప్రశంసించడం
41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
    1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
    3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

రేషన్ కార్డుల పంపిణీ



త్రిపురాంతకం, జనవరి 4: అర్హులందరికీ పథకాలు అందిస్తామని తహసీల్దార్ జయపాల్ అన్నారు. గురువారం మేడపి, గణపవరం జరిగిన జన్మభూమి సభలో రేషన్‌కార్డులు, రైతు రథం ట్రాక్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నీలం చెన్నమ్మ, వైస్ ఎంపీపీ మాధవి, ఎంపీడీవో మాణిక్యరావు, టీడీపీ అధ్యక్షుడు సీతారామయ్య పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

ఎర్రగొండపాలెం, జనవరి 4: అన్ని వర్గాల పేదల అభ్యున్నతి, సంక్షేమమే టీడీపీ ధ్యేయమని, సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు గ్రామ సభలు మంచి వేదిక అని ఎమ్మెల్యే పి.డేవిడ్‌రాజు అన్నారు. గురువారం గంగాపాలెం గ్రామంలో ఎంపీడీవో టి.హనుమంతరావు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రాతమంలో రూ.45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి అయిందన్నారు. గత కాంగ్రెస్ పాలనలో పలు గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ముటుకుల తాగునీటి పథకాన్ని గత ఎమ్మెల్యే నిర్వీర్యం చేశారని అన్నారు. పంచాయతీరాజ్ నుంచి రూ.100కోట్లతో గ్రామీణ రహదారులను నిర్మిస్తామన్నారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డా.మన్నె రవీంద్ర చంద్రన్న బీమా, ఇతర పథకాలు వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన పలు రకాల ఆకుకూరలు, పౌష్టిక ఆహార పిండి వంటల స్టాల్‌ను పరిశీలించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ టీడీపీ నిర్వహించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ పోలప్ప, నరసింహారెడ్డి, హౌసింగ్ ఈఈ తారక రామారావు, జడ్పీటీసీ సభ్యుడు మంత్రునాయక్, డీఈ శ్రీనివాసరావు, టీడీపీ మాజీ త్రిసభ్య కమిటీ సభ్యుడు ఆంజనేయులు, సర్పంచ్ మాగులూరి యోగయ్య, ఎంపీటీసీ సభ్యుడు భూషయ్య, ఈవోపీఆర్డీ కృష్ణమూర్తి, ఏపీవో సాంబశివయ్య, ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు, వీఆర్వోలు శ్రీనివాసరావు, అచ్చయ్య, కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ జిలానీ, మాజీ అధ్యక్షుడు లింగయ్య, వేగినాటి శ్రీనివాసరావు, కార్యదర్శి నలగాటి ఆత్మ పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

పెద్దారవీడు: పేదల అభ్యున్నతే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పి.డేవిడ్‌రాజు అన్నారు. తంగిరాలపల్లి, కంభంపాడులో గురువారం జన్మభూమి - మాఊరు గ్రామసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అందుకు అర్హులు, వారికి లబ్ధి చేకూరాలన్నదే గ్రామ సభల ఉద్దేశమన్నారు. తమ భూములను వేరొకరి పేరుతో పాసుపుస్తకాలు చేశారని పలువురు బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం తంగిరాలపల్లి ప్రత్యేక పాఠశాలలో మరుగుదొడ్డిని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఇన్‌చార్జి రమణారావు అధ్యక్షతన అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన సామూహిక సీమంతాల్లో ఎమ్మెల్యే గర్భిణులకు పసుపు, కుంకుమ, పళ్లు అందజేశారు. కార్యక్రమానికి ఇన్‌చార్జి రమణారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్‌పీ వెంకటరెడ్డి, ఆర్ఐ హరి, వ్యవసాయ శాఖ అధికారి బుజ్జిబాబు, హౌసింగ్ ఏఈ నిరీక్షణబాబు, పశువైద్యాధికారి వీరనారాయణ, ఏపీవో సుజాత, సర్పంచ్‌లు భూమిరెడ్డి సుబ్బమ్మ, సర్వేయర్ గురవయ్య, మండల కన్వీనర్ వెన్నా వెంకటరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగాల అబ్రహం, మండల ప్రధాన కార్యదర్శి పాలంకయ్య, చిలకా ఇజ్రాయిల్, భూమిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : రామచంద్రకోట, కటకానిపల్లెలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ప్రత్యేక అధికారి జయచంద్రారెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసులు లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, ఎంఈవో మస్తాన్ నాయక్, ఏపీవో అన్నపూర్ణ, ఏపీఎం అజయ్, ఏవో వసంతరావు, వెటర్నరీ డాక్టర్ నందన, హౌసింగ్ ఏఈ సావిత్రిబాయి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భ్రమరాంబికా దేవి, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఏఈ సురేష్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ పోలురాజు, ఈవోఆర్డీ సుదర్శనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కళాశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు.

పుల్లలచెరువు: జన్మభూమి గ్రామసభల్లో ఇచ్చే ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరిస్తామని తహసీల్దార్ ఐ.సులోచన అన్నారు. ఐటివరం, మానేపల్లిలో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ వెంకటరెడ్డి, హౌసింగ్ ఏఈ రమణమూరి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా రామ యోగయ్య స్వామి తిరునాళ్ల



ఎర్రగొండపాలెం, జనవరి 4: నరసాయపాలెం, సర్వాయపాలెం, అయ్యంబొట్లపల్లి గురువారం రాత్రి రామయోగయ్య తిరునాళ్ళను ప్రజలు ఘనంగా నిర్వహించారు. కుర్చేడు మండలం పొట్లపాడులో రామయోగయ్య స్వామి పూర్వం జీవసమాధి అయ్యారు. ఇక్కడ ఆయన సంచరించారని, ఇక్కడ ప్రతియేటా ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. ఇక్కడ పిల్లలకు రామయోగయ్య పేరును పెట్టి భక్తులు తమ భక్తిని చాటుకుంటారు.

క్రీడలతో మానసిక ఎదుగుదల

ఎర్రగొండపాలెం, జనవరి 4: క్రీడలు మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని ఎమ్మెల్యే డేవిడ్‌రాజు అన్నారు. గురువారం ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, హెచ్‌ఎం మహబూబ్ సుబాని పాల్గొన్నారు. అనంతరం పరుగు, కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేశారు.

నీరు గారుతున్న వాటర్‌షెడ్ పనులు

- అధికారుల పర్యవేక్షణ కరువు
- ప్రజాధనం దుర్వినియోగం

పెద్దారవీడు: వాటర్ షెడ్ అభివృద్ధి పనులు నీరు గారి పోతున్నాయని, ముఖ్యంగా అభివృద్ధి పనులు కూడా తూతూ మంత్రంగా జరుగుతుండటంతో అధికారుల పర్యవేక్షణ కరువైందని గ్రామాలలో ప్రజలు విమర్శిస్తున్నారు. ఏ స్థాయిలో పనులు జరుగుతున్నాయో అర్థంకాని పరిస్థితి నెలకొన్నది. ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయంతో కోట్లు వెచ్చించి వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలలో వాటర్ షెడ్ పనులు చేపట్టిన విషయం తెల్సిందే. 2010లో కంభంపాడు, గొబ్బూరు, తోకపల్లి గ్రామ పంచాయతీలను ఎంపిక చేపట్టారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో భూ కోతను అరికట్టి భూగర్భ జలాల పెంపుతోపాటు మామిడి, చింత, గ్రామీణ పేదల వలసల నివారణ అరికట్టాలనే నిర్దేశంతో తదితర పథకాల అమలు చేపట్టారు. స్వయం జీవనోపాధి కల్పించటం మహిళలు, రైతు సంఘాలకు ఆర్థికంగా చేయూతనివ్వటంతోపాటు చెక్ డ్యాంలు, ఫారంపాండ్స్ తదితర పనులను చేపట్టాలని నిబంధనలను వాటర్‌షెడ్ అధికారులు తుంగలో తొక్కారు. ముఖ్యంగా సంబంధిత వాటర్ షెడ్ అధికారులు తోకపల్లి గ్రామ పంచాయతీలో 40 మంది రైతులు వాటర్ షెడ్ కింద నాడెప్ కంపోస్ట్ తొట్లను నిర్మించారు. గతంలో కొన్ని రోజుల క్రితం చెరువుల పూడికతీత పనులు చేశారు. కురిసిన వర్షాలకు చెరువులో నిల్వ ఉండటానికి, పశువులకు దాహం కోసం పూడిక తీత పనులు చేపట్టారు. ఈ మధ్య కాలంలో వర్షం పడి చెరువులోకి నీరు చేరినప్పటికీ నాణ్యత లోపంతో చెరువు కట్ట మొత్తం తెగిపోయి నీరంతా వృథా అయింది. దీంతో గ్రామంలో ప్రజలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై అధికారులెవరూ చర్యలు తీసుకోలేదు. అయితే ఏడాదవుతున్నా బిల్లులు రాకపోవటంతో తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు. అరకొర బిల్లులు అందించి చేతులు దులుపుకుంటున్నట్లు రైతులు వాపోతున్నారు. బిల్లుల కోసం కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టు తిరిగిన ఫలితం లేదన్నారు. చెక్ డ్యాంలు, ఫారంపాండ్స్, నాడెప్ కంపోస్టు తొట్ల నిర్మాణంలో నాణ్యతా లోపంతో ఏడాది గడవకముందే బీటలువాలాయి.

తోకపల్లికి చెందిన కొంత మంది కంపోస్టు తొట్లు నిర్మించినా బిల్లులు అందలేదని పలువురు వాపోతున్నారు. రోజులు తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాలలో జరిగిన వాటర్ షెడ్ పనులను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి ప్రజల స్థితి గతులను ఎలా ఉన్నాయన్న కోనంలో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



తోకపల్లిలో నిర్మించిన తొట్లు



తెగిపోయిన చెరువు కట్ట

సంక్షిప్తం



విద్యార్థులకు దుస్తులు పుస్తకాల పంపిణీ

త్రిపురాంతకం, జనవరి 4: నడిగడ్డ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, పెన్సిల్లను ఎంఈవో కేటీ మల్లికార్జున నాయక్ గురువారం పంపిణీ చేశారు. అనంతరం డిజిటల్ తరగతి గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



ఉపకార వేతనాల పంపిణీ

ఎర్రగొండపాలెం, జనవరి 4: గంగాపాలెంకు చెందిన ముగ్గురు విద్యార్థులకు వెలుగు ఆధ్వర్యంలో మంజూరైన ఉపకార వేతనాలను ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, డాక్టర్ మన్నె రవీంద్ర, డ్వామా పీడీ పోలప్ప అందజేశారు. మంజూరైన ఉపకారవేతనాల పత్రాలను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు.

ఓడీఎఫ్‌పై ర్యాలీ

త్రిపురాంతకం, జనవరి 4: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బహిరంగ మల విసర్జనకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని, సక్రమంగా వినియోగించుకోవాలని కోరుతూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ ఎం రాజశేఖరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుతోనే పథకాల వర్తింపు

పుల్లలచెరువు, జనవరి 4: భవన కార్మికులు గుర్తింపు కార్డులు కలిగివున్నప్పుడే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని భవన కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి మల్లికార్జున అన్నారు. గురువారం జరిగిన ఏఐటీయూసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ రెహమాన్, శ్రీనువాస చారి, అనంత, బుల్లయ్య చెన్నకేశవులు, కాశయ్య, కార్మికులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 4: శ్రీ గురు రాఘవేంద్ర స్వామికి గురువారం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రశాంత కుమారాచార్యులు ఉదయం అభిషేకం, పంచామృతాభిషేకం, లక్ష్మినారాయణ సాల గ్రామ పూజ, కవచాలంకారం, పుష్పాలంకారం, మహానైవేద్యం, మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు.



పార్టీలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి



మహిళలకు సారె అందజేస్తున్న మాజీఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 4: సంక్షేమ పథకాల అమలు అధికారులు రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. మండలంలో చింతకుంట, గొట్టిపడియ గ్రామాల్లో గ్రామసభలు గురువారం జరిగాయి. చింతగుంట్ల గ్రామసభలో ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఆయన మాట్లాడుతూ పంట నష్టం జరిగిన రైతుల ఎంపికలో అధికారులు జాగ్రత్తలు తీసుకొని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అనంతరం మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరై ప్రభుత్వ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బివిఎన్ సాయికుమార్, ఎంపీపీ మాలకొండయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పట్టణంలోని 8వ వార్డు జన్మభూమి- మా ఊరు గ్రామసభలలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం ఏరియా వైద్యశాల త్వరలో జిల్లా వైద్యశాల కాబోతుందన్నారు. పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తికానున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక అన్నారు. ఈ కార్యక్రమంలో సామూహిక సీమంతాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. 9,10,11 వార్డులలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ గ్రామసభలలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జునరావు, డీఈ షేక్ సుభాని, అర్బన్ సీడీపీవో లక్ష్మిదేవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పొదిలి, జనవరి 4 : 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మాదాలవారిపాలెంలో నిర్వహించిన గ్రామసభలో మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్‌బాబు మాట్లాడారు. ఓబులక్కపల్లిలో జరిగిన గ్రామసభలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కొండయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మాదాలవారిపాలెం 38, ఓబులక్కపల్లి 16 అర్జీలుకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి విద్యాసాగరుడు, ఎంపీడీఓ రత్నజ్యోతి, ఎంపీపీ కె.నరసింహారావు, ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు, జనవరి 4: మండలంలోని చెన్నారెడ్డిపల్లి సర్పంచ్ ఆరికట్ల అంజలి, తర్లుపాడులో సర్పంచ్ కందుల విజయకళావతి అధ్యక్షతన గురువారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ పులివేముల ఏసుదాసు మాట్లాడుతూ పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. తహశీల్దార్ బివి. భాస్కరరెడ్డి మాట్లాడుతూ చెన్నారెడ్డి పల్లిలో 19 మందికి రేషన్ కార్డులు, తర్లుపాడు 42 మందికి రేషన్ కార్డులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ కృష్ణ, డాక్టర్ రాహుల్, ఈవోఆర్డీ వీరభద్రాచారి, ఎంఈవో సుజాత, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల, జనవరి 4: మండలంలోని పెదారికట్లలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో మాజీఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో చినారికట్ల, పెదారికట్ల గ్రామ సర్పంచ్‌లు దానమ్మ, వజ్రమ్మ, ఎంపీపీ ఉడుముల రామనారాయణ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మెట్టు.వెంకటరెడ్డి, స్పెషల్‌ఆఫిసర్ సుబ్బారావు, ఎంపీడీవో హనుమంతరావు, ఏవో కాశీవిశ్వనాద్, ఏపివో రవిబాబు, ఏపియం సుధాకర్, వైద్యాధికారి యస్‌పి బాలయ్య, టీడీపీ మండల కన్వీనర్ వరికూటి వెంకటరామిరెడ్డి, నాయకులు చప్పిడి రామలింగయ్య, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ నరశింహ్మారావు, తదితరులు పాల్గొన్నారు.

నేటి జన్మభూమి గ్రామసభలు

మార్కాపురం, జనవరి 4: జన్మభూమి-మాఊరు సభలు పట్టణంలో 12వ వార్డు కొండారెడ్డి కాలనీ, 13వ వార్డు ఆంజనేయ స్వామి గుడి దగ్గర, 14వ వార్డు అరుణోదయ స్కూల్ వద్ద జరుగుతాయని కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. మార్కాపురం మండలంలో గోగులదిన్నె, రాయవరంలలో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో సాయికుమార్ తెలిపారు.

రఘువీరారెడ్డిపాదయాత్రను
జయప్రదం చేయాలి

పొదిలి, జనవరి 4 : జాతీయ ప్రాజెక్టు పోలవరంను త్వరగా పూర్తిచేయాలని, నిర్వాసితులకు పూర్తి స్థాయి పునరవాసం కల్పించాలని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ సైదా కోరారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన పోలవరం ప్రాజెక్టు వద్ద జరగనున్న సామూహిక దీక్షను జయప్రదం చేయాలని చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నసరుద్దీన్, సుబ్బారావు, కె.వెంకటేశ్వరరెడ్డి, ముల్లా ఖాదర్‌బాషా, కొండయ్య ఉన్నారు.

సర్పంచ్ పట్ల చులకనభావం తగదు

పొదిలి, జనవరి 4 : పొదిలి మేజర్ పంచాయతీ సర్పంచ్ అయిన తనపై అధికారులు చులకన భావంతో చూస్తున్నారని సర్పంచ్ గంగవరపు దీప అన్నారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా శ్రేయస్సు దృష్ట్యా జన్మభూమి-మాఊరు గ్రామసభలను మండలంలో జరుగుతున్నప్పటికీ కనీసం తనకు సమాచారం లేదన్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను కూడా అందించకపోవడం బాధకరమన్నారు. ఈ విషయంపై మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవోలు సైతం తనను పట్టించుకోలేదన్నారు. ప్రజాస్వామ్య పరిపాలనలో ఆయా అధికారులు చూపిస్తున్న వివక్షతను ప్రజలు గమనిస్తున్నారని సర్పంచ్ దీప పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 4: మార్కాపురం పట్టణంలో 11 కె.వి. విద్యుత్ కేబుల్ నూతనంగా ఏర్పాటు చేస్తున్నందున శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 2 గంటల వరకు పట్టణంలో పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎడి ఇ బాలంకయ్య తెలిపారు. ఎస్సీబిసి కాలనీ, చెన్నకేశవ నగర్, ఆర్టీసి బస్టాండు వెనుక, ఒంగోలు రోడ్, రేడియో స్టేషన్ లైను, దొడ్డావారి వీధి, తులసమ్మ కోట వీధి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

తర్లుపాడు, జనవరి 4: తర్లుపాడు విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు నిర్వహిస్తున్న దృష్ట్యా శుక్రవారం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ అనీల్ నాయక్ తెలిపారు. ప్రజలు విద్యుత్ సరఫరా నిలిపివేతకు సహకరించాలని ఆయన కోరారు.

నైపుణ్యాలు లేని ఇంజనీరింగ్ విద్య వ్యర్థం



మాట్లాడుతున్న ఎస్.ఎన్.పాడు ఎమ్మెల్యే డాక్టర్ సురేష్

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 4: నైపుణ్యం లేని ఇంజనీరింగ్ విద్య వ్యర్థమని, నైపుణ్యాలు ఉంటే ఉద్యోగ అవకాశాలు అపారమని సంతనూతలపాడు ఎమ్మెల్యే డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో డాటా సైన్స్ అనే అంశంపై రెండు రోజుల సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ నైపుణ్యాల పెంపుకు సదస్సులు దోహదపడతాయన్నారు. డాక్టర్ యన్.వి. గణపతి, మహేన్‌లు మాట్లాడుతూ డాటా సైన్స్ ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ పైతాన్ తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ఈ శ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ రాజాబాబు, డీన్ మస్తానయ్య, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కిట్స్‌లో నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు



అవగాహన కల్పిస్తున్న మేనేజర్ శశికుమార్

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 4: కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. కళాశాలలో సివిల్ 2,3,4 సంవత్సరాల విద్యార్థులకు గురువారం రెండు రోజుల కాంక్రీట్ టెక్నాలజి వర్క్‌షాపు ప్రారంభమైంది. హైదరాబాదుకు చెందిన మెయిల్ కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ ఓ.శశికుమార్ విద్యార్థులకు కాంక్రీట్ టెక్నాలజీ నూతన విధానాలు, రీ సైక్లింగ్ ఆఫ్ అగ్రిగేట్స్, స్పెషల్ టైప్స్ ఆఫ్ కాంక్రీట్, క్వాలిటీ కంట్రోల్ టెస్ట్ ఆన్ డిఫరెంట్ స్టేజెస్ ఆఫ్ కాంక్రీట్, కాంక్రీట్ గ్రేడ్‌లు వివరించారు.

పీడీ వరలక్ష్మమ్మకు సన్మానం



వరలక్ష్మమ్మ సన్మానిస్తున్న దృశ్యం

పొదిలి, జనవరి 4 : స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దోర్నాల వరలక్ష్మమ్మకు రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదగా సావిత్రిబాయ్ పూలే అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం వరలక్ష్మమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పీడీ వరలక్ష్మమ్మకు అవార్డు లభించడం ఎంతో గర్వకారణమన్నారు.

7న మండల సర్వసభ్య సమావేశం

మార్కాపురం, జనవరి 4: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 7వ తేది ఆదివారం జరుగుతుందని ఎంపీడీవో బి.వి. యన్.సాయికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఎల్.మాలకొండయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

సంక్షిప్తం



ధర్నా చేస్తున్న రైతులు

సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

పొదిలి, జనవరి 4: నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని పట్టా భూములతో సమానంగా అసైన్‌మెంట్ భూములకు నష్టపరిహారం అందించాలన్నారు. సమస్యలతో కూడిన పత్రాన్ని తహసీల్దార్ పి.విద్యాసాగరుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న చీఫ్ మేనేజర్

ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

మార్కాపురం, జనవరి 4: పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్‌లో ఆధార్ సేవా కేంద్రాన్ని గురువారం చీఫ్ మేనేజర్ సుధాకరరావు ప్రారంభించారు. ఈ కేంద్రంలో ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని పట్టణ ప్రజలు ఈ అ వకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ శశి కుమార్, మేనేజర్ ఓబుల్ రెడ్డి, టి.ఆర్.బాబు, చెన్నకేశవులు, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు

మార్కాపురం

సాయిబాలాజీ	- హలో
జగదీశ్వరీ	- టైగర్ జిందా హై
విజయ	- ఆక్సిజన్
శ్రీనివాస	- ఎంసీఏ
రాధాకృష్ణ	- ఇ ఈ
విశ్వేశ్వర	- 10

పొదిలి

వెంకటేశ్వర	- హలో
హరికృష్ణ	- ఒక్క క్షణం
హరికృష్ణ	- ఎంసీఏ

(Dwaraka) https://t.me/telugudailynews

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ
2. PEAS
3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.

చిట్టి ల్స్



ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయసు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్






చుక్కలు కలపండి

బొమ్మ గీయండి





నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ
శకునం చెప్పే
బల్లి తాను
పోయి కుడితిలో
పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

డొంకపోరంబోకు ఆన్‌లైన్

పి.గుడిపాడు (సంతనూతలపాడు) , జనవరి 4 : జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న సంతనూతలపాడు మండలంలో రెవెన్యూ శాఖ లీలలు ఒక్కోటి వెలుగుచూస్తున్నాయి. జిల్లా కేంద్రానికి సంతనూతలపాడు అంతర్భాగం కావడంతో భూముల విలువ అధికంగానే ఉంది. పైగా కర్నూలు జాతీయ రహదారి ఈ మండలం నుంచి పోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లోని భూములకు విపరీతమైన డిమాండ్ వచ్చింది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములు, డొంక పోరంబోకు, వాగులపై కన్నేశారు. అనుకున్నదే తడవుగా పిడతల గుడిపాడు డొంకను కాజేయాలని భావించిన కబ్జాదారు ఏకంగా 4.50 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారుల సహకారంతో మాలపాటి అంజమ్మ అనే మహిళ పేరుతో ఆన్‌లైన్ చేయించారు. ఇందుకు సంబంధించి ఎటువంటి డాక్యుమెంట్లు, ఆధారాలు లేకుండానే ఈ తతంగాన్ని పూర్తిచేయించారు. ఎర్రగుడిపాడు రోడ్డుకు సమీపంలో కర్నూల్‌రోడ్డు ప్రక్కనే సర్వేనెంబరు 12/బి2 లో ఎ1.80 సెంట్లు , 16/1ఎ లో ఎ 2.72 సెంట్లు భూమిని కట్టబెట్టారు. ఈ భూమంతా రోడ్డు పక్కనే ఉండటం విశేషం.

ఆన్‌లైన్ ఎలా జరిగింది ?

తమూడు నెలల క్రితం ఈ భూమిని ఆన్‌లైన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. డొంక పోరంబోకు 4.52 ఎకరాలు భూమిని గుట్టు చుప్పుడు కాకుండా పొరుగు మండల కార్యాలయంలో ఈ మండల అధికారి డిజిటల్ కీని ఉపయోగించి ఓ అధికారి కంప్యూటర్ ఆపరేటర్ సాయంతో ఈతతంగాన్ని చేయించినట్లు తెలుస్తోంది. అందుకు సుమారుగా పదిలక్షల రూపాయలు భూకబ్జాదారులు ముట్టజెప్పినట్లు సమాచారం.ఈ ఆన్‌లైన్‌కు సంబంధించి ఎలాంటి నకలు కూడా సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో లేకపోవడం విశేషం.

తలలు పట్టుకుంటున్న అధికారులు

డొంక పోరంబోకు భూమిని మాలపాటి అంజమ్మ పేరుతో ఆన్‌లైన్‌లో ఎక్కడంపై సుమారు నెలరోజుల పాటు సెలవులో ఉన్న పి.గుడిపాడు వీఆర్వో గుర్తించి మండల తహసీల్దార్ నీలకంఠేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు సంబంధించి ఎలాంటి రికార్డులు కార్యాలయంలో లేకుండా భూమిని ఆన్‌లైన్ చేయడం ఎలా సాధ్యమంటూ రెవెన్యూ యంత్రాంగం తలలు పట్టుకుంది. రికార్డులు ఆన్‌లైన్ చేయాలంటే డిజిటల్ కీ అవసరం. దీంతో మండల తహసీల్దార్ కి తెలియకుండా జరగడంతో ఏమిచేయాలో పాలుపోని స్థితిలో ఉన్నారు. ఈ వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళితే ఏం జరుగుతుందోనని తర్జనభర్జన పడుతున్నారు.

ఆన్‌లైన్ నుంచి తొలగిస్తాం

- మండల తహసీల్దార్ నీలకంఠేశ్వరరావు

పి.గుడిపాడు డొంక పోరంబోకు భూమి ఆన్‌లైన్ చేయడం అక్రమమేనని మండల తహసీల్దార్ నీలకంఠేశ్వరరావు అంగీకరించారు. దీనిపై పూర్తి విచారణ జరిపి రికార్డుల నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అయితే డిజిటల్ కీ ఉన్న అధికారికే ఆన్‌లైన్ చేసే అవకాశం ఉందని, తమ కార్యాలయంలో కింది స్థాయి సిబ్బంది ఇలాంటి అక్రమాలకు పాల్పడలేదని చెప్పుకొచ్చారు.

తప్పుల తడక

కనిగిరి, జనవరి4 : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు గీటురాయి. ఆ కార్డు లేనిదే అవి లబ్ధిదారుల దరిచేరవు. కార్డుల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ నెలలు తరబడి తిరిగినా అందేది అంతంతమాత్రమే. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు జన్మభూమి సందర్భంగా కొత్త కార్డులు అందాయి. అయితే ఆ ఆనందం అంతలోనే ఆవిరయింది. వాటిలో అధికశాతం తప్పుల తడకలతో ఉన్నవి కావడమే కారణం. దీంతో కార్డుదారులు ఘొల్లుమంటున్నారు. జిల్లాలో కొత్తగా 15,690 వేల మందికి రేషన్ కార్డులు మంజూరయ్యాయి. వాటిల్లో అధిక శాతం తప్పులు దొర్లాయి. గత ఏడాది మొదటి, రెండో విడత జన్మభూమి సభల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై అధికారులు విచారణ జరిపి అర్హులైన వారి జాబితాలు తయారు చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. వాటిల్లో తప్పులు రావడంతో కార్డులు తీసుకొని లబ్ధిదారులు కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు.

ఫొటోలు అప్‌లోడ్ చేసినా....

జన్మభూమి గ్రామసభల్లో ఇచ్చిన రేషన్ కార్డులపై ఫొటోలు లేకుండానే ముద్రితమైనవి అందజేశారు. తప్పులపై అడిగిన లబ్ధిదారులను తిరిగి కుటుంబసభ్యులతో ఉన్న ఫొటోలను ఇవ్వాని అడుగుతున్నారు. కార్యాలయాల్లో ఫొటోలు అప్‌లోడ్ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్లనే ఈ సమస్య తలెత్తింది. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వేయి దాకా రేషన్‌కార్డులు అందాయి. తీరా వీటిని కార్డుదారులకు జారీ చేసేందుకు పరిశీలిస్తే అధిక శాతం తప్పులు కనిపించాయి.

కుటుంబ సభ్యుల పేర్లు గల్లంతు

కొత్తగా వచ్చిన రేషన్‌కార్డులను పరిశీలిస్తే..వాటిలో తప్పులు అధికంగా కనిపిస్తున్నాయి. ఒక కుటుంబంలో అయిదుగురు సభ్యులు ఉండగా యజమాని ఒక్కరే నమోదు కావటం, కార్డుల్లో పేర్లు, ఇంటి పేర్లు, వయస్సు, చిరునామా వంటి అనేక తప్పులు దొర్లాయి. అధిక శాతం రేషన్ కార్డుల్లో చిన్నారుల పేర్లు నమోదు కాలేదు. దీంతో లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుతుండగా, అధికారులు మీ సేవ కేంద్రాలకు వెళ్ళాలని చెప్తున్నారు. రేషన్‌కార్డులు అందే సరికి సంవత్సరాలు పట్టిందని, తీరా చేతికొచ్చే సరికి కార్డులో తప్పు దొర్లడంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదని ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లలు చదువులు, స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రాయితీలు, గ్యాస్ కనెక్షన్లు, పక్కా గృహాలు, ఇంటి స్థలాలు, రుణాలు ఒకటేంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం అయినందున అధికారులు తప్పులు సరిచేయించేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



కందుకూరు పట్టణంలో జరిగిన జన్మభూమి - మా ఊరు సభలో చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పోతుల రామారావు

ఉగాదికి కొత్త పింఛన్లు

కందుకూరు, జనవరి 4: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేస్తామని, వాటిని ఉగాది పండుగ సందర్భంగా మార్చి 1 నుంచి పంపిణీ చేస్తామని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ అన్నారు. ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 9,12 వార్డులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోతుల రామారావుతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో మాట్లాడుతూ అర్హత కలిగిన వారు ఎంతమంది ఉన్నా పింఛన్లు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని తెలిపారు. ప్రాథమికంగా ప్రతి నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లు కేటాయించారని, అవసరమైతే మరో వెయ్యి ఇవ్వటానికి కూడా వెనుకాడేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని కలెక్టర్ వివరించారు. అలాగే అర్హులందరికీ రేషన్ కార్డులు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో 16వేల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, మరికొందరికి సాంకేతిక కారణాలతో మంజూరు కాలేదని తెలిపారు. వారికి కూడా త్వరలోనే కొత్త కార్డులు అందజేస్తామని తెలిపారు. ఆధార్ కార్డు ఉండటంతో పాటు ప్రజా సాధికార సర్వేలో పేర్లు నమోదై ఉంటేనే రేషన్ కార్డు జారీచేయటం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజా సాధికార సర్వేలో నమోదు కానివారు 4 శాతం వరకు ఉన్నట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చామని, వారందరూ సర్వేలో నమోదు చేయించుకునేందుకు మరో అవకాశం ఇస్తామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ట్యాబ్‌లతో ప్రజా సాధికార సర్వే సిబ్బంది మరో విడత గ్రామాలు, వార్డులలో పర్యటించేలా చర్యలు తీసుకుంటున్నందున సర్వేలో నమోదు కానివారంతా నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రజా సాధికార సర్వేలో నమోదయ్యాక వారికి రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియను కూడా ఉగాదిలోగా పూర్తి చేస్తామని కలెక్టర్ వినయ్‌చంద్ వివరించారు. అదేవిధంగా అర్హులందరికీ పక్కా గృహాల మంజూరు చేస్తామని తెలిపారు.

అభివృద్ధి పనులు నాణ్యతతో చేయాలి

అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించటం తప్పనిసరి అని, అలా చేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టాలని మున్సిపల్ కమిషనర్ , ఇంజనీరింగ్ విభాగ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీఎమ్మెల్యే దివి శివరాం, కందుకూరు ఆర్డీఓ జి. మల్లిఖార్జునరావు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, కమిషనర్ సీహెచ్ శ్రీనివాసన్, డీఈ ప్రసాదు, ఏఈ పద్మజ, మాజీ కౌన్సిలర్లు మహర్షి శ్రీను, వలేటి రాఘవులు, కె. వీరారెడ్డి, ద్రోణాదుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి కిడ్నాప్

రూ.70 లక్షల డిమాండ్

వ్యాపార లావాదేవీలే కారణమని అనుమానాలు

ఆందోళనలో కుటుంబ సభ్యులు

అప్రమత్తమైన పోలీస్‌లు



బాలుడి తల్లిదండ్రులు నివాసం ఉండే అపార్ట్‌మెంట్

ఒంగోలు క్రైం, జనవరి 4 : ఒంగోలు నగరంలోని సాయిబాబా సెంట్రల్ స్కూల్లో చదువుతున్న పదకొండేళ్ల బాలుడు ప్రణవ్‌ను గుర్తు తెలియని దుండగులు గురువారం కిడ్నాప్ చేశారు. పాఠశాలకు వెళ్లిన బాలుడి కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులకు ఫోన్‌కాల్ ద్వారా మీ కుమారుడిని కిడ్నాప్ చేశాం రూ.70లక్షలు ఇస్తేనే ప్రాణాలతో వదిలి పెడతామని పిడుగులాంటి వార్త చేరడంతో ఆ తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. బయటకు చెబితే బాలుడి ప్రాణాలు తీసేందుకు వెనుకాడబోమని కిడ్నాపర్లు ఫోన్‌లో బెదిరించడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోతున్నారు. ఈ సంఘటన గురువారం సాయంత్రం ఒంగోలులో చోటు చేసుకుంది. గుర్రం ప్రణవ్ (11) సాయిబాబా సెంట్రల్ స్కూలులో ఐదో తరగతి చదువుతున్నాడు. లాయర్‌పేటలోని ముళ్ళమూరి ఆపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్నారు. ప్రణవ్ తండ్రి తూర్పు గంగవరంలో తేజ పాలడెయిరీని నిర్వహిస్తూ ఒంగోలులో కాపురం ఉంటున్నారు. అయితే రోజూ సాయిబాబా సెంట్రల్ స్కూలు నుంచి బస్సులో వచ్చి వీఐపీ రోడ్డులో దిగి సుమారు 30 వీ ం ట ం ్ ల దూరంలో ఉన్న వముండ్ల వమూరి అపార్టుమెంట్‌కు ప్రణవ్ నడిచి వెళుతుంటాడు. అయితే బుధవారం 4.30కి బాలుడు ఇంటికి చేరలేదు. 4.50 నిమిషాలకు బాలుడి తండ్రి ప్రసాద్‌కు ఓ ఫోన్‌కాల్ వచ్చింది. మీకుమారుడిని కిడ్నాప్ చేశాం రాత్రి 9గంటలకు మేము చెప్పిన చోటకు రూ. 70 లక్షలు తీసుకొస్తే బాలుడిని సజీవంగా వదిలేస్తా..అలా కాకుండా ఈవిషయాన్ని బయటకు చెప్పినా, పోలీసులుకు సమాచారం ఆందించినా నిర్దాక్షిణ్యంగా చంపేస్తాం అంటూ ఫోన్ పెట్టేసి స్విచ్‌ఆఫ్ చేశారు. ఆదే నంబరుకు తిరిగి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రయోజనం లేదు. ఎట్టకేలకు బాలుడు కిడ్నాప్ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అప్రమత్తమయ్యారు. అయితే కిడ్నాపర్లను పట్టుకొనేందుకు పోలీసులు ఆచితూచి అడుగువేశారు.

వ్యాపార లావాదేవీలే కారణమా?

బాలుడి కిడ్నాప్‌నకు వ్యాపార లావాదేవీలే కారమనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ సత్యఏసుబాబు స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు తన సిబ్బందిని అప్రమత్తం చేశారు. తూర్పుగంగవరంలో తేజా పాలడెయిరీని వేలంపాటలో బాలుడు తండ్రి ప్రసాదు తీసుకొని నిర్వహిస్తున్నారు. ఆ డెయిరీ లాభాల బాటలోనే నడుస్తున్నది. అయితే కిడ్నాపర్లు రూ. 70లక్షలు ఇవ్వాలని ఫోన్‌లో చెప్పడంతో బాలుడు కిడ్నాఎనకు వ్యాపార లావాదేవీలే కారణమై ఉండవచ్చని పోలీసులు ఆవైపుగా దృష్టి సారించి దర్యాప్తు వేగవంతం చేశారు.

తెల్లకారులో వచ్చి కిడ్నాప్ చేశారనే అనుమానం

కిడ్నాప్ ఉదంతం తెలుసుకున్న పోలీసులు వెంటనే బాలుడు బస్సు దిగిన ప్రాంతంలో సీసీ కెమేరాల్లో దొరికిన పుటేజీని సంపాదించారు. తెల్లకారులో బాలుడిని కిడ్నాప్ చేసి ఉంటారనే పోలీసులు భావిస్తున్నారు. అయితే కారు నంబరు మాత్రం పోలీసులకు దొరకలేదు. దీంతో ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా కిడ్నాపర్ల ఆచూకీ కనుగొనే పనిలో పోలీసు యంత్రాంగం నిమగ్నమైంది. అంతే కాకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

కిడ్నాపర్లను పట్టుకుంటాం

- ఎస్పీ సత్యఏసుబాబు

బాలుడి కిడ్నాప్ విషయంలో సంయనం పాటిస్తూ దర్యాప్తు చేస్తున్నామని జిల్లాఎస్పీ సత్యఏసుబాబు తెలిపారు. కిడ్నాప్ అయిన బాలుడికి ఎలాంటి హాని జరగకుండా వారిచెరనుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నామని, అందుకే సాంకేతిక పద్ధతులను అవలంబించి కేసును ఛేదిస్తామని తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

పింఛన్ల పంపిణీకి నగదు కష్టాలు

- విడతల వారీగా ఇస్తున్న బ్యాంకర్లు
- నగదు లేదంటూ కొన్ని చోట్ల వాయిదాలు
- ఇదేతంతు కొనసాగితే పంపిణీకి మరో పది రోజులు

మార్కాపురం, జనవరి 4: ఎన్టీఆర్ భరోసా పేరుతో ప్రభుత్వం ప్రతినెలా 1వ తేదీ నుంచి పంపిణీ చేస్తున్న పింఛన్లకు నగదు కొరత కష్టాలు వచ్చాయి. బ్యాంకుల్లో సరిపడ నగదు లేక కొందరికి పంపిణీ చేసిన తరువాత నగదు అయిపోయిందని చెప్పడంతో ఆరోజు కార్యాలయం వద్దకు వచ్చిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఉసూరుమంటూ వెనుతిరుగుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో తప్ప గ్రామీణ ప్రాంతాల అన్ని గ్రామాలలో ఇదే సమస్య ఉన్నట్లు చెబుతున్నారు. బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు లేకపోవటం, డిపాజిట్ చేసిన నగదును తీసుకునేందుకు ఇబ్బందులు వస్తాయనే అభద్రతాభావంతో నగదు సమస్య ఏర్పడిందని బ్యాంకర్లు చెబుతున్నారు.

ఈక్రమంలో మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో పంపిణీకి అవసరమైన నగదును బ్యాంకుల నుంచి అధికారులు ముందుగానే తీసుకొని పంపిణీ చేస్తున్నారు. మార్కాపురం మండలంలో నగదు లేదని బ్యాంకర్లు చెప్పినప్పటికి బ్యాంకుల్లో ఉన్న చిన్న నోట్లను తీసుకొని పంపిణీ చేస్తున్నారు. ఈ మండలానికి మొత్తం రూ.59 లక్షల కావాల్సి ఉంటే రూ.45 లక్షల మేర 10,20,100 రూపాయల నోట్లను అధికారులకు బ్యాంకర్లు ఇవ్వటంతో వాటిని అతి కష్టం మీద పంపిణీ చేస్తున్నారు.

ఎర్రగొండపాలెం మండలంలో పింఛన్‌దారులకు నగదు కష్టాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ మండలంలో మొత్తం రూ.62 లక్షలు పంపిణీ చేయాల్సి ఉంటే ఇప్పటికి బ్యాంకుల ద్వారా మొదటి విడత రూ.6 లక్షలు, రెండో విడత రూ.8 లక్షలు మొత్తం 1రూ.4 లక్షలు మాత్రమే అందాయి. వీటిని పంపిణీ చేస్తూ మిగిలిన నగదు కోసం ప్రతిరోజు బ్యాంకు వద్దకు వెళ్ళి తెచ్చుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు చెబుతున్నారు. ఇదే తరహాలో పంపిణీ జరిగితే అందరికి పింఛన్లు అందేందుకు మరో పది రోజులు పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పుల్లలచెరువు మండలంలో కూడా రూ.63 లక్షలు పంపిణీ జరగాల్సి ఉండగా, ఇప్పటికీ బ్యాంకుల ద్వారా రూ.21 లక్షలు మాత్రమే అందినట్లు తెలిసింది. పుల్లలచెరువులో నగదులేక బుధవారం పింఛన్‌ల పంపిణీ నిలిచిపోయింది. ఇదే సమస్య త్రిపురాంతకం, పెద్దారవీడు, దోర్నాల మండలాల్లో కూడా కొన్ని పంచాయతీల్లో ఏర్పడినట్లు చెబుతున్నారు. మొత్తానికి బ్యాంకుల్లో ఏర్పడిన నగదు కొరతతో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు అందాల్సిన పింఛన్లలో జాప్యం జరుగుతోంది.







అద్దంకి


విశిష్టతను వివరిస్తున్న హరిశంకరరావు

ప్రసన్నాంజనేయస్వామికి దివ్యదర్శనం భక్తుల పూజలు

అద్దంకి, జనవరి 4: భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం శింగర కొండ ప్రన్నాంజనేయస్వామి అని ఆస్థాన వేద పండితులు హరి శంకరా వధాని అన్నారు. కడప జిల్లా నుంచి వచ్చిన దివ్యదర్శనం భక్తులకు శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం విశిష్టతను గురించి వివరించారు. ఈ సందర్భంగా దివ్య దర్శనం భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

సంక్షిప్తం


అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగపర్చుకోవాలి

ధర్మవరం(అద్దంకిటౌన్), జనవరి 4: యుటీఎఫ్ ద్వారా పదవ తరగతి విదార్థులకు అందించే స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగ పర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు సుధాకర రావు అన్నారు. గురువారం మండలంలోని ధర్మవరంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో యుటీఎఫ్ జిల్లా నాయకుడు ఎం.సర్వేశ్వరరావు, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు కందుల గంగాధర్‌ల సహాకారంతో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటిరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సుబ్బారావు, ప్రసాద్‌రావు, మధుసుధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి


ప్రజా సమస్యలపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్


చంద్రన్న కానుకలు అందజేస్తున్న జడ్పీచైర్మన్ హరిబాబు


రేషన్‌కార్డులు అందజేస్తున్న ఛైర్ పర్సన్ పరిమి దయామణి

8 **ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**

బల్లికురవ, జనవరి 4: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారం చూపేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని కూకట్లపల్లి, వైదన గ్రామాలలో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలలో ఎ మ్మెల్యే అన్నిశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. అద్దంకి నియోజకవర్గానికి 2 వేల నూతన పింఛన్లు మంజూరయ్యాయని, వితంతువులు, వికలాంగులకు నూరు శాతం పింఛన్లు ఇస్తున్నామన్నారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను, విత్తనపు గొర్రులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమణారావు, ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, తహసీల్దార్ సుధాకర్, ఏ వో మురళీ, వెలుగు ఏపిఎం సుబ్బారావు, ఉపాధి ఏపివో మురళీ, పీఆర్ డీఈ వీరరాఘవయ్య, ఎఈలు మాధవరెడ్డి, శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు ఇప్పల అంజి రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు రాపూరి నరసింహారావు, మేడా సుభాషిణి, అంగన్ వాడీ సూపర్ వైజర్ నాగమణి తదితర్లు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంను ఎమ్మెల్యే రవికుమార్, ఐసీడీఎస్ పీడీ సరోజినిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నాగమణి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్, జనవరి 4: టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ద్వారా ఏడాదికి ఒకసారి అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని ఛైర్ పర్సన్ పరిమి దయామణి అన్నారు. గురువారం నగర పంచాయతీ పరిధిలో 5 వార్డులో టీపీబీవో టి.వి.సాంబశివ రావు ఆధ్వర్యంలోను, 6 వ వార్డులో టీపీవో సిహెచ్.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో విద్యార్థులతో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డివియస్ నారాయణ రావు హజరై ప్రసంగించారు. స్పెషల్ ఆఫీసర్, ఆత్మ పీడీ యం.వి. సుబ్బారావు, వార్డు కౌన్సిలర్లు చిలుకూరి సంధ్య రాణి, కొప్పోలు హనుమంతరావు, ఏఎస్‌డబ్ల్యూవో ఓబులేసు, అన్నీ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి, జనవరి, 4: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని బొమ్మనంపాడులో తహసీల్దార్ బ్రహ్మయ్య బృందం, వెంపరాలలో ఎంపీడీవో హేమాద్రి నాయుడు బృందం ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. వెంపరాలలో ఎంపీడీవో హేమాద్రి నాయుడు ఆధ్వర్యంలో చెంబుకు శవయాత్ర నిర్వహించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచర్ల రాఘవమ్మ, ఎంపీటీసీ సభ్యుడు భైరపునేని రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో టీడీపీలో నెలకొన్న వర్గ విభేదాల నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

సంతమాగులూరు:జనవరి4: స్థానిక సంస్థల బలోపేతం కోసం జడ్పీచైర్మన్ ఈదర హరిబాబు చేపట్టిన మౌనదీక్షకు భంగం కలుగకుండానే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ప్రజలు అడిగిన ప్రశ్నలకు రాతపూర్వకంగా జవాబులు వ్రాసి అధికారులతో చదివించారు. గురువారం మండలంలోని కొప్పరం, పరిటాలవారిపాలెం గ్రామాలలో సర్పంచ్‌లు గుంజి మంగమ్మ, బడుగు చినయాకోబు వారి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరిగాయి. కోప్పరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు మాట్లాడు తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తనుంచి సంపదను సృష్టించే కేంద్రానికి శంఖుస్థాపన చేశారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను, పెన్షన్లను, చంద్రన్న సంక్రాంతి కానుకలను, బాలింతలకు బాలామృతాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, ఎంపీడీవో శ్రీనివాసకుమార్, జడ్పీటీసీ దూపాటి మార్తమ్మ, ఎంపీటీసీ సభ్యులు పేరయ్య, హసీనాబీ, ఎంఈవో కోటేశ్వరరావు, ఏపీవో శైలజ, ఏపీఎం హనుమంతరావు, ఆర్ఐ సంద్యారాణి,ఈవోఆర్డీ శ్యాంప్రసాద్, కార్యదర్శులు బ్రహ్మానాయుడు, పున్నారావు పాల్గొన్నారు.

మేదరమెట్ల, జనవరి 4: పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని కొరిశపాడు తహసీల్దార్ శివ నాగిరెడ్డి తెలిపారు. గురువారం మేదరమెట్లలోని జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరం నాగలక్ష్మి, ఉప సర్పంచ్ మన్నే దుర్గారావు, ఇన్‌చార్జి ఈవోఆర్డీ లక్ష్మీకాంత్, హౌసింగ్, పీఆర్ ఎఇలు హరిత, ప్రసాద్‌లు, ఏపీఎం దేవరాజ్, ఏపీవో గాయత్రి లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

పంగులూరు, జనవరి 4: గ్రామ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సింగయ్య కోరారు. మండలంలోని ముప్పవరం, జాగర్లమూడి వారిపాలెం గ్రామాల్లో గురువారం సర్పంచ్‌లు పసుమర్తి వెంకాయమ్మ, జాగర్లమూడి వెంకాయమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కుక్కపల్లి పద్మ, ఎంపీటీసీ సభ్యుడు వలపర్ల భాస్కరరావు, ఎంపీడీవో శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.



కౌలు రైతులకు పంట రుణాలివ్వాలి

పంగులూరు, జనవరి 4: కౌలు రైతులకు బ్యాంక్‌లు పంట రుణాలు ఇచ్చే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని రైతు సంఘ ప్రతినిధి రాయిని వినోద్ గొల్లపూడి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పంగులూరులో రైతు సమస్యలపై పలు రైతు సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, సుబాబులకు మద్దతు ధర పెంచాలని, వరి సాగుకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మాణించారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో జి. మల్లారెడ్డి, తలపనేని రామారావు, రాయని వెంకట సుబ్బారావు, పలువురు రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సినిమాలు

అద్దంకి

వీఎన్ఎస్ - హలో
మినీ వీఎన్ఎస్ - ఒక్క క్షణం
కళామందిర్ - ఎంసీఏ
శ్రీరామ - టు కంట్రీస్

మేదరమెట్ల

నారాయణ చిత్రాలయ -ఎంసీఏ

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

వైభవంగా దత్తక్షేత్రంలో గురుపుష్య యాగం

వేటపాలెం, జనవరి 4: కొత్తపాలెం రోడ్డులోని దత్తసిద్ధి క్షేత్రంలో గురువారం గురుపుష్య యాగం వైభవంగా నిర్వహించారు. దత్త యజ్ఞం, దత్తపరివార్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పన చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్ని స్వామివారిని దర్శించుకొని పూజలుచేశారు.



సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆమంచి



మంజూరు పత్రాలు అందజేస్తున్న పీడీ మురళి

చీరాల, జనవరి 4: ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి మా ఊరు గ్రామసభల ద్వారా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆమంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు ఎలాంటి సిఫార్సులు అవసరం లేకుండా జన్మభూమి సభలలో ఇస్తున్న అర్జీలకు అధికారులు సత్వర పరిష్కారం చూపుతున్నారన్నారు. ముందుగా రూ.కోటితో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని, రూ.13.50 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. భవానీపురానికి సాగునీరు అందించేందుకు పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.3 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. కొత్తపాలెం, గాంధీనగర్ ప్రజలు తనను ఆదరించిన తీరును ఎన్నటికి మరచిపోలేనన్నారు. అనంతరం సంక్రాంతి చంద్రన్నకానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ జాబ్‌కార్డులు, రేషన్‌కార్డులు, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎం.ఎస్.మురళి, ఏడీఏ రాజకుమారి, తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజలు భాగస్వాములు కావాలి :

డీఆర్‌డీఏ పీడీ మురళి

వేటపాలెం, జనవరి 4: జన్మభూమి కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చీరాల నియోజక వర్గం ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ పీడీ మురళీ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పందిళ్లపల్లి పంచాయతీ కార్యాలయంలో జన్మభూమి-మా ఊరు గ్రామ సభ నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ఈ సమావేశంలో పీడీ మాట్లాడుతూ గ్రామ సభల్లో గ్రామంలోని సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం మూడు లక్షల పింఛన్లు ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం జన్మభూమి కార్యక్రమాల్లో మరో 24 వేల పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చీరాల నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కృషిచేస్తున్నారని తెలిపారు. దానికి ఎమ్మెల్యే ప్రతినిత్యం కష్టపడుతూ ప్రజల సమస్యలపై తక్షణం స్పందిస్తున్నారని అన్నారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, ఉపకరవేతనాలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీ వో నేతాజీ, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి, సర్పంచి యాదల సుధాకర్‌రావు, మండల ప్రత్యేక అధికారి రంగనాద బాబు, వెలుగు ఏపీఎం గంటా శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ గోవింద రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

రేపు కథారచన పోటీలు

చీరాల, జనవరి 4: స్థానిక నోబుల్ పబ్లిక్ స్కూల్‌లో కథా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం కథ రచన పోటీలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి ఎస్.శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

మోడల్ టెస్ట్‌పేపర్లు అందజేత

చీరాల, జనవరి 4: విఠల్‌నగర్ ఎస్‌ఏఆర్‌ఆర్‌ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గవిని నాగేశ్వరరావు తన తండ్రి గవిని వీరాస్వామి జ్ఞాపకార్థం మోడల్‌టెస్ట్‌పేపర్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా గవిని నాగేశ్వరరావు మాట్లాడుతూ 1984 నుంచి విషయ నిపుణులచే మోడల్ టెస్ట్ పేపర్లను రూపొందించి యూటీఎఫ్ తరుపున పదో తరగతి విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రతినిధులు సుధారాణి పాల్గొన్నారు.

డిజిటల్ తరగతులు ప్రారంభం



మాట్లాడుతున్న ఎంఈవో

చీరాల, జనవరి 4: ఆదినారాయణ పురం హైస్కూల్‌లో డిజిటల్ తరగతులను ఎంఈవో సుజాత ప్రారంభించారు. అమెరికాలో వుంటున్న గోరంట్ల వాసుబాబు ఆర్థిక సాయంతో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు ఆర్.వి.రమణ, రత్నకుమారి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రాజశేఖర్, వీరాంజనేయులు, దేవేంద్రనాదం, శివనాగేశ్వరరావు, మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

వేటపాలెం, జనవరి 4: స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బండ్ల బాపయ్య హిందూ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ నాగవీరభద్రాచారి పిలుపునిచ్చారు. గురువారం చల్లారెడ్డిపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

బైక్ ఢీకొని సైక్లిస్టుకు గాయాలు

చీరాల, జనవరి 4: స్థానిక ముంతావారిసెంటర్‌లో ఎదురుగా వస్తున్న మోటారుసైకిల్ ఢీకొనడంతో సైక్లిస్టు పఠాన అహ్మద్ ఖాన్‌కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలలో చేరాడు. పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

మహిళపై మరో మహిళ దాడి

చీరాల, జనవరి 4: సాల్మన్‌సెంటర్‌కు చెందిన నక్కా శివకుమారిపై అదే ప్రాంతానికి చెందిన రమాదేవి దాడిచేసి గాయపరిచింది. గాయపడిన శివకుమారి చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతుంది. అవుట్‌పోస్ట్ పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

అడ్డువెళ్ళిన మహిళపై దాడి

చీరాల, జనవరి 4: తన కొడుకుపై మరో వ్యక్తి దాడి చేస్తుండగా అడ్డ వెళ్ళిన మహిళకు గాయాలయ్యాయి. ఇంకొల్లుకు చెందిన గోపీ, అనీల్‌ల మధ్య ఆర్థిక లావాదేవీల విషయంలో ఘర్షణ జరిగింది. ఆ సమయంలో గోపీ తల్లి రమాదేవి అడ్డువెళ్ళగా అనీల్ రమాదేవిని గాయపరిచాడు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

చీరాల, జనవరి 4: మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వన్‌టౌన్ సీఐ సూర్యనారాయణ తెలిపారు. పట్టణంలో తొలిసారిగా బెస్తపాలెంలో డివైడర్ల మాదిరి క్యూబ్‌లను ఏర్పాటు చేశారు. చిన్న చిన్న చర్యలతో ట్రాఫిక్ సమస్యను నివారించటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సీఐ తెలిపారు. గడియార స్తంభం సెంటర్‌లో ట్రాఫిక్ డైవర్షన్ మార్పుటంతో చాలా వరకు ట్రాఫిక్ సమస్య తీరింది.

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మల్లేశ్వరి



అవార్డు అందుకుంటున్న మల్లేశ్వరి

వేటపాలెం, జనవరి 4: పందిళ్లపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వరికి సావిత్రిబాయి పూలే రాష్ట్ర ఉత్తమ మహిళా ఉపాధ్యాయిని అవార్డు అందుకున్నారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ స్నాతకోత్సవం హాల్లో విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. హెచ్ఎం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ వార్డులకు ఎంపికయ్యారు. మల్లేశ్వరిని సహ ఉపాధ్యాయులు అభినందించారు.

పార్టీ కార్యక్రమంలా 'జన్మభూమి'



మాట్లాడుతున్న చిమటా సాంబు

చీరాల, జనవరి 4: జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంలా చేపడుతున్నారని వైసీపీ నేత, మాజీ ఎంపీ చిమటా సాంబు ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదని ఎద్దేవా చేశారు. అందుకు జన్మభూమి కార్యక్రమాలే నిదర్శనమని విమర్శించారు. జన్మభూమి కార్యక్రమాల్లో కేవలం ఎమ్మెల్యేల కనుసన్నలలో జరపటం జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం ఇవ్వకుండా చిన్నచూపు చూస్తున్నారన్నారు.

సంక్షేమ పథకాలపై విద్యార్థుల ర్యాలీ

చీరాల, జనవరి 4 : సంక్షేమ పథకాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు పలు కళాశాలల విద్యార్థులు గురువారం అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ విద్యార్థులు గ్రామాల్లో పారిశుద్ధ నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణం, వాటి ఆవశ్యకత తదితర అంశాలకు సంబంధించి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ అడ్డగడ వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మన్నేపల్లి బ్రహ్మయ్య, జన్మభూమి కోఆర్డినేటర్ రావి రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆహార పదార్థాలు అందజేత

చీరాల, జనవరి 4: లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు నరేష్ అగర్వాల్ జయంతిని పురస్కరించుకుని స్థానిక విఠల్‌నగర్‌లోని చైతన్య మనోవికాస కేంద్రంలో చిన్నారులకు స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధులు గురువారం ఆహార పదార్థాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధి మారుటూరి రామచంద్రరావు, డైరెక్టర్ వెంకన్న బాబు, మనోవికాస కేంద్రం ప్రిన్సిపాల్ మాధురి, పాల్గొన్నారు.

స్వచ్ఛ చీరాల ధ్యేయం

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

చీరాల, జనవరి 4: బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా చీరాల మున్సిపాలిటీని మొదటి స్థానంలో నిలపడానికి అందరూ ముందుకు రావాలని మున్సిపల్ కమిషనర్ పట్నూరి శ్రీనివాసరావు కోరారు. గురువారం స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కెజెఎంహెచ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గడియారస్తంభం, మార్కెట్ సెంటర్‌ల మీదుగా కొట్టబజారు వరకు సాగింది. ఈ సందర్భంగా బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం, ఆరోగ్యాలను కాపాడుకుందాం అంటూ విద్యార్థినులు నినాదాలు చేశారు.



విద్యార్థుల ర్యాలీ

సినిమాలు

చీరాల

మోహన్	- హలో
సంగం	- ఎంసీఏ
సాయిప్యాలెస్	- ఒక్కక్షణం
శాంతి	- 2 కంట్రీస్



విద్యార్థుల ర్యాలీ

దొనకొండ, జనవరి 4 : ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు దొనకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు గురువారం పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు జన్మభూమి ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు మహలక్ష్మీదేవి, సుందరమ్మ, ఖాదర్, నాగబ్రహ్మం, రమణారెడ్డి పాల్గొన్నారు.

జన్మభూమి బహిష్కరణ

మాధవవరంలో నేలపై కూర్చొని నిరసన తెలియజేసిన ప్రజాప్రతినిధులు



నేలపై కూర్చుని నిరసన తెలుపుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్

తాళ్లూరు జనవరి 4 : మాధవవరంలో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, గురువారం బహిష్కరించారు. వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రాధాన్యత లేని తాము వేదిక ఎందుకు ఎక్కాలని ప్రశ్నించారు. పథకాలు అమలులో అర్హులకు అవకాశం కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ నుసుం సుబ్బారెడ్డి పాల్గొనగా గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలకు పథకాలు అందనప్పుడు జన్మభూమిలో ఎలా పాల్గొంటారని గ్రామస్థులు ప్రశ్నించడంతో సర్పంచ్ సభను వాకౌట్ చేశారు. గత జన్మభూమిలో ఎన్ని సమస్యలు పరిష్కరించారు? ఎంతమందికి ప్రభుత్వ పథకాలు అందజేశారో తెలియజేసిన తరువాత కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామస్థులు పట్టుబట్టారు. వారికి మద్దతుగా సర్పంచ్‌తోపాటు ఎంపీపీ జిమోషే, జెడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు కాలేషావళి తదితరులు నేలపై కూర్చుని నిరసన తెలిపారు. ప్రజాప్రతినిధులంతా నేలపై కూర్చొని నిరసన తెలియజేయడం తగదని తహసీల్దార్ హితవు పలికారు. వేదిక మీదుకు రావాలని ప్రాధేయపడ్డారు. సమస్యలు లిఖిత పూర్వకంగా తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన అభయమిచ్చినా ఫలితం లేకపోయింది. గత జన్మభూమిలో పరిష్కరించిన వివరాలు తెలియజేయాలని ప్రజాప్రతినిధులంతా పట్టుబట్టారు. అధికారుల సమాధానం సంతృప్తిగా లేకపోవడంతో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు, సర్పంచ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముడుపులు ఇచ్చేవారికే పింఛన్లు, మరుగుదొడ్ల బిల్లులు అందుతున్నాయని వారు ఆరోపించారు. గత జన్మభూమిలో ఇచ్చిన మాటకు అధికారులు కట్టుబడనందున తాము గ్రామసభను బహిష్కరిస్తున్నట్టు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. తరువాత ఎస్ఐ వి.మహేష్ అక్కడకి చేరుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. దీంతో తహసీల్దార్ గ్రామసభను నిర్వహించారు.

సంక్షిప్తం

భవిత కేంద్రంలో బ్రెయిలీ జయంతి

దర్శి, జనవరి 4 : అంధులకు అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని దర్శి ఎంపీపీ పూసల సంజీవయ్య కొనియాడారు. స్థానిక భవిత కేంద్రంలో బ్రెయిలీ జయం తిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి ఎంపీపీ సంజీవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మారం శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన కనుగొన్న బ్రెయిలీ లిపి వల్ల కోట్లాది మంది అంధులు ఉన్నత విద్యావంతులుగా ఎదిగారని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో కె రఘురామయ్య, భవిత కేంద్రం నిర్వాహకులు గోపాలుని సుబ్రమణ్యం, రిసోర్స్ ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసులు, దళితసేన అధ్యక్షుడు కె మార్క్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు 'సరస్వతీ' విద్యార్థులు

తాళ్లూరు జనవరి 4 : తాళ్లూరు సరస్వతీ హైస్కూల్ 9 వతరగతి విద్యార్థి జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో పి.అనీల్‌కుమార్, వివంశి, ఎం.ఉదయ్‌కుమార్, కె.దుర్గారావు, కె.అనీల్‌కుమార్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ మేరకు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 7 నుంచి 12వ తేదీ వరకు గుజరాత్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని సరస్వతీ విద్యాసంస్థల చైర్మన్ ఏవీ రమణారెడ్డి తెలిపారు. విద్యార్థులనుచైర్మన్ రమణారెడ్డితోపాటు హెచ్ఎం శ్రీరామమూర్తి, డీఎడ్ కళాశాలల ప్రిన్సిపల్ ముత్యాలయ్య, కోచ్‌లు టీ.త్రినాథ్, సీహెచ్ గోపీ, ఎస్కే వలి అభినందించారు.



జాతీయ పోటీలకు ఎంపికైన సరస్వతీ హైస్కూల్ విద్యార్థులు

దర్శి సినిమాలు

వెంకటేశ్వర : హలో
శ్రీనివాస : ప్రాజెక్టు జెడ్
శివశంకర్ : మిడిల్ క్లాస్ అబ్బాయి
భాస్కర్ : ఒక్క క్షణం

విధులకు పశువైద్య సిబ్బంది డుమ్మా

కురిచేడు, జనవరి 4: పశువైద్య సిబ్బంది విధులకు డుమ్మా కొడుతున్నారు. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం లక్షలు వెచ్చిస్తున్నా, పశువైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. సకాలంలో పశువైద్యం అందకపోవడంతో రు. 15 వేలు విలువ చేసే గేదె మృతి చెందిందని గుంటక చిన్ని ఆవేదన వ్యక్తం చేశారు. కురిచేడు పశువైద్యశాల దగ్గర అటెండర్ కూడా లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంపౌండర్ వైద్యం చేసినా తన గేదె తనకు దక్కేదని ఆమె అంటున్నారు.అందుబాటులో లేని పశువైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని చిన్న కోరుతున్నారు.



డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల పత్రాన్ని అందజేస్తున్న ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు

ఎస్కార్ట్ అలవెన్స్ మంజూరు

కురిచేడు, జనవరి 4: ఫిజియో థెరపీ కేంద్రానికి ఐదు నెలల ఎస్కార్ట్ అలవెన్స్ మంజూరైనట్టు ఎంఈవో ఆర్ వస్రాం నాయక్ తెలిపారు.ఎన్నెస్పీ కార్యాలయంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం లూయిూ బ్రెయిలీ జయంతిని నిర్వహించగా, ఎంఈవో మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మణరావు, ఉపాధ్యాయులు ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు గురవారెడ్డి, చెన్నకేశవులు, ఫిజియో థెరపిస్ట్ నిర్మల, ఆయా ఉమ పాల్గొన్నారు.



ఎస్కార్ట్ అలవెన్స్ అందిస్తున్న ఎంఈవో నాయక్

జన్మభూమితో సమస్యల పరిష్కారం

8 ఎంపీడీవో వెంకటరెడ్డి

ముండ్లమూరు), జనవరి 4 : జన్మభూమి గ్రామసభల ద్వారా సమస్యలను పరిష్కరిచుకోవచ్చునని ఎంపీడీవో ఎం వెంకటరెడ్డి సలహా ఇచ్చారు. కెల్లంపల్లిలో సర్పంచ్ పాలెపోగు మార్తమ్మ అధ్యక్షతన గురువారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామసభల ద్వారా పేదలకు అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తు న్నట్టు చెప్పారు. రేషన్‌కార్డులు, పింఛన్లు అర్హులందరికీ అందజేస్తామన్నారు. వెలుగు పథకం ద్వారా 165 మంది విద్యార్థులకు చెరో రూ.1200 చొప్పున ఉపకార వేతనాలు, డ్వాక్రా సంఘాల సభ్యులకు రూ.1,66,000ల వడ్డీలేని రుణాలను ఎపీఎం జ్యోతిప్రసాద్‌బాబు చేతుల మీదగా అందజేశారు. తహసీల్దార్ గంగాధరరావు నూతన రేషన్‌కార్డులను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీధర్, ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు, ఏపీవో కె నాగేశ్వరరావు, సర్పంచ్ మార్తమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు నిడమానూరి శ్రీనివాసరావు, వెలుగు సీసీలు ఎస్ ( ), కోటేశ్వరరావు, వీఆర్వో కోటయ్య, పంచాయతీ కార్యదర్శి జె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మిత్రాకు మంత్రి ప్రశంసలు

ముండ్లమూరు, జనవరి 4 : బీమా మిత్రగా పనిచేస్తున్న పులిపాడు తండాకు చెందిన భూక్యా బుజ్జిబాయ్‌ని మంత్రి శిద్దా రాఘవరావుఅభినందించారు. చంద్రన్న బీమా అమలులో బుజ్జిబాయ్ చురకైన పాత్ర పోషిస్తున్న విషయాన్ని మంత్రి గుర్తించి పసుపుగల్లు జన్మభూమి గ్రామసభలో గురువారం అభినందించారు.మండలంలో 68 మంది మండలంలో చనిపోవడంతో వారం దరికీ సకాలంలో చంద్రన్న బీమా పరిహారాన్ని అందజేశామని మిత్ర వివరించారు. చంద్రన్న బీమాపై మరింత విస్తృత ప్రచారం చేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు.

6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

ముండ్లమూరు, జనవరి 4 : స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు ప్రిన్సిపాల్ జి సునీత తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు తనను సంప్రతించాలని కోరారు.

పెద ఉల్లగల్లు విద్యార్థుల ర్యాలీ

ముండ్లమూరు జనవరి 4 : పెద ఉల్లగల్లు యూపీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్వచ్ఛాంధ్రప్రదేశ్ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ప్లేకార్డులు చేత బట్టి బహిరంగ మలవిసర్జన వద్దేవద్దు, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ముద్దు అంటూ వీధివీధినా ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని బహిరంగ మలవిసర్జన గ్రామంగా ప్రకటించడంతో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో ర్యాలీ జరిగింది. బహిరంగ మలవిసర్జన వల్ల వ్యాధులు ప్రబలి ఆరోగ్యానికి హానికరం జరుగుతుందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పిశెట్టి శ్రీనివాసులు అన్నారు. ప్రతిఒక్కరు ప్రభుత్వం మంజూరు చేసే మరుగుదొడ్డిని నిర్మించుకోని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కామిశెట్టి శంకరరావు, మందలపు సునీత, సుగుణవతి, పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు కుంటా పేరమ్మ, అంగన్‌వాడీ టీచర్లు రాధాప్రియ, సావిత్రి, జిల్లెలమూడి చిరంజీవి ఉన్నారు.

గిరిజన యువతకు ఉపాధిలో శిక్షణ

ఒంగోలు నగరం, జనవరి 4: జిల్లాలోని గిరిజన యువతకు వివిధ కోర్సు ల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిం చనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖా ధికారి కె.రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపా రు. నెల్లూరులోని ఐటీడీఏ, రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పదవ తరగతి ఫెయిల్ అయిన వారికి ఎలక్ట్రీషియన్ కోర్సులో మూడు నెలలు, పదో తరగతి పాసైన వారికి ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ కోర్సులో రెండు నెలలు శిక్షణ ఉంటుందని తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

విన్నపాలు వినవలె..

కురిచేడు, జనవరి4: పడమరనాయుడుపాలెం, ఆవులమందలో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించగా 300 వినతలు అందినట్టు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. పడమరనాయుడు పాలెంలో విద్యార్థుతో ర్యాలీ నిర్వహించారు. గడ్డం బాలయ్య, కిలారి కొండయ్య, వైద్యాధికారి ప్రవీణ్, ఏపీఎం గోపాలకృష్ణ పాల్గొన్నారు.



పట్టిసీమతో 65వేల ఎకరాలకు సాగునీరు

- **పసుపుగల్లు అభివృద్ధికి మరింత కృషి**
- **జన్మభూమి గ్రామసభలో మంత్రి రాఘవరావు**

ముండ్లమూరు, జనవరి 3 : పట్టిసీమద్వారా పర్చూరు ప్రాంతంలో 65వేల ఎకరాలకు సాగునీరు అందించినట్టు రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు చెప్పారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని వివరించారు. పసుపుగల్లులో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులంతా పార్టీలకు అతీతంగా వ్యవహరించి ప్రగతి కోసం పాటుపడాలని సూచించారు. దర్శి నియోజకవర్గంలో రూ.1800కోట్లు మంజూరు చేయించి రాష్ట్రంలో ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దునట్టు చెప్పారు. 2018 చివరి నాటికి వెలుగొండ ప్రాజెక్టు మొదటి దశ పూర్తి చేస్తామన్నారు. దొనకొండ నుంచి అద్దంకి వరకు 4 లేన్ల రహదారిని నిర్మాణానికి రూ.600కోట్లు మంజూరు అయ్యాయన్నారు. రూ.75కోట్లతో సాగర్ పనులు ఆధునికరణకు నిధులు మంజూరయ్యాయన్నారు. గ్రామ సర్పంచ్ ఇందూరి వెంకటనరసమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర జన్మభూమి పరిశీలకులు ఆనంద్‌కుమార్ ఝా, డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి, నియోజకవర్గం ప్రత్యేకాధికారి బి రవి, ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యుడు కె నాగరాజు, ఎంపీడీవో ఎం వెంకటరెడ్డి, తహసీల్దార్ బి గంగాధరరావు, మండల ప్రత్యేకాధికారి ఈ మాలకొండారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు షేక్ మదార్‌వలి, మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసరావు, జిల్లా టీడీపీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు వరగాని పౌలు, ఏపీఎం జ్యోతిప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పసుపుగల్లులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి శిద్దా రాఘవరావు తదితరులు



మంత్రి శిద్దా రాఘవరావును సన్మానిస్తున్న సర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి, నేతలు

మంత్రికి సత్కారం

పసుపుగల్లు గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తామని మంత్రి రాఘవరావు చెప్పారు. ఆదర్శ గ్రామంగా తీర్చిదిదుతానన్నారు. మంత్రిని గ్రామసర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు వి పౌలు సన్మానించారు.

మొగలిగుండాల ప్రాజెక్టుకు కృషి

జన్మభూమి గ్రామసభలో మంత్రి శిద్దా హామీ



మన్నేపల్లి సభలో మాట్లాడుతున్న మంత్రి శిద్దా

తాళ్లూరు, జనవరి 4 : తాళ్లూరు ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన మొగలిగుండాల చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా నిర్మించేందుకు కృషి చేస్తున్నట్టు మంత్రి శిద్దా రాఘవరావు చెప్పారు. అందుకు అవసరమైన సర్వే కోసం 2కోట్ల 60 లక్షల నిధులు విడుదల చేయించామని చెప్పారు. ఇప్పటికే సర్వే పనులు పూర్తయ్యాయన్నారు. మరో మూడు నెలల్లో రిజర్వాయర్ నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మన్నేపల్లి గ్రామం లో దర్శి నియోజకవర్గం ప్రత్యేకాధికారి బి.రవి అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లా డారు. నియోజకవర్గ అభివృద్ధికి రూ.1800 కోట్లు ఖర్చు చేశామని వివరిం చారు. జన్మభూమి రాష్ట్రపరిశీలకులు ఏ.కె. జైన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తొలుత రాష్ట్ర మంత్రి శిద్దా చంబు శవయాత్రలో పాల్గొన్నారు.



చంద్రన్న కానుక అందిస్తున్న మంత్రి

గ్రామసభలో కుట్టుమిషన్లు, చంద్రన్నబీమా పత్రాలు, ఉపకార వేతనాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.మోషే, దర్శి మండల ప్రత్యేకాధికారి బి.రవి, మండల ప్రత్యేకాధికారి హరిప్రసాద్, తహసీల్దార్ కేవీ కృష్ణారావు,ఎంపీడీవో ఎం రాజేష్‌బాబు, దర్శి సిఐ కెరాఘువేంద్ర, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మానం రమేష్‌బాబు, మండల టీడీపీఅధ్యక్షులు శాగంకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభించిన మాజీ ఎంపీపీ పణిదపు వెంకట్రామయ్య

జన్మభూమితో సత్వర పరిష్కారం

- **ప్రత్యేకాధికారి జయరాం**

దర్శి, జనవరి 4 : జన్మభూమితో సత్వర పరిష్కారం లభిస్తోందనిమండల ప్రత్యేకాధికారి జయరాం తెలిపారు. రాజంపల్లిలో జన్మభూమి కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి బి సంగమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో, తూర్పు వెంకటాపురంలో ఎంపీడీవో, శ్రీనివాసరావు నేతృత్వంలో, చందలూరులో తహసీల్దార్ బి సత్యనారాయణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి జయరాం మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు.ప్రజలంతా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిం చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్వచ్ఛాంధ్రప్రదేశ్ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. రాజంపల్లి జన్మభూమి కార్యక్రమానికి జనం పెద్దఎత్తున తరలివచ్చారు. మాజీ ఎంపీపీ పణిదపు వెంకట్రామయ్య, ఎంపీటీసీ సభ్యులు కొండలు, యిర్మీయా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వల్లీకుమార్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ముండ్లమూరు జనవరి 4 : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించ డమే ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు లక్ష్యమని మేనేజర్ యు ఉమామహేశ్వరరావు అన్నారు. ఉమామహేశ్వర అగ్రహారంలో గురువారం బ్యాంకు, నాబార్డు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఆర్థిక పొదుపు, క్రమశిక్షణ, బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నట్టు చెప్పారు. తనఖా లేకుండా రూ.2లక్షల వరకు రుణాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో లవరాజు, మూర్తి, కాటూరి వెంకట్రావు పాల్గొన్నారు.

సంక్షిప్తం [redacted]



గ్రామసభలో పాల్గొన్న అధికారులు

అర్హులందరికీ పథకాలు

దొనకొండ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు చెప్పారు. రామాపురంలో తహసీల్దార్ , తెల్లబాడు గ్రామంలో ఎంపీడీవో అనుమల్ల రాజేందర్‌ల ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. తెల్లబాడులోఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, శివకోటేశ్వరరావు రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణి చేశారు. రామాపురంలో మరుగుదొడ్ల నిర్మాణాల ఆవశ్యకతను తెలియజేయడానికి అమ్మాయి ఆత్మగౌరవం అనే నాటికను పాఠశాల విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాటక బృందాన్ని తహసీల్దార్ అభినందించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కామేపల్లి నారాయణమ్మ, చెంచయ్య, బండారు శ్రీను, ఎంఈవో ఎన్.సాంబశివరావు, ఏవో శైలజారాణి, ఏఈలు వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పశువైద్యాధికారి మణిశేఖర్ పాల్గొన్నారు.

108 లేక ఇక్కట్లు

దొనకొండ, జనవరి 4 : మండలంలో 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలు జరిగిన సమయాల్లో ఆ వాహనం అందుబాటులో ఉంటే ఆపదలో ఉన్నవారిని ఆదుకోడానికి వీలుంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. దొనకొండలో తరచూ రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. రాష్ట్ర మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని దొనకొండలో 108 వాహనం మంజూరుకు చర్యలు చేపట్టాలని ఏర్పాటయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు మంత్రి శిద్దా రాక

కురిచేడు, జనవరి 4 : బయ్యవరంలో శుక్రవారం జరగనున్న జన్మభూమి గ్రామసభకు రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు హాజరు కానున్నారని కురిచేడు మండల టీడీపీ అధ్యక్షుడు కాట్రాజు నాగరాజు తెలిపారు.

దొనకొండ : వెంకటాపురంలో శుక్రవారం జరగనున్న జన్మభూమి గ్రామసభకు రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు హాజరు కానున్నారని ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, శివకోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. మంత్రి పర్యటనను టీడీపీ కార్యకర్తలు, శిద్దా అభిమానులు విజయవంతం చేయాలని వారు కోరారు.

(Dwaraka) https://t.me/telugudailynews



పోషక విలువలతోనే ఆరోగ్యం

వలేటివారిపాలెం, జనవరి4: పోషక విలువలతోనే ఆరోగ్యం లభిస్తుందని ఐసిడియస్ సూపర్‌వైజర్ విక్టోరియా రాణి తెలిపారు. మండలంలోని పోకూరు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భిణులు, బాలింతలకు పోషకవిలువలపై అవగాహన కల్పిస్తూ పోషక పదార్థాలను అందజేశారు.

ముందుకు సాగని ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాలు

- **ముగుస్తున్న సర్పంచ్‌ల పదవీకాలం**



వలేటివారిపాలెంలో రహదారుల పక్కన పడేసిన చెత్త



వలేటివారిపాలెంలో నిర్మాణంలో ఉన్న డంపింగ్ యార్డు

వలేటివారిపాలెం, జనవరి4: చెత్త నుంచి సంపదను సృష్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపంచాయతీలో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. డంపింగ్ యార్డుల నిర్మాణాలకు నిధులు కూడా మంజూరు చేసింది. ఆ నిధులతో డంపింగ్ యార్డులు ఏర్పాట్లు చేసి తడి పొడి చెత్తలను వేరుచేసేందుకు తొట్టెలు కట్టుకోవడం, వేరు చేసిన చెత్తను ఎరువుగా మార్చుకునేందుకు ఏర్పాట్లు చేయాలి. చెత్తను సేకరించేందుకు చెత్తను, బుట్టలు కొనుగోలు చేయాలి. చెత్తను కత్తిరించేందుకు యంత్రాలు, విద్యుత్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. ఈ వసతులన్నీ సమకూర్చుకొని గ్రామాలలోని చెత్తనంతా సేకరించి డంపింగ్ యార్డుకు తీసుకెళ్ళి తడిపొడి చెత్తలను వేరు చేసి వీటిని ఎరువుగా మార్చి విక్రయించి సంపద సమకూర్చుకోవాల్సి ఉంటుంది కానీ ఈ పనులు రెండేళ్ళ కాలంగా ముందు కు సాగడం లేదు. మండలంలో 21 పంచాయతీలు ఉండగా వలేటివారిపాలెం పంచాయతీలో మినహా మిగిలిన ఏ పంచాయతీలో కూడా డంపింగ్ యార్డు నిర్మాణ ఊసే లేదు. అన్ని పంచాయతీలలో డంపింగ్ యార్డులు నిర్మిస్తే పంచాయతీలకు సంపదతో పాటు గ్రామాల్లో పారిశుధ్యం కూడా మెరుగుపడుతుంది. డంపింగ్ యార్డుల పర్యవేక్షణ ఉపాధి మినీ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చేస్తున్నారు. మరో 6 నెలలో పంచాయతీలు సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుండడంతో వీటిని నిర్మిస్తే సకాలంలో బిల్లులు అందుతాయో లేదోనని అనుమానంతో డంపింగ్ యార్డుల నిర్మాణాలకు సర్పంచ్‌లు ముందుకు రావడం లేదు. అనే అనుమానం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని పంచాయతీలలో డంపింగ్ యార్డుల నిర్మాణ పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



5వేలను అందిస్తున్న మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గురునాథం

చంద్రన్నబీమా కింద రూ.5వేలు అందజేత

లింగసముద్రం, జనవరి4: మండలంలోని పెంట్రాల పంచాయతీ పరిధిలో గల రాళ్లపాడు గ్రామంలో మృతి చెందిన గుంతల నరసింహరావు(49) కుటుంబానికి చంద్రన్నబీమా కింద 5వేల రూపాయలను అందజేశారు. గురువారం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి గురునాధం నరసింహారావు బంధువు అనూషాకు మట్టిఖర్చుల కోసం 5వేల రూపాయలను అందజేశారు. మిగిలిన 1,95,000ల రూపాయలను అనూష బ్యాంకు ఖాతాలో త్వరలో జమ చేయడం జరుగుతుందని భీమా మిత్ర జయమ్మ చెప్పారు.

దాతల సాయంతోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి



కుర్చీలు బహుకరిస్తున్న దృశ్యం

లింగసముద్రం, జనవరి 4: మండలంలోని తూనుగుంట ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన గల్లా నజరయ్య కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణంలో జరిగిన ఓ కార్య క్రమంలో బడి రుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా నజరయ్య కుర్చీలను బహుకరించడంతో ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ నజర య్యను అభినందించారు.

మూడోరోజుకు ఉపవాస దీక్షలు

ఉలవపాడు(కందుకూరు), జన వరి4: ఎస్సీ వర్గీకరణ కోసం ఉలవ పాడులో చేపట్టినటువంటి ఉపవాస దీక్షలు గురువారం 3వ రోజుకు చేరు కున్నాయి. ఎంఆర్‌పిఎస్ మండలాధ్య క్షుడు రావినూతల ముత్తు మాదిగ మాట్లాడుతూ తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేసి బిజెపి తన చిత్తశుద్ధిని నిరూ పించుకోవాలని కోరారు. మండల అధి కార ప్రతినిధి శ్రీకాంత్ మాదిగ, దంతం నాని, ఆర్.కొండయ్య, జి.సునీల్, పి మస్తాన్‌రావు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలి

- **జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి**



ర్యాలీలో పాల్గొన్న జేసీ నాగలక్ష్మి, ఆర్డీఓ మల్లికార్జున తదితరులు

ఉలవపాడు(కందుకూరు), జనవరి 4: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని భీమవరం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామంలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఆ దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేసి వున్నామని, ఆరుబయట మలమూత్ర విసర్జనకు ఎవరూ బయటకు వెళ్ళరాదని ఆ దిశగా అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, వీధులను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛన్‌లను మంజూరు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మల్లికార్జున, ఇతర అధికారులతో కలిసి జెసి నాగలక్ష్మి గ్రామంలో చెంబు శవయాత్ర పేరుతో మరుగుదొడ్డే ముద్దు-బహిర్భూమి వద్దు అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర రేబాబు, తహసీల్దార్ పద్మావతి, ఇతర మండల స్థాయి అధికారులు, గ్రామస్థులు కె వెంకటరామరాజు, మురళి, నరసరాజు, కోటిరెడ్డి, రవి, రమణారెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించలేని 'జన్మభూమి' ఎందుకు?

- **పోకూరులో అధికారులను నిలదీసిన గ్రామస్థులు**

పోకూరు(వలేటివారిపాలెం), జనవరి 4: సమస్యలు పరిష్కరించలేని జన్మభూమిలాంటి కార్యక్రమాలు ఎందుకని మండలంలోని పోకూరు రామాలయంలో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో గ్రామస్థులు అధికారులను నిలదీశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభించాల్సిన గ్రామసభ 11కు ప్రారంభమైంది. ఏడేళ్ళ నుండి వరిపంట పండడములేదని, సాగునీటిచెరువుకు చుక్కనీరు రావడం లేదని దీంతో గ్రామంలో సాగు, తాగునీటి సమస్య తల్లెత్తిందని గ్రామస్థులు వాపోయారు. ఎన్ని సార్లు డ్వామా అధికారులకు చెప్పి నా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. శింగమనేనిపల్లెలో కూడా జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వరరావు, జడ్పీటీసీ ఘట్టమనేని వీరమ్మ, ఎంపిపి బండారు మాధవి తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం, జనవరి 4: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు తోడ్పడతాయని మండల ప్రత్యేకాధికారి కెవిన్ రమేష్ చెప్పారు. మండలంలోని మేదరమిట్లపాలెం, ముత్యాలపాడు గ్రామాలలో గురువారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పాల్గొన్న ప్రత్యేకాధికారి రమేష్ మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు మండలంలోని అన్ని పార్టీల అధికారులు హాజరౌతారని అందువలన ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు అర్జీల రూపంలో ఇస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చాగంటి చెంచయ్య, కూరపాటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు, జనవరి4: మండలంలోని పూరేటిపల్లి-దారకానిపాడు గ్రామాలలో ఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ ఇందిరాదేవి, స్పెషలాఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి- మాఊరు గ్రామసభలను ఆయా గ్రామాలలో నిర్వహించారు. పూరేటిపల్లిలో నిర్వహించిన సభకు కొత్తరేషన్‌కార్డులు మంజూరు చేయాలంటూ 3 అర్జీలు, కొత్తపింఛన్‌లు మంజూరు చేయాలని 6 అర్జీలు, గృహనిర్మాణం కొరకు ఒక అర్జీ వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం కృష్ణారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రమేష్, ఇరిగేషన్ జెఈ మనోహర్, పూరేటిపల్లి గ్రామ సర్పంచ్ తేజస్విని, ఎంపిటీసి సభ్యులు వెంకటరత్నం, ఎంపిపి ఇండ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి

గుడ్లూరు, జనవరి4: సీపీఎం ఆధ్వ ర్యంలో ఈ నెల 8,9,10 తేదీలలో కనిగిరిలో జరగనున్న పార్టీ 12వ మహాసభలను జయప్రదం చేయాలని గుడ్లూరు మండల ఏరియా నాయకులు జీవిబి కుమార్, కొట్టే వెంకయ్య, మద్దిశెట్టి జాలయ్య, దామా క్రిష్ణయ్యలు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ప్రజల సమస్యలపై సంఘ టిత పరిచి వారి సమస్యలను పరిష్క రించేందుకే ఈ మహాసభలను నిర్వహి స్తున్నామని, జయప్రదం చేయాలని కోరారు.

విద్యార్థుల ర్యాలీ

గుడ్లూరు, జనవరి4: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు అంటూ పర్యావరణాన్ని రక్షించాలని నినాదాలు చేశారు. ప్రధానోపాధ్యాయులు కమల్‌కుమార్, ఉపాధ్యాయులు శేషగిరిరావు, వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి, ప్రసాదు, శిరీషా, రూస్సీ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన మానుకోవాలి

లింగసముద్రం, జనవరి4: ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకొని బహిరంగ మలవిసర్జనను మానుకోవాలని పెదపవని గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వివిస్ పరంజ్యోతి చెప్పారు. జిల్లా ఉన్నతాధికారుల నుండి వచ్చిన ఆదేశాల మేరకు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం కళాశాల విద్యార్థులతో కళాశాల నుండి పెదపవని బస్టాండ్ సెంటర్ వరకు దోమలపై దండయాత్ర ర్యాలీ నిర్వహించారు.

రాళ్ళపాడు నీటిని గుడ్లూరుకు అందజేయాలి : రైతుల డిమాండ్

గుడ్లూరు, జనవరి 4: రాళ్లపాడు ప్రాజెక్టు రిజర్వాయర్ నుండి ఇటీవల విడుదల చేస్తున్న నీరు కొంత ప్రాంతానికే పరిమితంగా ప్రాజెక్టుకు దగ్గరగా ఉన్న పొలాలు గల రైతులకే నీరు అందుతుందని గుడ్లూరు మండలంలోని పూరేటిపల్లి, వెంకంపేట, బసిరెడ్డిపాలెం, తదితర ప్రాంత రైతులకు మెట్టపైర్ల అవసరాల నిమిత్తం నీరు అందక అవస్థలు పడు తున్నామని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. గుడ్లూరు మండలంలో ఐదేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న కారణం చేత వరిపైరు వేయడం మాని మెట్టపైర్ల సాగుకు మొగ్గుచూపుతున్నామని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంత రైతులు కోరుతున్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

కందుకూరు

పోకూరు హైస్కూల్‌లో ఆటల పోటీలు

వలేటివారిపాలెం, జనవరి4: మండలంలోని పోకూరు హైస్కూల్‌లో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. అనంతరం మరుగుదొడ్ల వినియోగంపై పాఠశాల విద్యార్థులు, టీచర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, పిఈటి ఏవి రావు, టీచర్లు పాల్గొన్నారు.



సంక్షిప్తంగా

బహిరంగ వేలం పాటలో రూ.7. 10 లక్షల ఆదాయం

లింగసముద్రం, జనవరి 4: మండలంలోని మొగిలిచెర్ల సమీపంలోని దత్తాత్రేయస్వామి ఆలయంలో కొబ్బరి చిప్పలు పోగుచేసుకొనుటకు, అమ్ముకొనుటకు గురువారం బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో రూ.7.10లక్షల ధర పలికినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ చెప్పారు. గత ఏడాది వీటికి రూ.6.50లక్షలు పలుకగా ప్రస్తుతం రూ.60వేల ఆదాయం వచ్చిందని చెప్పారు. ఈకార్యక్రమంలో మార్కాపురం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ పివి సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

ఉలవపాడు, జనవరి 4 : ఉలవపాడు శాఖా గ్రంధాలయానికి కొత్తపట్నంలో గ్రంధపాలకురాలిగా పనిచేస్తున్న కాళహస్తి సంపూర్ణమ్మ 7వేల రూపాయల విలువజేసే సుప్రసిద్ధ రచయితల నవలలను బహూకరించారు. ఆమె గ్రంధాలయ సంస్థలో ఉద్యోగంలో చేరి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తనవంతు సేవా కార్యక్రమం కోసం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఐదు శాఖా గ్రంధాలయాలకు 75 నవలలను బహూకరించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కాళహస్తి సంపూర్ణమ్మ మాట్లాడుతూ గ్రంధాలయాల అభివృద్ధికి తనవంతు పాటుపడాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠకులు ఆమెను ఘనంగా సత్కరించారు. బాపనపల్లి సీతారామమ్మ, బాపనపల్లి లక్ష్మీప్రసన్న, తూనుగుంట హేమలత, బి.రాజ్యలక్ష్మి, డి.అరుణ, బి.రాధ, పద్మ, కామాక్షి, వి.ప్రసాదు, ఎ.రోహిణి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన రాళ్లపాడు ప్రాజెక్టు ఈఈ

లింగసముద్రం, జనవరి 4: రాళ్ళపాడు ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా నియమితులైన పి విజయ్‌గోపాల్ విధుల్లో చేరారు. కడప జిల్లా జమ్ములమడుగులో ఇరిగేషన్‌శాఖలో డీఈగా పనిచేస్తూ పదోన్నతిపై విజయ్ గోపాల్ రాళ్ళపాడు ప్రాజెక్టు ఈఈగా బదిలీపై వచ్చారు.

గూడులేని ప్రతి కుటుంబానికీ ఏడాదిలోగా పక్కాగృహం

8 ఎమ్మెల్యే పోతుల రామారావు

కందుకూరు, జనవరి 4: కందుకూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలో ఎక్కడా స్వంత ఇల్లులేని కుటుంబం లేకుండా రానున్న ఏడాది కాలంలో ప్రతి ఒక్కరికీ పక్కా గృహం మంజూరు చేసి పూర్తి చేయించటం జరుగుతుందని ఎమ్మెల్యే పోతుల రామారావు పేర్కొన్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 9,12 వార్డులలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ పట్టణంలో జి-ప్లస్-3 విధానంలో పక్కాగృహాల సముదాయం నిర్మాణానికి తొలి విడతలో 1437 గృహాలు మంజూరు చేయటం జరిగిందని, దానికి సంబంధించి స్థల కేటాయింపు పూర్తయినందున త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. అదేవిధంగా మిగిలిన వారికి కూడా రెండవ విడత జాబితా సిద్ధం చేసి వారికి కూడా మంజూరు చేసి తక్షణమే నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, గ్రామాలలో సైతం స్వంత ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ పక్కాగృహం మంజూరు చేయించి రానున్న ఏడాదిలోపే పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఫించను , రేషన్ కార్డు మంజూరు చేస్తామని చెప్పారు. కందుకూరులో 2 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి ముమ్మరంగా పనులు జరుగుతున్నాయని, వార్డులలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. టీటీడీ కళ్యాణ మండపం ప్రాంగణంలో గుడి కూడా నిర్మించేలా చూస్తామని 9వ వార్డు ప్రజల విజ్ఞప్తితో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ రోడ్ల నాణ్యతా ప్రమాణాలు సరిగా ఉండటం లేదని ఫిర్యాదు చేయటంతో కలెక్టరు వాడరేవు వినయ్‌చంద్ స్పందించారు. నాణ్యత లోపిస్తే థర్డ్ పార్టీ విచారణ జరిపించి కాంట్రాక్టర్‌ని బ్లాక్‌లిస్టులో పెడతామని హెచ్చరించారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పోతుల



చిన్నారికి బాలామృతం అందజేస్తున్న కలెక్టరు వినయ్‌చంద్



విద్యార్థినులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే పోతుల, కలెక్టర్ వినయ్‌చంద్

మొక్కలు నాటిన కలెక్టరు

పట్టణంలోని 9 వవార్డు పరిధిలో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం నివాసం నుండి ఓవి రోడ్డు ప్రధాన రహదారి వరకు రోడ్డుకి ఇరువైపులా జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు వాడరేవు వినయ్ చంద్, ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీఎమ్మెల్యే దివి శివరాం, కసుకుర్తి ఆదెన్న, కమీషనర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో సిమెంటు రహదారులు, కాలువల నిర్మాణ పనులకు గు రువారం భూమిపూజ చేశారు. 9,10,12 వార్డులలో అభివృద్ధి పనులకు నిర్వహించిన భూమిపూజలో కలెక్టరు వినయ్‌చంద్, ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీఎమ్మెల్యే దివి శివరాం, కసుకుర్తి ఆదెన్న, ఆర్డీఓ జి.మ ల్లిఖార్జునరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, కొడాలి కోటేశ్వరరావు, కమీషనర్ శ్రీనివాసన్, వలేటి రాఘవులు, మహర్షి శ్రీను, కె. వీరారెడ్డి, అశోక్, రాయి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

90 శాతం ప్రజల సంతృప్తే లక్ష్యంగా కృషిచేయాలి

8 అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే

కందుకూరు, జనవరి 4: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా 90 శాతం ప్రజల సంతృప్తి సాధించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గంలోని జన్మభూమి నోడల్ అధికారులు, ప్రత్యేకాధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో ఆర్డీఓ జి.మల్లిఖార్జున అధ్యక్షతన గురువారం రాత్రి స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన మూడు రోజులలో జన్మభూమి గ్రామసభలు జరిగిన తీరు, ప్రజల నుంచి ప్రధానంగా అందుతున్న ఫిర్యాదులు, ప్రజల సంతృప్తి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో అధికారులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇతోధికంగా నిధులు వెచ్చిస్తున్నదని సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని వివరించారు. పేద ప్రజల సంక్షేమం కోసం రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నదని చెప్పారు. ఒకప్పుడు పక్కా గృహానికి 30 వేలు మాత్రమే ఆర్థిక సహాయం అందించే పరిస్థితుల్లోను నియోజకవర్గానికి చేసే కేటాయింపుల్లో చాలా పరిమితి ఉండేదని నేడు లక్షన్నర ఇస్తున్నప్పటికీ అపరిమితంగా మంజూరు చేస్తున్నారని వివరించారు. అదేవిధంగా అర్హులందరికీ పించన్లు, రేషన్ కార్డులు ఇస్తుండటంతో పాటు వైద్యఖర్చులు అవసరమైతే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తక్షణం నిధులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ జి.మల్లిఖార్జునరావు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసన్‌తో పాటు ఐదు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, ప్రత్యేకాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోతుల

11 నుంచి కందుకూరులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

కందుకూరు, జనవరి 4: కందుకూరు జడ్‌పి ఉన్నత పాఠశాలల స్వర్ణోత్సవాలలో భాగంగా ఈనెల 11,12,13 తేదిలలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ కన్వీనర్, మాజీఎమ్మెల్యే దివి శివరాం తెలిపారు. మంత్రి శిద్దా రాఘవరావు, ఎమ్మెల్యే పోతుల రామారావు తదిరులు హాజరవుతారని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు

కందుకూరు, జ నవరి 4 : ప్రజా సమ స్యల పరిష్కారానికే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తోందని కందుకూరు జడ్‌పిటిసి సభ్యుడు కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని మోపాడు, మాచవరం గ్రామాలలో గురువారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభలలో ఎంపిపి గుళ్లా అనూరాధ, ఎంపిడిఓ జి.హనుమంతరావు, తహసిల్దార్ నాగభూషణం, ప్రత్యేకాధికారి రామచంద్రరావు, ఇఓఆర్‌డి అంజలీదేవి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.



మోపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అణచివేతలతో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదు : వర్ల దేవదాస్

కందుకూరు, జనవరి 4: అక్రమంగా అరెస్టులు చేయటం, అణచివేతలతో ఎంఆర్‌పిఎస్ ఉద్యమం ఆగదని, ఎస్‌సి వర్గీకరణ చేసి మాదిగలను తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దగ్గర చేసుకోవాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు వర్ల దేవదాస్ పేర్కొన్నారు. మంద కృష్ణమాదిక ఉపవాస దీక్షకు మద్ధతుగా మండలంలోని పందలపాడులో మూడు రోజులుగా జరుగుతున్న దీక్షా శిబిరాన్ని గురువారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్వరూప్, రవిరాజ్, మరియన్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

కందుకూరు, జనవరి 4: అంజిరెడ్డి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 6నుంచి అంజిరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే టీమ్‌ల వివరాలను 5వ తేది సాయం త్రంలోగా నమోదు చేసుకోవాలని, వివరాలకు 70328 23432, 8008933524 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కందుకూరు , జనవరి 4 : పట్టణంలోని ప్రధాన రహదారులలో పాత విద్యుత్ వైర్లు మార్చి వాటిస్థానంలో ఇన్సులేటెడ్ కండక్టర్ కేబుల్స్ ఏర్పాటు చేస్తున్నందున శుక్రవారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని టౌన్ ఎఇ టి. మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కిలోమీటరుకి 4.5 లక్షల అంచనా వ్యయంతో 18 కిలోమీటర్ల మేర కందుకూరు పట్టణంలో ఇన్సులేటెడ్ కండక్టర్ వైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెవిన్యూ కాలనీ, ప్రకాశం కాలనీ, సిటిఆర్ఐ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నాం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తా మని ప్రజలు ఈ అసౌకర్యాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

సినిమాలు

కందుకూరు

రాజ్	- ఒక్కక్షణం
యువరాజ్	- ప్రాజెక్ట్ జడ్
ప్రశాంతి	- 2కంట్రీస్
కోటేశ్వర	- ఖాకి
రాఘవ స్ర్కీన్-1	- హలో
రాఘవ స్ర్కీన్-2	- ఎంసీఏ

(Dwaraka) https://t.me/telugudailynews

చోడవరంలో చెంబు శవయాత్ర



చోడవరం (కొండపి), జనవరి 4: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం చోడవరం గ్రామంలో అధికారులు చెంబు శవ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన నిషేధమని ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావిపాటి మధుసూదనరావు, సర్పంచ్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పూనూరి కిషోర్ బాబు, కార్యదర్శి కిరణ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం



అవగాహన ర్యాలీ

కొండపి, జనవరి 4: కొండపిలోని దామచర్ల సక్కుబాయమ్మ గురుకుల కళాశాల విద్యార్థినులు గురువారం జన్మభూమిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్, మొక్కల పెంపకం, ఆహారం, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాచెర్ల భాస్కర్, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమి - మాఊరు కార్యక్రమ అవగాహనలో భాగంగా గురువారం కొండపిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గోగినేనివారిపాలెం గ్రామాన్ని సందర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలును తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పట్ల గ్రామస్తులు వంద శాతం సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకుడు బిఎల్ నరిసింహం పాల్గొన్నారు.



సబ్సిడీపై దాణా

సూరారెడ్డిపాలెం(టంగుటూరు) జనవరి 3: సైలజ గడ్డి, దాణా, దాణామృతం సబ్సిడీపై అందజేస్తోందని పశుసంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ వి.రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. గురువారం సూరారెడ్డిపాలెంలో జరుగుతున్న పశువైద్య శిబిరాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీపై అందజేసే దాణాలను కావల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఆయన పశుపోషకులతో మాట్లాడి సేవల గురించి తెలుసుకున్నారు. ప్రతిసారీ పశువులకు వైద్య పరీక్షలు చేయించాలని రైతులకు చెప్పారు. పశువుల వైద్యానికి అందుబాటులో ఉన్న మందులు, ప్రస్తుతం సీజన్‌కు తగ్గట్టు కావలసి మందులను ఆయన అందుబాటులో ఉన్నదీ లేనిదీ డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గొర్రెలు, లేగ దూడలకు నట్టల నివారణ మందులు వేయించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ కసుకుర్తి సుధీర్‌బాబు, జూనియర్ పశువైద్యాధికారి డాక్టర్ టి.రమేష్ బాబు పాల్గొన్నారు.

అ .. అభివృద్ధి ఆ .. ఆదర్శం



ఆదర్శంగా నిలిచిన మర్రిపూడి ప్రాథమిక పాఠశాల



పాఠశాల ఆవరణలో పెంచిన పూలతోట

- **మర్రిపూడి పాఠశాలలో సౌకర్యాలు**
- **చొరవ చూపిన హెచ్‌ఎం**
- **దాతల సాయంతో చకచకా పనులు**

మర్రిపూడి, జనవరి 2: ఒకప్పుడు అది ఒక వీధి బడి. ఎలాంటి సౌకర్యాలకు నోచుకోని చిన్న బడి. అభివృద్ధికి, గ్రామానికి ఆమడ దూరంలో ఉంది. ఉపాధ్యాయులు విధి నిర్వహణలో బాధ్యతయుతంగా పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో అని చెప్పడానికి నేటి రూపుదిద్దుకున్న స్వరూపం అందుకు నిదర్శనం. ఆ అక్షర పూతోటలో విద్యా సుగంధాలు వెదజల్లుతున్నాయి. చదువుల తల్లి కాళ్లకు గజ్జ కట్టి నాట్యమాడుతోంది.

ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.సుబ్బారావు అన్నీ తానై పాఠశాలకు ఓ అక్షర రూపం కల్పించారు. అభివృద్ధికి బాటలు వేశారు. దాతల సహకారంతో నేడు మర్రిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆదర్శ పాఠశాలగా నిలుస్తోంది. పాఠశాల స్థలాన్ని గతంలో కొందరు ఆక్రమించుకున్నారు. దీంతో పాఠశాల అభివృద్ధి కుంటుపడింది. ఈ నేపథ్యంలో పాఠశాల అభివృద్ధిపై హెచ్‌ఎం సుబ్బారావు దృష్టి సారించారు. వెంటనే కార్యరంగంలోనికి దూకారు. ముందుగా రూ.70వేలు సొంత నిధులు వెచ్చించి ప్రహరీగోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామస్తులలో కదలిక తీసుకొచ్చి పాఠశాల అభివృద్ధికి దాతల సహకారాన్ని అర్థించారు. అంతే పనులు చురుగ్గా ప్రారంభమయ్యాయి.

ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి నూతన తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. మండల పరిషత్ అధ్యక్షుడు ఎర్రమోతు సుశీల శ్రీనివాస్ ప్రహరీగోడ నిర్మాణానికి రూ.70వేల నిధులు మంజూరు చేశారు. జడ్పీటీసీ సభ్యుడు తుళ్లూరి నరసింహారావు పాఠశాల ఆవరణకు మెరక తోలించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొంతు హనుమారెడ్డి పాఠశాలలో బోర్‌మోటారు ఏర్పాటుకు సహకరించారు. అసిస్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ విద్యార్థుల నీటి సమస్యను తీర్చేందుకు ట్యాంకు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు, దాతల సహకారంతో సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రతి తరగతి గదిలో పాఠశాలలో పనిచేసే ఒక ఉపాధ్యాయురాలు సీలింగ్ ఫ్యాన్లను బహూకరించారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పాఠశాల ఆవరణలో వివిధ అందమైన పూలచెట్లను నాటించారు. దీంతో పాఠశాల ప్రాంగణం పూలపరిమిళాలతో ఉద్యానవనంలా మారింది. విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధనా అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా సైన్స్‌పై అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. 128 మంది విద్యార్థులు ఉన్న మర్రిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నేడు మండలంలో ఆదర్శ పాఠశాలగా నిలుస్తుంది. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు. అ అంటే అభివృద్ధి, ఆ అంటే ఆదర్శం అన్న రీతిలో పాఠశాలను నిర్వహించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు.

ఆటంకాలు ఎదురైనా ... అభివృద్ధిని వీడలేదు



పాఠశాల అభివృద్ధికి కొందరి గ్రామస్తుల నుంచి మొదట ఆటంకాలు ఎదురయ్యాయి. వారిని సంతృప్తి పర్చి అభివృద్ధిని వేగవంతం చేశాం. దాతల సహకారం అభివృద్ధికి బాటలు వేసింది. పాఠశాల సమయం అయిపోయిన తరువాత కూడా పూల మొక్కలను సంరక్షిస్తూ ఆనందాన్ని పొందుతున్నాం. పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారం మరువలేనిది.

- చిట్టెంశెట్టి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు, మర్రిపూడి

అక్రమాలపై సహించేది లేదు



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న డా.స్వర్ణగీత

మర్రిపూడి, జనవరి 4 : ప్రజాపంపిణీ వ్యవస్థలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే సహించబోమని రాష్ట్ర ఆహార భద్రత సంఘం సభ్యురాలు డాక్టర్ స్వర్ణగీత హెచ్చరించారు. గురువారం మండలంలోని గుండ్లసముద్రం, మర్రిపూడి గ్రామాల్లో చౌకధరల దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. చంద్రన్న కానుక పంపిణీలో అవకతవకలు దావు లేకుండా పంపిణీ చేయాలన్నారు. కానుకలలో భాగంగా ఇచ్చే ఆహార పదార్థాల నాణ్యతను ఆమె పరిశీలించారు. బయోమెట్రిక్‌లో వేళ్ళు పడని వృద్ధులను ఇబ్బంది పెట్టకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఆమె ఆదేశించారు.

ఈ సందర్భంగా చౌకధరల దుకాణాలలో ఉన్న సరుకు నిల్వలను పరిశీలించారు. చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్లు శివరాజ్ లక్ష్మీనారాయణ, బ్రహ్మం, పుడ్ ఇన్స్‌పెక్టర్ భూపతి, టీడీపీ నాయకులు కంచర్ల శ్రీనివాసులు, డీలర్లు, అధికారులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలే లక్ష్యం



మాట్లాడుతున్న ఎర్రమోతు శ్రీనివాసులు

మర్రిపూడి : నిరుపేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే జన్మభూమి-మాఊరు ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు అన్నారు. చిలంకూరులో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామసభల ద్వారా అర్హులు పథకాలను పొందాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధాప్య పించన్లు మంజూరు చేయాలని దరఖాస్తులు అందజేశారు. భూముల ఆన్‌లైన్‌లో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటుందని పలువురు ఫిర్యాదు చేశారు. అంతకముందు రామాయపాలెంలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు చంద్రన్న కానుకలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్ సుబ్బారావు, ఈవోఆర్‌డీ కె రాజశేఖర్, ఏవో మధుబాబు, పంచాయితీ రాజ్ ఏఈ దాసు, ఎపీఓ వెంకట్రావు, ఎపీఎం హనుమంతరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శైలజ, నాయకులు ఎం వెంకటనరసింహం, చెన్నయ్య, ఎన్ఆర్ఐ కాటూరి వెంకట్, తానికొండ రమేష్ పాల్గొన్నారు.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా పోరాటాలు

కనిగిరి, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా అనేక రూపాల్లో పోరాటాలు చేస్తున్నట్టు ఎన్జీవో సంఘ అధ్యక్షులు పీవీ రమణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో సంఘ కార్యాలయంలో రాష్ట్ర పెన్షన్ సాధన సమితి అదేశం మేరకు కనిగిరి పెన్షన్ తాలూకా సమితి స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఉద్యోగులకు పింఛన్ ఇవ్వటం, ప్రభుత్వాలకు తలకుమించిన భారమని, తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వాలు సీపీఎస్ విధానాన్ని తీసుకువచ్చాయన్నారు. సమావేశంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కెపీ మీరావలి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు,ఎస్. శ్రీనివాసరెడ్డి, షేక్ రాజా, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

విద్యార్థుల రక్తదానం

కనిగిరి, జనవరి 4 : డీఎడ్ కళాశాలలో అబ్దుల్ కలాం హ్యాండ్ ట్రస్టు నందు నిర్వహించిన రక్తనమూనా సేకరణలో భాగంగా గురువారం వెంకటరమణ ఆసుపత్రి ఆధ్వర్యంలో డీఎడ్ కళాశాల విద్యార్థులు 10 మంది రక్తదానం చేశారు. రక్త దాన విశిష్టతను, విద్యార్థుల సేవాభావాన్ని డైరెక్టర్ సుభానీ కొనియాడారు. విద్యార్థులు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

దామచర్లను కలిసిన రైతులు

కొండపి, జనవరి 4: మునికి సాగర్ నీరు విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, పలు గ్రామాల రైతులు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను గురువారం రాత్రి కలిసి విజ్ఞప్తి చేశారు. మునికి సాగరు నీటి విడుదల వలన కొండపి, టంగుటూరు, మర్రిపూడి, సంతనూతలపాడు మండలాల్లోని పలు గ్రామాలకు ఉపయోగకరమని వివరించారు. సానుకూలంగా స్పందించిన జనార్దన్ ఇరిగేషన్ ఎస్ఈతో వెంటనే ఫోన్‌లో మాట్లాడారు. త్వరగా నీటి విడుదలకు యత్నిస్తానని ఎమ్మెల్యే జనార్దన్ రైతులకు హామీనిచ్చారు.

ప్రభుత్వ చిత్తశుద్ధితోనే గ్రామాల అభివృద్ధి : స్వామి



విద్యార్థినికి స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఎమ్మెల్యే స్వామి, చోడవరం గ్రామసభలో మాట్లాడుతున్న జేసీ నాగలక్ష్మి, జరుగుమల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

గోగినేనివారిపాలెం (కొండపి) జనవరి 4 : సీఎం చంద్రబాబు సారధ్యంలోని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుండడం వల్లనే మారుమూల గ్రామాల్లో సైతం పెద్ద పట్టణాలకు దీటుగా అభివృద్ధి జరుగుతున్నదని ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామంలో చింతల ఎక్స్‌పోర్ట్స్ అధినేత సోదరుడు, గ్రామసర్పంచ్ చింతల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గోగినేనివారిపాలెంలో కేవలం 28 రోజుల వ్యవధిలో దాదాపు కోటి రూపాయలతో చంద్రన్నబాట కార్యక్రమంలో భాగంగా 2.1 కి.మీ లక్ష్యం కాగా 1.9 కి. మీ సీసీరోడ్లు గ్రామం మొత్తం పూర్తి చేశామన్నారు. గ్రామంలో చంద్రన్న బీమాలో ఒక కుటుంబానికి రూ.2లక్షలు, మరో కుటుంబాలకు రూ.30వేలు బీమా సొమ్ము అందజేశారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో 23 కుటుంబాలకు దాదాపు 8 లక్షల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. శివారు చిన్న గ్రామమైన ముప్పవరం నుంచి గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణానికి దాదాపు 1 కోటీ ఇరవై లక్షల రూపాయలు మంజూరు చేయించానన్నారు. ఇంకా గ్రామానికి అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తానన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామయ్య, ఎంపీపీ దేపూరి రత్తమ్మ, వైస్ ఎంపీపీ రావిపాటి మదుసూదనరావు, కామేపల్లి సర్పంచ్ ఏలూరి రాంబాబు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఉమాదేవి, మండల ప్రత్యేకాధికారి భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో ఎ. ప్రభాకరరావు, తహసీల్దార్ శ్రీశిల్ప, శింగరాయకొండ సీఐ దేవ ప్రభాకర్, ఎస్సై అంబటి చంద్రశేఖర్, గోగినేనివారిపాలెం గ్రామ నాయకులు చింతల వెంకటేశ్వర్లు, చింతల వెంకట్రావు, మాజీ సర్పంచ్ గోగినేని రమణయ్య, బొద్దులూరి మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. సభలో ఎమ్మెల్యే రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

చోడవరంలో : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జేసీ నాగలక్ష్మి అన్నారు. గురువారం గ్రామసర్పంచ్ ఎన్ఎస్వి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం కొత్త రేషన్ కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

గోగినేనివారిపాలేనికి స్వామి వరాలు

గోగినేనివారిపాలేనికి స్వామి వరాల జల్లు కురిపించారు. ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మి నరిసింహస్వామి ఆలయం గ్రామంలో ఉన్నందున గ్రామాన్ని స్వచ్ఛతగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ చింతల సుబ్బారావుకు ఎమ్మెల్యే సూచించారు. గ్రామం మొత్తం సీసీ రోడ్లు పూర్తి చేసేందుకు ప్రస్తుతం మంజూరైన కోటి రూపాయలు కాకుండా మరో 20 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఒకటి రెండు రోజుల్లో కలెక్టర్ నుంచి ప్రొసీడింగ్స్ వస్తాయన్నారు. చెరువులో పూడిక తీతకు 20లక్షల మంజూరు చేస్తానన్నారు. గ్రామం నుంచి కొండపికి కట్టావారిపాలెం మీదుగా సుళువుగా వెళ్లేందుకు పొలాల వారిని ఒప్పిస్తానని ఎమ్యెల్యే హామీ ఇచ్చారు. పొలాల రైతులకు నష్ట పరిహారం మార్కెట్ విలువ ప్రకారం, రోడ్డుకు పొలాలు ఇచ్చే రైతులకు సంతృప్తికరంగా ఉండేవిధంగా నష్టపరిహారం అందజేస్తామని గ్రామ సర్పంచ్ చింతల సుబ్బారావు, గ్రామ నాయకులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కొండపి నుంచి నేరుగా గోగినేనివారిపాలేనికి రోడ్డు అవసరమని, త్వరలో ఏఎంసీ చైర్మన్ రామయ్య చౌదరి, మండల నాయకుల సమక్షంలో రైతులను ఒప్పించి సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ నిచ్చారు. అభివృద్ధి పనులకు ఏప్రిల్‌లో మరో 30 లక్షలు మంజూరు చేయిస్తానని సర్పంచ్‌కి, గ్రామ నాయకులకు ఎమ్మెల్యే హామీనిచ్చారు. కాగా సభకు అనూహ్య స్పందన లభించింది. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. తామంతా ప్రభుత్వానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యేకు హామీనిచ్చారు.

జరుగుమల్లి : తాగు, సాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు 234 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే స్వామి అన్నారు. తుమాడులో జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటు పద్మావతి, నాయకులు కనపర్తి శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు పద్మావతి, సర ్పంచ్ బ్రహ్మయ్య, తోకల వెజ్ఞకటేశ్వర్లు, నిడమనూరి వెంకటప్పయ్య పాల్గొన్నారు. పాలేటిపాడులో సర్పంచ్ ప్రభుదాసు అధ్యక్షతన సభ జరిగింది.

సూరారెడ్డిపాలెం(టంగుటూరు) : జన్మభూమి-మాఊరు కార్యక్రమం మీకోసం ఏర్పాటు చేయబడింది.దీనిని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డిప్యూటీ కలెక్టర్ పి.ఉమాదేవి ప్రజలను కోరారు. జన్మభూమి గ్రామసభలు గురువారం సూరారెడ్డిపాలెం, మల్లవరప్పాడులో జరిగాయి. సూరారెడ్డిపాలెంలో ఉమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు మీరంతా సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. అర్హులై ఉండి కూడా సంక్షేమ పథకాలు అందని వారు ఈ గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకొని పొందాలని సూచించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సాయికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను మీ ముంగిటకు తెచ్చి సమస్యలు పరిష్కరించేందుకు ఇది చక్కటి వేదిక అన్నారు. ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ జన్మభూమి సభలను సమస్యల పరిష్కార దిశగా మార్చుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్‌మౌర్య పాల్గొన్నారు. సర్పంచ్ మొలకలపల్లి రమణమ్మ, వైస్ ఎంపీపీ శైలజ, తహసీల్దార్ ఎం.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో హనుమంతురావు, ఏపీవో రాఘవరావు, ఏపీఎం రాజారావు, ఏఈ కోటిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి ఫౌల్‌రాజు, విజయకుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మల్లవరప్పాడులో సర్పంచ్ శివలక్ష్మి, ఎంపీటీసీ వెంకట్రావు పాల్గొన్నారు

బింగినపల్లి (సింగరాయకొండ రూరల్) : పేద ప్రజల సంక్షేమం కోసమే టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని, సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జడ్పీ వైస్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏఎంసీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పులి వీరప్రసాద్ అన్నారు. బింగినపల్లి పంచాయతీ కార్యాలయంలో జన్మభూమి గ్రామ సభ స ర్పంచ్ వెంకట నాగమాలతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు, పింఛన్లు, మత్స్యశాఖ సబ్సిడీ సైకిళ్లు, వలలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జన్నమ్మ, ఏంపీడీవో ఎస్‌కే జమీవుల్లా, తహసీల్దార్ కామేశ్వరరావు, దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాసులు, పంచాయతీ ఏఈ కె.శ్రీహరి, ఎంఈవో శివన్నారాయణ, వ్యవసాయ శాఖాధికారి శేషారెడ్డి, వెలుగు ఏపీఎం భాగ్యలక్ష్మి, నాయకులు మాలకొండయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం



రోట్లో రుబ్బి కుడితి తయారీ

పెట్లూరు (కొండపి)డిసెంబర్ 25: పశువుల కుడితికి ఇప్పుడంటే అనేక గ్రామాల్లో అన్నంతిని కడిగిన నీరు వాడుతున్నారు. కానీ గతంలో ఉలవలు, సజ్జలు, జొన్నలు రాతి రోళ్లలో రుబ్బి పశువులకు కుడితి తొట్లలో కలిపి తాగించేవారు. అటువంటి సంప్రదాయాన్ని ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో కాలం మారినా పద్ధతులు మారలేదు. పెట్లూరు పరిసర గ్రామాల్లో ఇప్పటికీ వీధుల్లో ఉన్న పెద్ద రాతి రోళ్లలో ఉలవలు, జొన్నలు, సజ్జలు రుబ్బి పశువులకు కుడితిగా పెడుతున్నారు. పెట్లూరు గ్రామంలో సజ్జలు రుబ్బుతూ కన్పించిన రైతు మూలె అంకిడ్డిని 'ఆంధ్రజ్యోతి' పలుకరించగా ఉలవలు ఎద్దులకు ఈ రోళ్ళ లో రుబ్బి కుడితో కలిపి తాగిస్తామని వివరించారు. కుడితిగా పాడి పశువుకు తాగించేందుకు సజ్జలు రుబ్బుతున్నానని, సజ్జలు రుబ్బి కుడితిగా తాపితే పాడిపశువులకు బలంతోపాటు, పాలు ఎ క్కువగా ఇస్తాయని వివరించారు. జొ న్నలు కూడా రుబ్బి తాగిస్తామన్నారు. పాడి పశువులకు, ఎద్దులకు పశు గ్రాసంతోపాటు వీటిని ఇవ్వడం ద్వారా బలిష్టంగా ఉంటాయని, పాల దిగుబ డి ఎక్కువగా ఉంటుందని వివరించా రు. పట్టణ ప్రాంతాల్లో ఎండు, పచ్చిగడ్డితో పశువులకు దాణాను పరిమితం చేస్తుంటే పశువులకు కూడా మనుష ల మాదిరిగా అదనపు ఆహారం ఇవ్వడం రైతులకే చెల్లింది.

రుణమాఫీ కోసం రైతుల ఎదురు చూపులు

జరుగుమల్లి, జనవరి 4 : మండలంలోని రైతాంగం మూడో విడత రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. మూడవ విడత రుణమాఫీ ప్రభుత్వం విడుదల చేసి 2 నెలలు అవుతున్నా నేటికి రైతుల ఖాతాలకు జమఖాలేదు. మండలంలో 3 సిండికేట్ బ్యాంకులు, 2 సహకార సంఘాలు, యూనియన్ బ్యాంకు ఉంది. సహకార సంఘాల పరిధిలోని రైతులకు మాత్రమే రుణమాఫీ అందగా, బ్యాంకుల పరిధిలో ఒక్క రైతులకు రుణమాఫీ అందిన దాఖలాలు లేవు. రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే రైతులు నేరుగా తమ ధృవీకరణ పత్రాలతో బ్యాంకులకు వెళ్లి అప్‌లోడ్ చేయించారు. రైతులు అందజేసిన ధృవీకరణ పత్రాలను అప్‌లోడ్ చేసిన 72 గంటల్లోనే రైతు సాధికార సంస్థ రైతుల ఖాతాలలో జమ చేస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

రైతులు తమ అఫిడవిట్‌లు అందించి 2 నెలలు ముగిసినప్పటికీ నేటికీ వారి ఖాతాల్లోకి నిధులు జమకాలేదు. రైతులు ప్రస్తుతం పంట సీజన్ కావడంతో రుణమాఫీ నిధులు కేటాయిస్తే పనులకు ఉపయోగపడతాయని నిత్యం బ్యాంకుల చుట్టూ రుణమాఫీ కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు. తొలి రెండు సార్లు సక్రమంగా అందించిన ప్రభుత్వం ఈ దఫా జాప్యం చేయడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘాలలో ఎక్కువగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారుసభ్యులుగా ఉండటం ముందుగా వారికి రుణమాఫీ అందటం పార్టీకి పనిచేసిన వారు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయటంతో పాటు మూడవ విడత రుణమాఫీ అసలు వస్తుందా, రాదా అనే ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. రైతులు బ్యాంకుల్లో అందించిన ధృవీకరణ పత్రాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసిఆన్‌లైన్‌లో సాధికార సంస్థకు పంపించామని, బ్యాంకర్లు రైతులకు సమాధానం ఇస్తున్నారు. రైతులు పదే పదే రుణమాఫీ వచ్చిందా అని బ్యాంకు సిబ్బందిని ప్రశ్నిస్తుంటే చెప్పలేక రైతులపై చిర్రుబుర్రు లాడుతున్నారు. రుణమాఫీ నిధులు విడుదల చేస్తే ప్రస్తుతం పంటల ఖర్చులకు ఉపయోగపడతాయని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. పంటకు నీటి తడులు, పురుగు మందులు తాకిడి ఎక్కువగా ఉండటంతో రైతులు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు. మండలంలో సహకార సంఘాలతో పాటు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల్లో రైతులకు మాత్రమే రుణమాఫీ జమకావడంతో మిగిలిన రైతులు ఎదురుచూస్తున్నారు.

ఇప్పటికైనా రైతు సాధికార సంస్థ, ప్రభుత్వం స్పందించి రుణమాఫీ రైతు ఖాతాల్లో జమ చేయాలని కోరుతున్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

కనిగిరి



జన్మ భూమిపై ర్యాలీ

పామూరు, జనవరి 4 : జన్మభూమిపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జీజేసీ ప్రిన్సిపాల్ రంగపుల్లయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



చంద్రన్న బీమాను అందజేస్తున్న మండల టీడీపీ అధ్యక్షుడు కాశిరెడ్డి

మరుగుదొడ్ల బిల్లులు ఏవీ ?

వెలిగండ్ల, జనవరి 4 : వెదళ్ళచెరువు, రాళ్ళపల్లిలో జన్మభూమి గ్రామసభలు గురువారం జరిగాయి. రాళ్ళపల్లి పంచాయతీలో మరుగుదొడ్ల బిల్లుల కోసం గ్రామస్థులు అధికారులను నిలదీశారు. రాళ్ళపల్లిలో విద్యుత్ పంపిణీ అస్తవ్యస్తంగా ఉందని అక్కడివారు ధ్వజమెత్తారు. కరెంట్‌పై కనీసం సమాచారాన్ని విద్యుత్ సిబ్బంది ఇవ్వడం లేదన్నారు. వెదళ్ళచెరువులో మండల టీడీపీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని పేర్కొంటూ స్థానిక ప్రభుత్వ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు చంద్రన్న సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రావతి, గుంటక తిరుపతిరెడ్డి, ఏవో షేక్ జైనులాబ్దిన్, ఎంఈవో దాసు ప్రసాద్, ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు, ఈవోఆర్‌డీ రామ్మోహన్‌రెడ్డి,ముత్తిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా పోరాటం

కనిగిరి, జనవరి 4 : సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా అనేక రూపాల్లో పోరాటాలు చేస్తున్నట్టు ఎన్జీవో సంఘ అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో సంఘ కార్యాలయంలో కనిగిరి పెన్షన్ తాలుకా సమితీ స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించగా, రమణారెడ్డి మాట్లాడారు. ఉద్యోగులకు పింఛన్ ఇవ్వడం, ప్రభుత్వాలకు తలకుమించిన భారమని పేర్కొని సీపీఎస్ విధానాన్ని తీసుకువచ్చాయన్నారు. సమావేశంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కెపీ మీరావలి, ఎన్. రామచంద్రారెడ్డి, దద్దాల శ్రీనివాసు పాల్గొన్నారు.



సమావేశమైన ఎన్జీవో సంఘ నేతలు

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస - మిడిల్ క్లాస్ అబ్బాయి
సుదర్శన్ - 2 కంట్రీస్

నాణ్యత లోపం-రైతుకు శాపం!

డీజీపేట చెరువు పనుల్లో లోపాలు : పట్టించుకోని అధికారులు



నాణ్యత లోపించిన చెరువుకట్ట రివిట్‌మెంట్ పని

కనిగిరి, జనవరి 4 : చెరువుల నిర్మాణాల్లో నాణ్యత లోపించింది. దీంతో ఆయకట్టు సాగు నానాటికి తీసికట్టుగా మారుతోంది. పదికాలాల పాటు పంట భూములకు నీరందించడానికి దోహదపడాల్సిన చెరువు కట్టలు తెగిపోతుండడంతో రైతులకు పాలు పోవడం లేదు. సీయస్‌పురం మండలం డీజీపేట చెరువు నిర్మాణానికి రూ. 49లక్షలు కేటాయించారు. పనులు తూతూమంత్రంగా సాగాయి. గత ఏడాది వర్షాలకు నీరు నిలవడమే గగనమైంది. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చెరువుకట్ట నిర్మాణాలు మొక్కు బడిగా సాగాయని తెలుస్తోంది.డీజీపేట చెరువు కట్ట చుట్టూ కొత్తగా రివిట్‌మెంట్ నిర్మించేందుకు ప్రభుత్వం గత ఏడాది రూ. 49లక్షలు కేటాయించింది. పనులు నాసిరకంగా, మొక్కుబడిగా సాగడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. కట్ట వెడల్పు సరిగ్గా లేదనే విమర్శలు చెలరేగుతున్నాయి. గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని రైతులు ఆక్షేపిస్తున్నారు. రివిట్‌మెంట్ రాళ్ళలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్నారు.

చెరువును రూ.49లక్షలతో అధునికీకరించినా చెరువులో నీటి కొరత నెలకొంది. చెరువుకు గుంతలు ఏర్పడడంతో వర్షపునీరు ఇంకిపోతుందని రైతులు చెబుతున్నారు.



నాసిరకంగా తూము నిర్మాణం



నీరులేని డీజీపేట చెరువు

పరిశుభ్రతకు ప్రాధాన్యం

పామూరు, జనవరి 4 : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతలను ప్రతి ఒక్కరు పాటించాలని ప్రిన్సిపాల్ ఆదిత్య విద్యాసంస్థ అధినేతలు సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై గురువారం ర్యాలీ నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాద్యత అని వాటి కోసం ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబందనలను పాటించి ఆరోగ్యకరమైన సమాజం కోసం కృషి చేయాలన్నారు. పట్టణంలో విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ అధినేతలు ఎం. నర్సరాజు, మాలకొండయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల ర్యాలీ



మాట్లాడుతున్న జాతీయ రైతు సంఘం నాయకులు రావుల వెంకయ్య

సైకిల్ ఎక్కనున్న బైరెడ్డి!

శీలంవారిపల్లెలో కనిగిరి ఎమ్మెల్యే బాబురావుతో చర్చలు



బైరెడ్డితో చర్చిస్తున్న ఎమ్మెల్యే కదిరి తదితరులు

సీఎస్‌పురం(పామూరు), జనవరి 4 : పామూరు సింగిల్ విండో అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి సైకిల్ ఎక్కడానికి సిద్ధమవుతున్నారు. తన సన్నిహితుడైన ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌తో ఉన్న అనుంబంధం కారణంగా ఆయన ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. శీలంవారిపల్లిలోని ఎమ్మెల్యే కదిరి బాబూరావు నివాసంలో గురువారం ఆయన్ని బైరెడ్డి గౌరవప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో తాను, జయరామిరెడ్డి 25 ఏళ్లపాటు దేశం పార్టీ కీలక సభ్యులుగా వ్యవహరించి పార్టీ అభివృద్ధికి కృషి చేశామని చెప్పారు. తిరిగి టీడీపీ పార్టీలోకి ఆయన రావాలని ఆహ్వానించారు. అందుకు బైరెడ్డి స్పందిస్తూ సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని కొనియాడారు. త్వరలో తన అనుచర వర్గంతో చర్చించి తన భవిష్యత్ రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఆయన చెప్పారు. ఈ భేటీలో ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, కావిటి సుబ్బయ్య,నాయకులు దేవరపు మాల్యాద్రి, గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం

పామూరు, జనవరి 4 : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తి పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని జాతీయ రైతు సంఘం నాయకులు రావుల వెంకయ్య సలహా ఇచ్చారు. స్థానిక మణిహర్ష ఫంక్షన్ హాల్‌లో సీపీఐ మహాసభల రెండవ రోజు సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ దోపిడీ వర్గాల ప్రయోజనాలను కాపాడడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధ్యేయంగా పనిచేస్తున్నాయని దుయ్యబట్టారు. స్థానిక సమస్యలన్ను నాయకులు, కార్యకర్తలు గుర్తించి వారి పరిష్కారం కోసం అందోళన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కె. అరుణ, సహాయకార్యదర్శి ఎంఎల్ నారాయణ, నియోజకవర్గ కార్యదర్శి వై. రవీంద్రబాబు,మండలశాఖ కార్యదర్శులు ఎస్‌డి యాసిన్, నీరుకట్టు నాయబ్‌రసూల్, ఆరుమండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

8 నుంచి సీపీఎం మహా సభలు

కనిగిరి, జనవరి 4 : సీపీఎం జిల్లా మహాసభలు 8,9,10 తేదీల్లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు సీపీఎం జిల్లా కార్యదర్శి పునాటి అంజనేయులు తెలిపారు. స్థానిక సుందరయ్యభవనంలో గురువారం పీసీ కేశవరావు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ ఈనెల 8న మూడువేల మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు రాష్ట్ర, కేంద్రకమిటీ నాయకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సుబ్బారావు పాల్గొంటారన్నారు. కనిగిరి ప్రాంత అభివృద్ధిపై చర్చ జరుగుతుందని, పీసీపల్లి మండలాన్ని వెలిగొండ ప్రాజెక్టులో చేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు హనీఫ్, పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు, రాయళ్ళ మాలకొండయ్య, ఉసా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంఎన్‌ఎం విద్యార్థుల ర్యాలీ

కనిగిరి, జనవరి 4 : కనిగిరి పట్టణంలో ఐదో విడత జన్మభూమి గ్రామసభలు సందర్భంగా స్థానిక ఎంఎన్‌ఎం కళాశాల విద్యార్థులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎన్‌ఎం కళాశాల కరస్పాండెంట్ వై. సుబ్బారావు, ప్రిన్సిపాల్ శ్రీరాములు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలందరూ సమైక్యంగా నిర్వహించాలని సూచించారు. జన్మభూమి గ్రామసభల్లో సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. పేదలకు పలు పథకాలు అందజేస్తారని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు అరుణోధర్,మాదవరావు,కోదండరెడ్డి,అంజిరెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

పీసీపల్లిలో విద్యార్థుల ర్యాలీ



పీసీపల్లి, జనవరి 4 : వ్యక్తిగత మరుగుదొడ్ల ప్రయోజనం అవగాహన కల్పించడానికి స్థానిక విద్యార్థులు గురువారం పీసీపల్లిలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ప్ల కార్డులు చేతబట్టి కళాశాల నుంచి ర్యాలీతో వచ్చిన విద్యార్థులు బ్యాంకు సెంటర్‌లో మానవహారాన్ని నిర్వహించారు.ప్రిన్సిపాల్ సుబ్బారావు, శివశంకర్ పాల్గొన్నారు.

'నిమ్జ్'కు భూ సేకరణ

జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే కదిరి బాబూరావు



శిలాఫలకాన్నిఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు

పామూరు, జనవరి 4 : నిమ్జ్ ఏర్పాటుకు 16వేల ఎకరాల భూసేకరణ చేసినట్టు ఎమ్మెల్యే కదిరి బాబూరావు చెప్పారు. బలిజ పాలెం, కోడిగుంపలలో గురువారం జన్మ భూమి గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిగ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. అనంతరం కోడిగుంపలలో సీసీ రోడ్లకు శ్రీకారం చుట్టారు. జన్మభూమి ప్రత్యేక అధికారి రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. బలిజపాలెంలో 36 ఎన్టీఆర్ గృహాలు, శ్మశాన వాటికకు ప్రహారీ గోడ, సీసీ రోడ్లకు రూ. 30లక్షలు కావాలని, మోడల్ హౌసింగ్ కింద సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ మహంకాళి మాలకొండయ్య ఎమ్మెల్యేను కోరారు. కోడిగుంపలలో విద్యుత్ సమస్య పరిష్కరించాలని, పాసుపుస్తకాలు మ్యూటేషన్, పాఠశాలకు అదనపు తరగతిగదులు, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో సంప్రదించి శుక్రవారం నుంచి పామూరుకు బస్సు సౌకర్యం ప్రారంభించాలని డీఎంకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, జన్మభూమి కమిటీ సభ్యుడు దేవరపు మాల్యాద్రి, తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నాగభూషణం, హౌసింగ్ డీఈ బాలకృష్ణ, సీడీపీవో లక్ష్మీ ప్రసన్న పాల్గొనారు.

నేడు ఎమ్మెల్యే కదిరి రాక

వెలిగండ్ల, జనవరి 4 : మొగుళ్ళూరు గ్రామంలో శుక్రవారం జరగనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే కదిరి బాబూరావు రానున్నారని మండల టీడీపీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి తెలిపారు. లబ్ధిదారులు, పింఛన్‌దారులు, నాయకులు, కార్యకర్తలు జన్మభూమికి హాజరు కావాలని కోరారు. పలు సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న సర్పంచ్ డీవీ

పామూరు, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈపోటీల్లో ప్రథమ స్థాయిలో నిలిలిచిన విజేతలకు పామూరులో 11వ తేదిన జరిగే జన్మభూమిలో బహుమతులు అందజేయటం జరుగుతుందని సర్పంచ్ డీవీ మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి స్థల పరిశీలన



స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు తదితరులు

పామూరు, జనవరి 4 : టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతినాయుడు విగ్రహాల ఏర్పాటుకు స్థానిక జాతీయ రహదారి జంక్షన్‌లో ఉన్న స్థలాన్ని ఎమ్మెల్యే కదిరి బాబూరావు, ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌లు గురువారం పరిశీలించారు. ఫిబ్రవరి 12న జరిగే తిరుపతినాయుడు తొలి వర్ధంతి నాటికి, ఎన్టీఆర్, ఈటీఎన్‌ల విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఇరిగినేని కుటుంబ సభ్యులు, ఏఎంసీ చైర్మన్ దారపనేని చేసిన విజ్ఞప్తి మేరకు స్థల పరిశీలన చేశారు. ఇరిగినేని సంస్మరణ సభలో ఎమ్మెల్యే కదిరి విగ్రహం ఏర్పాటు హామీ ఇచ్చిన విషయం తెలిసింది. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, సర్పంచ్ డీవీ మనోహర్, సింగిల్ విండో అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య,బీజేపీ జిల్లా కార్యదర్శి కేవీ రమణయ్య,నాయకులు దేవరపు మాల్యాద్రి, గుర్రం వెంకటేశ్వర్లు, ఎన్. నరసింహారావు తదితరులున్నారు.



క్రికెట్ విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే కదిరి

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

పామూరు, జనవరి 4 విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉజ్వల భవిష్యత్తు సాధించాలని ఎమ్మెల్యే కదిరి బాబూరావు సూచించారు. కదిరి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న ప్రకాశం, నెల్లూరు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ప్రథమస్థాయిలో నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే కదిరి బాబూరావు రూ. 25,116లు అందజేయగా, ద్వితీయ జట్టుకు పట్టణ టీడీపీ నాయకుడు గుత్తి మాధవ రూ. 15,116లు, తృతీయ జట్టుకు రుసుం ఖాజామస్తాన్ రూ. 10,116లు అందజేశారు. క్రీడాకారులకు వైస్‌ఎంపీపీ పువ్వాడి రాంబాబు షీల్డ్ అందజేయగా, మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌కు ఉపసర్పంచ్ గుంటుపల్లి శ్రీనివాసులు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బీవీ బోజయ్యాచారి, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు,సర్పంచ్ డీవీ మనోహర్, కోఅప్షన్ ఖాజారహంతుల్లా, ఎంపీటీసీ సభ్యుడు యూ. హరిబాబు, సూపర్‌చైర్మన్ ఏ. ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్ ఎన్. సాంబయ్య, ఎం.గంగరాజు, ఆర్‌ఆర్ రఫీ, పులి నాయబా తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర సాధనకు సమష్టి కృషి

జన్మభూమి పరిశీలకులు రాములు

పీసీపల్లి, జనవరి 4 : స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని జన్మభూమి నియోజకవర్గ పరిశీలకులు వీ. రాములు సూచించారు. నేరేడుపల్లి, మురుగమ్మి లో గురువారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి సాధించాలంటే మరుగుదొడ్లు నిర్మించాలని సూచించారు. అర్హులం దరికీ సంక్షేమపథకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు తదితర వాటిని పలువురు అర్జీలు అందజేశారు. జన్మభూమి ద్వారా సమస్యలన్నింటినీ పరిష్క రిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జడ్పీసీఈవో కైలాష్ గిరీశ్వర్, ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఎంపీడీవో, తహసీల్దార్ డీ. సురేష్‌బాబు, షేక్ మౌలాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



చైర్మన్‌ను నిలదీస్తున్న ప్రజలు

చైర్మన్‌కు చుక్కెదురు

కనిగిరి టౌన్, జనవరి 4 : పరిష్కారం లేని జన్మభూమి ఎందుకని ఒకటో వార్డు ప్రజలు ప్రశ్నించారు. వార్డులో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో నగర పంచాయతీ చైర్మన్ షేక్ చినమస్తాన్‌ను, అధికారులు పాల్గొనగా, ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా నీటి సరఫరా కాలేదని ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించుకోరని ప్రశ్నించారు. ఓట్లు అడగడానికి ఎలా వస్తారో చూస్తామని ప్రజా ప్రతినిధులను ప్రజలు హెచ్చరించారు. దీనికి స్పందించిన కేవీ పద్మావతి వెంటనే చంద్రమోహన్‌ను అనే వ్యక్తిని పిలిపించగా, ఆయనకు, ప్రజలకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇందిరా కాలనీలోని పంచాయతీ బోరు మూసివేసినా పట్టించుకోరేమని చెర్మన్‌ను నిలదీశారు. సమావేశంలో వైస్‌చైర్మన్ చిరంజీవి, కో ఆప్షన్ పీర్లమస్తాన్‌వలి, కౌన్సిలర్ దిల్‌షాద్‌బేగం, రహీం, టీపీవో శాంతి, మేనేజర్ ప్రసాద్ పాల్గొన్నారు. గ్రాసభలో 77 రేషన్‌కార్డులను పంపిణీ చేసిన గ్రామసభ నిర్వాహకులు 210 అర్జీలను స్వీకరించారు.

ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చండి



మాట్లాడుతున్న రాములు

కనిగిరి టౌన్, జనవరి 4 : ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని బీసీ వెల్ఫేర్ కమిషనర్ జీ. రాములు సూచించారు. బల్లిపల్లిలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. అర్జీలు పరిష్కారం కాకపోతే ప్రజలు నిలదీస్తారన్న విషయాన్ని అధికారులు గుర్తించాలని సూచించారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు ప్రజా సహకారం ఎంతో అవసరమన్నారు. జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. బలహీన వర్గాలకు వడ్డీలేని రుణాలను అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పీ. కోదండరామయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు భేరి పుల్లారెడ్డి, ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

పర్చూరు

నేటి జన్మభూమి సభకు మంత్రి పరిటాల సునీత రాక

వీరన్నపాలెం(పర్చూరు): జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పర్చూరు మండలం వీరన్నపాలెం గ్రామంలో నిర్వహించే గ్రామసభకు మంత్రి పరిటాల సునీత, శాసన సభ్యుడు ఏలూరి సాంబశివరావు హాజరవుతారని టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ జమాలుద్దీన్, గ్రామ సర్పంచ్ మక్కెన శేఖర్‌బాబు గురువారం ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీటీపీ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

తాగునీటి కోసం రూ.200 కోట్లతో ప్రతిపాదనలు

- ఎమ్మెల్యే ఏలూరి
- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష

మార్టూరు, జనవరి 4: నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటిని అందించే ఉద్దేశ్యంతో సుమారు రూ.200 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలి పారు. మార్టూరు మండలం ఇసుకదర్శిలోని ఏలూరి క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే ఏలూరి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో తాగునీటిని సరఫరా చేసేందుకు అందుకు సంబంధించి నిధులు మంజూరుపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో మంత్రి లోకేష్ ఆదేశాలకు అనుగుణంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రభాకర్, మిగిలిన అన్ని మండలాల ఏఈలతో సమావేశం నిర్వహించారు. 6 మండలాలకు సుమారుగా రూ.200 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ ప్రతి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పాదనలు మంత్రి లోకేష్‌కు పంపించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలి పారు. ఈ కార్యక్రమంలో మార్టూరు ఏఈ రసూల్, శివయ్య, వంశీకృష్ణ రెడ్డి, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో

నేడు ఇంకొల్లులో ముగ్గుల పోటీలు

ఇంకొల్లు, జనవరి 4: ఇంకొల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో సంయుక్తంగా టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు శుక్రవారం ఉదయం 8.30 గంటలకు జరుగుతాయని నిర్వాహకులు గురువారం పేర్కొన్నారు. చుట్టుప్రక్కల మండలాల్లోని ఆసక్తి గల మహిళలు అందరూ పాల్గొనాలని వారు కోరారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తామన్నారు. ప్రథమ బ హుమతిగా ఫ్రిజ్, ద్వితీయ బహుమతిగా ఎల్‌ఈడీ టీవీ, తృతీయ బహుమతిగా గ్రైండర్‌ను, అలాగే కన్సోలేషన్ బహుమతులతోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ గృహోపకరణాలు బహుమతులుగా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8247067774, 9985702870 సెల్‌నంబర్లలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

పర్చూరు, జనవరి 4: సీపీఎం 12వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ కన్వీనర్ జి.ప్రతాప్‌కుమార్ కోరారు. గురువారం పర్చూరు బొమ్మల సెంటర్‌లో మహాసభల ప్రచారం నిమిత్తం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.ప్రభుదాసు, బి.శంకరరావు, చిన్నదాసు, బి.ఉదయభాస్కరరావు, యాహోను, వెంకటేశ్వర్లు, మత్తె డేవిడ్, కె.శ్రీనివాసరావు. రోశయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం


సుబ్బారావును పరామర్శిస్తున్న దగ్గుబాటి

దగ్గుబాటి పరామర్శ

ఇంకొల్లు, జనవరి 4: ఇంకొల్లు మాజీ సర్పంచ్ దివంగత బండ్ల శ్రీమన్నారాయణ సతీమణి బండ్ల పుష్పావతి మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరావు గురువారం పరామర్శించారు. ఆయన కుమారుడు బండ్ల సుబ్బారావుకు సానుభూతి తెలిపారు. మాజీ సర్పంచ్ బోడావుల శ్యాంసుందర్, కరి రామయ్య,నార్నె వెంకటేశ్వర్లు, రావి పేరయ్య, వి.ధనుంజయరాజు, రాంబాబు, హనుమంతరావు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

స్కూలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


సామగ్రి అందజేస్తున్న సభ్యులు

ఇంకొల్లు, జనవరి 4: ప్రభుత్వ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోటరీక్లబ్ అధ్యక్షుడు షేక్ మస్తాన్ బాబా అన్నారు. ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో రోటరీ ఆధ్వర్యంలో సుమారు రూ.9లక్షలతో నిర్మించిన అధునాత టాయిలెట్స్ పరిశుభ్రతకు ఏడాది పాటు అవసరమైన పెనాయిల్, కలరా ఉండలను హెచ్ఎం పట్టాభిదానయ్యకు అందజేశారు. సభ్యులు రాఘవరాజు, హనుమంతరావు,జెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జన్మభూమి సభల్లో సమస్యల పరిష్కారం

- తహసీల్దార్ శ్రీనివాసరావు

నాగులపాలెం(పర్చూరు), జనవరి 4: : ప్రజా సమస్యలు పరిష్కారానికి జన్మభూమి -మాఊరు కార్యక్రమం చక్కని వేదికని తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పర్చూరు మండలం నాగులపాలెంలో సర్పంచ్ కొల్లా గంగా భవానీ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించేలా శంబుశవయాత్రను నిర్వహించారు. అనంతరం అధికారులు సీఎం సందేశం చదివి వినిపించారు. కారక్రమంలో ఎంఈవో దామా నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ కిషోర్‌కుమార్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ షేక్.ఖాదర్‌వలి, ఈవోఆర్డీ శ్రీలక్ష్మి, ఉపసర్పంచ్ కొల్లా సురేష్‌బాబు, మాజీ జీడ్పీటీసీ కొల్లా సుభాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక సాంఘికసంక్షేమ బాలికల పాఠశాలలోని విద్యార్థులతో ప్రిన్సిపాల్ సీహెచ్.శివలీల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. మండలంలోని ఉప్పుటూరులో ఏపీటీడబ్ల్యూఆర్‌ఎస్ పాఠశాల విద్యార్థులతో ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో శంభుశవయాత్ర ర్యాలీ ఏర్పాటు చేశారు. అలాగే నూతలపాడు గ్రామంలో కాపూరి సుమలత అధ్యతన జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా నియోజవర్గ లైజన్ అధికారి ఆనంద్ మాట్లాడారు. బహిరంగ మల విసర్జను అరికట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శంబుశవయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీలాదేవి, డీటీ జె.ప్రభాకరరావు, పీఆర్ జేఈ శివన్నారాయణ, ఆర్ఐ నాగార్జున, ఏపీఎం కె.రామకృష్ణ, సీడీపీవో పి.విజయగౌరి తదితరులు పాల్గొన్నారు. అలాగే పర్చూరులోని ఇందిరాకాలనీ, చెంచుల కాలనీల్లో బహిరంగ మల విస్జనను నిర్మూలించే విధంగా శంభుశవయాత్రలను నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొసనా సత్యన్నారాయణ, శానిటరీ అధికారి రామబ్రహ్మం, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


నాగులపాలెంలో మాట్లాడుతున్న ఎంఈవో నాగేశ్వరరావు



నూతలపాడులో శంభుశవయాత్ర నిర్వహిస్తున్న అధికారులు

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

మార్టూరు(యద్దనపూడి) : ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని మార్టూరు జడ్పీటీసీ శివరాత్రి ఈశ్వరమ్మ అన్నారు. గురువారం జొన్నతాళిలో తహసీల్దార్ మధుసూదనరావు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జొన్నతాళిలో 40మందికి పింఛన్లు, 46 రేషన్‌కార్డులు, 30మందికి ఎన్టీఆర్ ఇళ్లు మంజూరైనట్లు తహసీల్దార్ తెలిపారు. బహిరంగ మలవిసర్జన నివారించాలని కోరుతూ శంభుశవయాత్ర ర్యాలీ నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీడీవో శ్రీరామచంద్రమూర్తి, ఏవో వెంకటకృష్ణ, సర్పంచ్ బ్రహ్మం, శివరాత్రి శ్రీను, వెంకటరావు, తొండెపు ఆదినారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు. బొబ్బేపల్లిలో ఎంపీడీవో శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి సభలో రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇళ్లు మంజూరు చేశారు. కోలలపూడిలో హైస్కూల్ హెచ్ఎం హనుమంతరావు ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి అహ్మద్ పాల్గొన్నారు.

యనమదల గ్రామంలో..

యద్దనపూడి : యద్దనపూడి మండలం యనమదల గ్రామంలో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభ సర్పంచ్ గీతాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. జడ్పీటీసీ ఇంటూరి సౌజన్య మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంబాబు, ఎంపీపీ దేవమ్మ, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో రాంబాబు, ఇంటూరి మురళి, రాయపాటి సీతయ్య తదితరులు పాల్గొన్నారు. గన్నవరం గ్రామంలో సర్పంచ్ వీరమ్మ ఆధ్వర్యంలో, పూనూరులో సర్పంచ్ బోయపాటి సాంబయ్య ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో నల్లపనేని రంగయ్యచౌదరి పాల్గొని రేషన్‌కార్డులు, పెన్షన్లు పంపిణీ చేశారు.

చినగంజాం మండలంలో..

చినగంజాం: చినగంజా మండలం గొనసపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బత్తులకళ్యాణి అధ్యక్షతన గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి గణేష్, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప మాట్లాడారు. సంతరావూరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్‌వీ.సుబ్బారావు ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఉపకార వేతనాలు పంపిణీ, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, రంగేలి, మ్యూజికల్‌ఛైర్స్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మల, ఇన్‌చార్జి ఈవోఆర్డీ రాజ్యలక్ష్మి, ఏఈలు రామచంద్రుడు, దుర్గారమేష్, వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వర్లు, ఏపీఎం కామేశ్వరి, ఏపీవో సంతోషం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సులోచనారాణి, గ్రామకార్యదర్శి అంజయ్య, దేవాదాయశాఖ మేనేజర్ శ్రీనివాసరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు పొద వీరయ్య, యార్లగడ్డ లక్ష్మి, సత్యనారాయణ, కత్తి లాజరు, కడవకుదురు ఎంపీటీసీ పాలపర్తి దాసు తదితరులు పాల్గొన్నారు. మున్నంవారిపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

ఇంకొల్లు మండలంలో..

గంగవరం(ఇంకొల్లు) : ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలో గురువారం జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి షేక్ అబ్దుల్‌సత్తార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. పశువైద్యులను నియమించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీకుమారి, ఎంపీడీవో స్వరూపారాణి, ఎంఈవో జయరాజ్, జడ్పీటీసీ సభ్యుడు గుంజి వెంకట్రావు, కరి కమలేశ్వరరావు, ఏవో కిరణ్‌కుమార్, ఏపీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


గంగవరంలో మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీకుమారి


గొనసపూడిలో బహుమతులు అందిస్తున్న కళ్యాణి

(Dwaraka) https://t.me/telugudailynews

సంతనూతలపాడు



సాయి మందిరానికి ఫ్యాన్‌ల బహూకరణ

చీమకుర్తి, జనవరి 4 : పట్టణంలోని రచ్చమిట్ట వద్ద ఉన్న షిర్డీ సాయిబాబా మందిరానికి గురువారం ఓ భక్తుడు 10 సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు వీటిని ఆలయ ధర్మకర్త మారం వెంకటసుబ్బారెడ్డికి అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు దాతకు ధన్యవాదాలు తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్షిప్తం

ఘనంగా ధనుర్మాస పూజలు

నాగులుప్పలపాడు , జనవరి 4 : ఉప్పుగుండూరు శ్రీవేణుగోపాలస్వామి ఆళ్వారు రాజుల ఆలయంలో గురువారం ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు దివి శ్రీధర్‌బాబు స్వామి వార్లకు విశేష పూజలు చేశారు. ఉభయ దాతలుగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కొంజేటి వెంకట సురేష్ బాబు దంపతులు భక్తులకు తీర్ధ ప్రసాదాలతో పాటు , పూలమొక్కలను అందజేశారు.

పాఠశాలకు ఫ్యాన్ల బహూకరణ

స్థానిక మండల పరిషత్ పాఠశాల (సత్రంబడి) కి కొంజేటి వెంకటసురేష్ బాబు రెండు సీలింగ్ ఫ్యాన్లను బహూకరించారు. దీంతో పాటు మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోగినేని నాగేశ్వరరావు, వాసవీక్లబ్ అధ్యక్షుడు కోడూరి ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీతో గృహ రుణాలు

మద్దిపాడు, జనవరి 4 : అతి తక్కువ వడ్డీతోనే గృహ నిర్మాణాలకు రుణం అందజేస్తున్నట్లు ఏపీజీబీ మేనేజర్ షేక్ సలీమ్ అన్నారు. గురువారం ఆయన ఏడుగుండ్లపాడులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. బ్యాంకు పరిధిలో రైతులకు అధిక రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఖాతాదారులకు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు కార్యక్రమంలో ఫీల్డు ఆఫీసర్ వంశీకృష్ణ, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

రోగాల బారిన కోవివారిపాలెం

మద్దిపాడు, జనవరి 4 : మండలంలోని కోవివారిపాలెం చెరువును క్లోరినేషన్ చేయకపోవడంతో నీరు కలుషితం అయ్యింది. ఆ నీటినే వాడుకోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. చెరువును శుభ్రం చేయాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణివల్ల నీరు పాచి పట్టింది. ఇప్పటికైనా స్పందించి పాచిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీలతో ఆరోగ్యకర సమాజం

మద్దిపాడు, జనవరి 4 : అంగన్‌వాడీలతోనే అరోగ్య కరమైన సమాజం ఏర్పడుతుందని సీడీపీవో సి.హెచ్.భారతి అన్నారు. గురువారం మద్దిపాడులో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ర్యాలీ

మద్దిపాడు, జనవరి 4 : స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా పారిశుధ్యం పై గురువారం మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులుర్యాలీ నిర్వహించారు.

సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

జన్మభూమి సభలో ఎమ్మెల్సీ కరణం

నాగులుప్పలపాడు అభివృద్ధికి పెద్ద పీట వేస్తాం - బి.ఎన్.

నాగులుప్పలపాడు , జనవరి 4 : తెలుగుదేశం హయాంలోనే సంక్షేమం, అభివృద్ధితో ముందుకెళుతున్నామని , అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి వాటిని ప్రజలకు చేరువ చేయాలని ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. గురువారం నాగులుప్పలపాడులో జరిగిన జన్మ భూమి సభలో ఆయన మాట్లాడారు. మండలంలో 17 వేల మంది రైతులకు 63 కోట్ల రుణ మాఫీ జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని కోరారు. టీడీపీ ఇన్‌చార్జి బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ నాగులుప్పలపాడు అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. అర్హులైన వారందరికి ఎన్టీఆర్ గృహాల నిర్మాణాలు, పింఛన్లు, రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. పొగాకు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ళ వెంకటశేషయ్య పలు సమస్యలను సభ దృష్టికి తేగా ఆ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్‌హామీ ఇచ్చారు. రెవెన్యూ సమస్యలపై కార్యాలయం చుట్టూ తిరిగినా పరిష్కారం కావడంలేదని పలువురు రైతులు ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి దృష్టికి తెచ్చారు. రైతులను తిప్పించుకోకుండా సత్వరమే పరిష్కరించేలా సంబంధిత తహసీల్దార్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రత్యేకాధికారి సూచించారు. అనంతరం చంద్రన్న సరుకులు, రేషన్‌కార్డులు లబ్ధిదారులకు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి , ప్రత్యేకాధికారులు కె.శ్రీనివాసరావు, ఎం.లక్ష్మీదుర్గ, తహసీల్దార్ జి.సుజాత, సొసైటీ అధ్యక్షుడు మారెళ్ళ శాంత, సర్పంచ్ మారెళ్ళ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సభ నుంచి వెళ్లిపోయిన దంపతులు

జన్మభూమి సభ నుంచి సర్పంచ్ మారెళ్ళ రాజ్యలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు మారెళ్ళ శాంత అర్ధాంతరంగా వెళ్లిపోయారు. గ్రామంలో పింఛన్లు , రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు సర్పంచ్‌కు తెలియకుండా జరుగుతున్నాయని సర్పంచ్ భర్త మారెళ్ల శాంత మాట్లాడుతుండగా నియోజకవర్గ ప్రత్యేకాధికారి కె.శ్రీనివాసరావు కలుగజేసుకొని ఆసమస్యలు ఇప్పుడెందకని ప్రశ్నించారు. దీంతో వారు సభనుంచి వెళ్లిపోయారు. ఓబనపాలెం శ్మశాన సమస్యపై గ్రామస్థులు సభను అడ్డుకోగా ప్రత్యేకాధికారి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే చవటపాలెంలో ఎంపీపీ అధ్యక్షతన జన్మభూమి సభ జరిగింది.

మద్దిపాడులో..

మద్దిపాడు, జనవరి 4 : అన్నివర్గాల సంక్షేమమే జన్మభూమి - మాఊరు లక్ష్యమని ఎంపీడీవో సి.హెచ్. కృష్ణ అన్నారు. గురువారం గార్లపాడు, అన్నంగిలో జన్మభూమి - మాఊరు సభల్లో మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరూ వినియోగించుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రావిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. గార్లపాడులో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఎల్. లక్ష్మీనారాయణ రేషన్‌కార్డులు అందజేశారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి

అర్హులందరికి సంక్షేమ పథకాలు

సంతనూతలపాడు , జనవరి 4 : అర్హులందరికి సంక్షేవ ుపథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా రుద్రవరంలో సర్పంచ్ కె.విజయమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. రుద్రవరంలో పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేసి గృహలు నిర్మిస్తున్నామని అన్నారు. ఎండ్లూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాదాల అనిత, జడ్‌పీటీసీ సభ్యులు తన్నీరు శ్రీనివాసరావు, తహసీల్దార్ నీలకంఠేశ్వరరావు, సర్పంచ్ బి.సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు గుర్రం కృష్ణ పాల్గొన్నారు.

ఊరూరా స్వచ్ఛాంధ్ర ర్యాలీలు



బండ్లమూడిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న డీఈవో సుబ్బారావు

చీమకుర్తి, జనవరి 4 : ఐదోవిడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా ఊరూర ఓడీఎఫ్ ర్యాలీలు నిర్వహించారు. పట్టణంలో 5,6 వార్డుల్లో, మండల పరిధిలోని బండ్లమూడి, గోనుగుంట గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. బండ్లమూడి జడ్పీహైస్కూలులో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో డీఈవో సుబ్బారావు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర కోసం ఉపాధ్యాయులు ,విద్యార్థులు కృషి చేయాలని కోరారు. ఇన్‌చార్జి ఎంపీడీవో కుసుమకుమారి, ఎంఈఓ కిషోర్‌బాబు, సర్పంచ్ శేషారెడ్డి, ఏపీవో నాగేశ్వరరావు , అధికారులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ పరిధిలో

స్వచ్ఛ ,పరిశుభ్రతపై పట్టణవాసులకు అవగాహన కల్పించేందుకు పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఛైర్మన్ కౌత్రపు రాఘవరావు, వైస్‌ఛైర్మన్ కందిమళ్ళ గంగాధరరావు, కమిషనర్ బి.శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆటలపోటీలు

జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ మోటార్ల పంపిణీ

చీమకుర్తి, జనవరి 4 : వ్యవసాయ బోర్లకు పాతమోటార్ల స్థానంలో ప్రభుత్వం ఉచితంగా అధునాతన సాంకేతికతతో కూడిన నూతన మోటార్లను అందజేసే కార్యక్రమానికి గురువారం చీమకుర్తిలో శ్రీకారంచుట్టారు. ఈఈఎస్ఎల్ ఐదు స్టార్ల మోటారు వల్ల 30 శాతం విద్యుత్ ఆదా కావడం, చోరీకి గురికాకుండా జీపీఎస్ వ్యవస్థ , ఇంటివద్ద నుంచే రైతులు మోటార్లను ఆన్, ఆఫ్‌చేసే సౌకర్యం ఉండడం విశేషం. తొలుత రైతులు రావిపాటి సుబ్బారావు, గోగినేని వెంకటేశ్వర్లుకు వీటిని విద్యుత్ డి.ఇ. కట్టా వెంకటేశ్వర్లు గురువారం పంపిణీ చేశారు. అందజేశారు. కాంట్రాక్టర్ గాలి సుబ్రమణ్యం, చౌదరి, ఏఈలు దాసరి వెంకటేశ్వర్లు, మురళి పాల్గొన్నారు.



రైతులకు విద్యుత్ మోటార్లు అందజేస్తున్న దృశ్యం

బ్రెయిన్‌స్ట్రోక్‌తో సీనియర్ ఆసిస్టెంట్ మృతి

నాగులుప్పలపాడు , జనవరి 4 : నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయ సీనియర్ ఆసిస్టెంట్ కోసూరి హరి కృష్ణ (53) గురువారం తెల్లవారు జామున బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందారు. గత నెల 26 నుంచి ఆయన గుంటూరు లలితా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం డిస్‌చార్జి అయి స్వగ్రామమైన సంతమాగులూరుకు చేరారు. తెల్లవారు జామున స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆయన మృతికి ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, ఎంపీడీవో కవితా చౌదరి , మండల పరిషత్ కార్యాలయసిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎమ్మార్పీఎస్ దీక్ష

నాగులుప్పలపాడు , జనవరి 3 : ఉప్పుగుండూరులో ఎమ్మార్పీఎస్ ఉపవాస దీక్షలు గురువారం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లోనే పెట్టాలని డిమాండ్ చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీక్షలో జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మూరి గరటయ్య, కొలకలూరి విజయకుమార్, గంగవరపు ఆశోక్, కొలకలూరి రమేష్, రాము, శ్యాము, మండల అధ్యక్షులు మల్లెల ప్రసాదు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుతో యువత కీలకం

మద్దిపాడు, జనవరి 4 : కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వ నమోదులో యువత కీలకమని ఆ పార్టీ జిల్లా నాయకులు నట్టె సబ్బారావు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. యువత రాజకీయల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.

మద్దిరాలపాడులో చంద్రన్న సరుకుల పంపిణీ

నాగులుప్పలపాడు , జనవరి 4 : మద్దిరాలపాడులో గురువారం చంద్రన్న సంక్రాతి కానుకలను కార్డుదారులకు జడ్పీటీసీ సభ్యురాలు షేక్ ఇమాంబీ, మండల టీడీపీ అధ్యక్షుడు షేక్ ఖాజా వలి పంపిణీ చేశారు.

23న స్కీం వర్కర్ల సమ్మెను విజయవంతం చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4 : కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న వర్కర్లు ఈనెల 23వ తేదీన చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశానికి సిహెచ్. మజుందార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.. కార్యక్రమంలో జి. శ్రీనివాసులు, కాలం సుబ్బారావు, దామా శ్రీనివాసులు, వందనం, సిహెచ్. రంగయ్య, మహేష్, జి.వి. రాగయ్య, అంగన్‌వాడీ నాయకులు ఈ. అన్నపూర్ణ, చిరంజీవి పాల్గొన్నారు.

సంక్షిప్తం

సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఒంగోలు క్రైం, జనవరి 3 : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ ఎన్‌ఫోర్సుమెంట్ 2013 ప్రకారం సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని తాలూకా ఎస్సై దాసరి రాజారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైన్‌షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు, షాపింగ్‌మాల్స్, పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాల ప్రవేశద్వారం, పార్కింగ్ ప్రదేశం, బయటకు వెళ్లే ద్వారాలు కవర్ అయ్యే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ కెమేరాలు నెలరోజులపాటు డేటా స్టోరేజి సామర్థ్యం ఉండేవిధంగా చూసుకోవాలని వివరించారు. కెమేరాలు ఏర్పాటు చేయకపోతే చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉందని తెలిపారు.

నిర్మలాసింగ్ సేవలు స్ఫూర్తిదాయకం

ఒంగోలు విద్య, జనవరి 4 : ఏబీఎం జూనియర్ కళాశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు దివంగత నిర్మలాసింగ్ సేవలు స్ఫూర్తిదాయకమని ఏపీ క్రైస్తవ మైనార్టీ కార్పొరేషన్ ఈడీ సిరాజుల్లా కొనియాడారు. నిర్మాలాసింగ్ ద్వితీయ వర్ధంతి గురువారం ఒంగోలులో నిర్వహించారు. సభకు తెలుగుబాప్టిస్టు చర్చిస్ మాజీ ప్రధాన కార్యదర్శి జె.ఏసురత్నం అధ్యక్షత వహించారు. సిరాజుల్లా మాట్లాడుతూ నిర్మలాసింగ్ ఆధ్యాత్మిక సేవతోపాటు సామాజిక సేవ కూడా చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లాండ్ నుంచి వచ్చిన క్రిస్సి, శారా, సునోద్‌కుమార్, జి.రవికుమార్, జి.జగజ్జీవన్, టి.ఎస్.ఎస్.సింగ్ పాల్గొన్నారు.

కృష్ణమాదిగ అరెస్టు దారుణం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4 : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి టి.ఆనంద్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులపై ఒత్తిడి తెచ్చేందుకు ఉపవాస దీక్ష చేయడానికి సిద్ధమైన మందకృష్ణను అక్రమంగా అరెస్టు చేయడం దారుణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు టి. కృపారావు, పి. శ్రీను, టి. వర్మ, పి. వినోద్, జే. శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4 : రోడ్డు భద్రతా బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు జి. శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 2014 నుంచి ఎంవీ యాక్టును అనేక సవరణలు చేశారని, ఇంకా కార్మికులకు నష్టదాయకమైన నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బిల్లు శుక్రవారం పార్లమెంట్‌కు వస్తుంటడంతో ఈ ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ఒంగోలు క్రైం, జనవరి 3 : ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి ట్రాఫిక్ డీఎస్పీ వేణుగోపాల్ కోరారు. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు. అదేవిధంగా పైలెట్ డ్రైవర్‌ను వినియోగించరాదని గట్టిగా చెప్పారు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, అలా లేనివారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రులు ఆటోలు నడిపే వారికి విధిగా గుర్తింపు కార్డులతో పాటు డ్రైవింగ్ లైసెన్సు ఉండాలన్నారు. పార్కింగ్ స్థలాల్లోనే ఆటోలను నిలిపాలని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారి రంగనాథ్, పలువురు ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ట్రాఫిక్ డీఎస్పీ వేణుగోపాల్

మహారాష్ట్రలో దళిత సందర్శకులపై దాడి హేయం

కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన దళిత సంఘాల నేతలు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4 : భీమా కోరేగావ్ సందర్శనకు వెళ్లిన దళితులపై కాషాయమూకలు దాడి చేయడం దారుణంగా ఉందని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్ పేర్కొన్నారు. దళితులు, అంబేద్కర్ వాదులు కారేగావ్ వెళ్లగా అక్కడ దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం రాత్రి ఒంగోలులో దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ రాజులైన పీష్వాల 28వేల మంది సైన్యాన్ని అస్పృశ్యులైన 800 మంది మహార్‌సైన్యం ఓడించిన నేపథ్యంలో బ్రిటీష్ పాలకులు కోరేగావ్ వద్ద యుద్ధంలో అమరులైన 21 మంది మహార్‌ల జ్ఞాపకార్థం స్థూపం ఏర్పాటు చేశారని తెలిపారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ అస్పృశ్యులు, అవమానాలు ఎదుర్కొన్న మహార్‌లు యుద్ధ నిపుణులు, యోధులు అని కొనియాడారు. దళితుల పోరాటాలు, త్యాగాల చరిత్రను బ్రాహ్మణ చరిత్రకారులతో పాటు, కమ్యూనిస్టులూ వెలుగులోకి రాకుండా అడ్డుకున్నందునే అస్పృశ్యవాదుల భీకర పోరాటం భావితరాలకు తెలియలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోటికలపూడి జయరాం, దళిత సంఘాల నాయకులు దారా అంజయ్య, దేవరపల్లి రమణయ్య, పిన్నిక దేవ ప్రసాద్, ఏ. శ్రీను, కొండమూరి ప్రకాష్, రోజ్‌మెర్సి, గల్లా శాంతకుమారి, అక్కమ్మ, దొడ్డా శ్రీను, దుడ్డు విజయసుందర్, బుజ్జి, స్వర్ణలత పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ దళిత సంఘాల నేతలు

పొగాకు విరమించుకుంటే పదిలక్షలు ఇవ్వాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4 : పొగాకు పంట సాగు నుంచి స్వచ్ఛందంగా వైదొలిగే రైతులకు రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి సురేష్‌ప్రభును కలిసి విజ్ఞప్తి చేశారు. పొగాకు పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇప్పటికే అప్పులు ఊబిలో కూరకుపోయారని, కొంత మంది రైతులు కూడా అత్మహత్య చేసుకున్నారని వివరించారు. పొగాకు పంట ఆలస్యం కావడం వల్ల రైతులు సుమారు రూ. 300 కోట్ల మేర నష్టపోయారని, అందువల్ల ఆరుతడి పంటలు సాగు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని కేంద్రమంత్రిని కోరారు. పొగాకు క్యూరింగ్‌కు అవసరమైన వివిధ రకాల పరికరాలను 25నుంచి 50శాతం రాయితీతో అందించే వారని, వాటిని నిలిపివేశారని, దానిని పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆయాఅంశాలపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు.

చేనేతల సమస్యలను పరిష్కరించాలి

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీ వైవీ కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర టెక్స్‌టైల్స్, సమాచార శాఖ మంత్రి స్మృతి ఇరానిని కలిసి విజ్ఞప్తి చేశారు. నూలుడిపో ఏర్పాటు చేసి చేనేతలకు రాయితీతో నూలును అందించే విధంగా చూడాలని, చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా కింద ఈఎస్‌ఐ హాస్పటల్ గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా చూడాలని కోరారు. జిల్లాలో 110 కిలో మీటర్ల తీర ప్రాంతం ఉందని, రెడియో సిగ్నల్స్‌ను మెరుగుపర్చే విధంగా చూడాలని కేంద్రమంత్రిని కోరారు.



విద్యుత్ ఓసీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు కలెక్టరేట్ జనవరి 4 : విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా విద్యుత్ ఎస్‌ఈ ఎన్.వి.ఎస్. సుబ్బరాజు ఆవిష్కరించారు. ఎస్‌ఈ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వినయ్‌కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి టి.వి.ఎస్.శర్మ, అద్దంకి డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే. హజీజ్, జి. సురేష్, ఎం.సుధాకర్, మార్కాపురం డివిజన్ అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి జనార్ధన్, ఒంగోలు అధ్యక్షుడు ఎన్. రాఘవరెడ్డి, కార్యదర్శి కె. కోటయ్య ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయం రాజ్యాధికారం

అంబేద్కర్ ఆశయం, చంద్రన్న సంక్షేమ పథకాలు కాదని, దళిత బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యమని జూపూడి ప్రభాకర్ తెలుసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 26నుంచి ఏప్రిల్ 20 వరకు జూపూడి ప్రభాకర్ తలపెట్టిన దళితవాడల పర్యటన నినాదాన్ని అంబేద్కర్ ఆశయం, చంద్రన్న అచరణగా కాకుండా తెలుగుదేశం పార్టీ ఆశయం- చంద్రన్న అచరణగా మార్పు చేసుకోవాలని సూచించారు. అంబేద్కర్ కళలు సాకారం చేయాలంటే ఆయన వాదంతో నడుస్తున్న పార్టీల్లో పనిచేసి దళిత బహుజున రాజ్యాధికార వైపు ప్రయానించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు

ఒంగోలు నియోజకవర్గ ప్రత్యేక అధికారి అన్నపూర్ణ

ఒంగోలు నగరం, జనవరి 4 : సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాన్ని చూపించేందుకే ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి అన్నపూర్ణ చెప్పారు. మండలంలోని పాదర్తి, రంగాయపాలేల్లో గురువారం జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో ఆమె ప్రసంగించారు. పేదలకు రేషన్ కార్డులు, అర్హులకు పింఛన్లు, ఐసీడీఎస్ పథకం ద్వారా అందించే పథకాలను అ ర్హులకు అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పూరిల్లు కనిపించకుండా అందరికీ పక్కా గృహాలు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొత్తపట్నం మండలంలో ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. ఈ సభల్లో తహసీల్దార్ సుబ్బారావు, ఈవోఆర్‌డీ అజిత, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. పాదర్తి, రంగాయపాలెం గ్రామ సభల్లో కొత్తగా రేషన్ కార్డులు అందజేశారు. పింఛన్లు, చంద్రన్న స్కాలర్‌షిప్పులను పంపిణీ చేశారు.

రాజ్యాధికారంతోనే అత్మగౌరవం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4 : దళిత బహుజనులకు రాజ్యాధికారం ద్వారానే నిజమైన ఆత్మగౌరవం లభిస్తుందని ఐఎల్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి సుందరం పేర్కొన్నారు. స్థానిక మంగమూరు రోడ్డులోని గురువారం ఈనెల 31న అంబేద్కర్ భవన్‌లో జరగనున్న దళిత బహుజన రాజకీయ ఐకయవేదిక జిల్లా సదస్సు పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హిందూ మతతత్వ విధానాన్ని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే దళితులపై నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయని, దీనిని అడ్డుకోవాలంటే దళిత బహుజనుల రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, సిహెచ్. నారాయణ, కె. వరప్రసాద్, బాబు బ్రహ్మాజిపాల్గొన్నారు.

సినిమా గైడ్

థియేటర్	సినిమా
సత్యం	హలో
రత్నమహల్	జూమాంజి/3డీ, ఒక్క క్షణం
గోపి పిక్చర్‌ప్యాలెస్	ఎం.సి.ఎ.
సాయిసరోజ్	టు కంట్రీస్
శ్రీతులసీరాం	ప్రొజెక్ట్ జడ్
జయరాం	గరుడవేగ
గోరంట్ల సినిమాస్ స్క్రీన్సలలో	ఒక్కక్షణం, అమేజాన్ అడ్వంచర్3డీ, జూమాంజి/3డీ, ఇన్సిడర్

(Dwaraka) https://t.me/telugudailynews

నేడు జన్మభూమి గ్రామ సభలు

డివిజన్	సభ వేదిక
16	బాలాజి నగర్, అప్పర్‌ప్రైమరీ స్కూలు
17	పెళ్లూరు, కమ్యూనిటీ హాలు
18	చెరువుకొమ్ముపాలెం, పాతపంచాయతీ ఆఫీస్‌వద్ద
19	హౌసింగ్ బోర్డు కాలనీ పార్కు
45	సెయింట్ జేవియర్స్ స్కూలు, కర్నూలు రోడ్

ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గ్రామసభ జరుగుతుంది.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- జన్మభూమి సభలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 4 : ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే జన్మభూమి లక్ష్యమని శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ తెలిపారు. గురువారం నగరంలోని మరాఠి పాలెం, డీఆర్ఆర్ఎం స్కూలు, రామనగర్ కార్పొరేషన్ స్కూలులో ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన దామచర్ల ప్రభుత్వ ప్రగతిని వివరించారు. పార్టీలకతీతంగా పారదర్శకంగా పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతోందని చెప్పారు. అనంతరం ఆ ప్రాంతంలో జరుగుతున్న పైపులైను మరమ్మతులను పరిశీలించారు. ఏబీఎం కళాశాల, కబాడీపాలెం, మరాఠి పాలెం, డీఆర్ఆర్ఎం స్కూలు, రామనగర్ మునిసిపల్ స్కూలులో జన్మభూమి కార్యక్రమం జరగ్గా, ఆయా సభలకు మునిసిపల్ కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ అధ్యక్షత వహించి, జన్మభూమి గ్రామ సభల నిర్వహణ తీరు వివరించారు. కార్యక్రమంలో హౌసింగ్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

రామ్‌నగర్ మునిసిపల్ స్కూలులో..

రామ్‌నగర్ మునిసిపల్ స్కూలులో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ 15వ డివిజన్‌లో మొత్తం జి+2 గృహాలకు 408 దరఖాస్తులు రాగా, మొదటి విడతలో 41 మందికి ఇల్లు నిర్మాణం మంజూరు చేసినట్లు తెలిపారు. 9వ్యక్తిగత మరుగదొడ్లు, 1686 మొక్కలు నాటామన్నారు. వాటితోపాటు డివిజన్ పరిధిలో 262 ఎల్ఈడీ వీధి లైట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పట్టణ పేద మహిళలకు పొదుపు సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేశామని, కాగా 5వ విడత జన్మభూమిలో కొత్తగా 61 పెన్షన్లు, 37రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. రూ. 12లక్షల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్‌ఫేర్, వైద్య శిబిరాలను దామచర్ల పరిశీలించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం చేశారు.


గర్భిణులకు సీమంతంలో ఎమ్మెల్యే దామచర్ల

డీఆర్ఆర్ఎం స్కూలులో

14వ డివిజన్ పరిధిలో 24 మందికి జి+2 గృహాలు, 333 ఎల్ఈడీ వీధి దీపాలు, 1225 మొక్కలు నాటామన్నారు. విద్యుత్ సమస్య లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. డివిజన్‌లో రూ. 113 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టినట్లు వివరించారు. ఇంకా రూ. 15లక్షల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. రేషన్ కార్డులు, పెన్షన్లు ఎమ్మెల్యే అందజేశారు

మరాఠి పాలెంలో..

12వ డివిజన్ పరిధిలోని మరాఠా పాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడారు. డివిజన్ పరిధిలో ఎన్టీఆర్ గృహ కల్ప కింద ఇల్లు నిర్మాణాలకు మంజూరు చేయడంతోపాటు, 150 మందికి జి+3 గృహాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో 1406 మొక్కలు, ఇప్పటికే మతాలకు అతీతంగా క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా అందజేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు డివిజన్ పరిధిలో రూ. 50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఇంకా రూ. 115 లక్షలతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు.

ఉప్పుసత్యాగ్రహ శిబిరాన్ని అభివృద్ధి పరచాలి

ఒంగోలు రూరల్, జనవరి 4 : ఉప్పుసత్యాగ్రహ శిబిరం రోడ్డు అభివృద్ధికి నిదులు మంజూరు చేయించాలని దేవరంపాడు గ్రామస్థులు కోరారు. మండలంలోని దేవరంపాడు, పాతపాడు గ్రామాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవరంపాడు గ్రామసర్పంచ్ చుంచు దశరధరామయ్య మాట్లాడుతూ గుండ్లకమ్మ రిజర్వాయర్‌నుంచి కుడికాలువ ఆయకట్టు చివరి భూములకు నీరు విడుదల చేయించాలని, ఉలిచి చెక్ డ్యామ్ ఎత్తుపెంచాలని కోరారు. ఎంపీడీవో ఎ.బాల చెన్నయ్య, మండల ప్రత్యేకాధికారి రవికుమార్‌లు నూతనంగా వచ్చిన రేషన్‌కార్డులు 4, 10 మందికి నూతన పెన్షన్లు మంజూరు పత్రాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. దేవరంపాడు గ్రామంలో చెంబుకు స్వస్థిపలికాలని చెంచు శవయాత్రకార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పాతపాడు గ్రామస్థులు గ్రామపరిధిలోని భూములకు ఆన్‌లైన్ పట్టాలు ఇప్పించాలని కోరారు. లబ్ధిదారులకు అనుమతి పత్రాలను తహసీల్దార్ కె.చిరంజీవి పంపిణీ చేశారు. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, పరుగుపందెం లు పెట్టి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏఈ శివప్రసాద్, ఏవో పి.వేణుగోపాల్, వైద్యులు భూపాల్ రెడ్డి, పేరయ్య, షేక్ మనీషా, విద్యుత్ శాఖ ఏఈలు శివప్రసాదు, నరసింహారావు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల్ని ప్రోత్సహించాలి

ఒంగోలు విద్య, జనవరి 4 : విభిన్న ప్రతిభావంతుల్లో ప్రతిభకు కోదవ లేదని వారి సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని పలువురు పేర్కొన్నారు. లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని స్థానిక గద్దలగుంటలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్వశిక్షా అభియన్ సహిత విద్య జిల్లా సమన్వయకర్త సుధామాధురి మాట్లాడుతూ సర్వశిక్షా అభియాన్ ద్వారా దివ్యాంగులైన పిల్లలకు అనేక రకాల కార్యక్రమాలను భవిత, నాన్‌భవిత కేంద్రాల ద్వారా ఇస్తున్నామని తెలిపారు. సహిత విద్య జిల్లా సహాయ సమన్వయ కర్త ఆర్.జగన్నాధరరావు, ఫిజియోథెరపిస్టు పి.యువరాణి, సహిత విద్యాబోధకులు మాలిక్ మోహిద్దీన్, నాగేంద్రం పాల్గొన్నారు.

హెచ్‌సీఎం విద్యార్థుల జన్మభూమి ర్యాలీ

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 4 : జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా హెచ్‌సీఎం కళాశాల ఆధ్వర్యంలో మూడో రోజు ర్యాలీ నిర్వహించారు. గురువారం విద్యార్థులు స్వచ్ఛాంధ్రలో భాగంగా ఓడీఎఫ్ గురించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తేళ్ల డేవిడ్ రాజు వివరించారు. కార్యక్రమంలో సమన్వయ కర్త పి. రాజ్యలక్ష్మి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్విస్ బాలికల వసతిగృహంలో ఉచిత యోగా శిక్షణ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4 : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలోని బాలికల వసతిగృహంలో గురువారం ఉచిత యోగా శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు క్విస్ వసతిగృహాల సముదాయాల డైరెక్టర్స్ డాక్టర్ సీవీ సుబ్బారావు, బి.లింగారావులు తెలిపారు. పతాంజలి యోగా, క్విస్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పతాంజలి యోగా భారత్ స్వభియాన్ అధ్యక్షుడు జి. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యం, చక్కని ఆలోచనా శక్తి కలిగి సరైన నిర్ణయాధికారం కలిగి ఉంటుందన్నారు. తద్వారా వారు ఉత్సాహంగా పనిచేయగలరని చెప్పారు. ఈ సందర్భంగా క్విస్ విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి, క్విస్ విద్యా సంస్థల అధ్యక్షుడు నాగేశ్వరరావులు మాట్లాడుతూ నేటి తరంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే చదవుతో పాటు చక్కని ఆరోగ్యం కూడా ఉండాలని సూచించారు.


మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

తేనెపట్టు.. పట్టరా ఓ పట్టు

ఒంగోలులో ఓ అపార్ట్‌మెంట్‌లోని పిట్ట గోడకు కొండ తేనెతెట్టు పట్టింది. వాటిని పట్టేందుకు ఎవరూ సాహసించలేదు. ఆ తేనెపట్టులను పట్టే ప్రత్యేక యువకులను పిలిపించి పట్టించారు. ఓ డబ్బాకు తేనె వచ్చింది.


కొండ తేనెతెట్టైనా చిటికెలో పట్టేస్తా


కొండఈగలైతే ఓలెక్కా.. దులిపేస్తా..


కమ్మని తేనె ఓ పట్టుపట్టండి

-ఒంగోలు ఫొటోగ్రాఫర్



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

పొగాకు సాగు విరమించుకునే రైతులకు

రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలి

కేంద్రమంత్రిని కోరిన ఎంపీ వైవీ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 4: పొగాకు పంట సాగు నుంచి స్వచ్ఛందంగా వైదొలిగే రైతులకు రూ.10 లక్షలు నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కేంద్ర వాణిజ్యశాఖా మంత్రి సురేష్ ప్రభును కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. పొగాకు సాగు చేస్తున్న ప్రతి రైతు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికే పొగాకు రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోయారని కొంత మంది రైతులు అత్మహత్య కూడా చేసుకున్నారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. పొగాకు పంట ఆలస్యం కావడం వల్ల రైతులు సుమారు రూ.300 కోట్ల మేర నష్టపోయినట్లు తెలిపారు. అందువల్ల ఆరుతడి పంటలు సాగు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని కేంద్రమంత్రిని కోరారు. పొగాకు క్యూరింగ్‌కు అవసరమైన వివిధ రకాల పరికరాలను 25నుంచి 50శాతం రాయితీతో అందించే వారని, వాటిని నిలిపివేశారని, దానిని పునరుద్ధరించి రైతులను అదుకోవాలని కోరారు. ఆయా అంశాలపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

చేనేతల సమస్యలను పరిష్కరించాలి

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీ వైవీ కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర టెక్స్‌టైల్స్, సమాచార శాఖ మంత్రి స్మృతి ఇరానీని కలిసి విజ్ఞప్తి చేశారు. నూలుడిపో ఏర్పాటు చేసి చేనేతలకు రాయితీతో నూలును అందించే విధంగా చూడాలన్నారు. చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా కింద ఈఎస్ఐ హాస్పటల్ గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా చూడాలని కోరారు. జిల్లాలో 110 కిలో మీటర్ల తీర ప్రాంతం ఉందని, రెడియో సిగ్నల్స్‌ను మెరుగుపర్చే విధంగా చూడాలని కేంద్రమంత్రిని కోరారు.

రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన

- పదేళ్లుగా పోరాటం చేస్తున్న మదర్ థెరిసా కాలనీ వాసులు
- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందించిన ఆర్డీవో కిషోర్ కుమార్



మదర్‌థెరిస్సా కాలనీకి వెళ్ళే రోడ్డు స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డీవో

కంభం, జనవరి 4: కంభంలోని మదర్ థెరిస్సా కాలనీకి వెళ్లే రోడ్డు నిర్మాణాకి అవసరమైన స్థలాన్ని మార్కాపురం ఆర్డీవో పెంచల కిషోర్‌కుమార్ పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ వెనుక పదేళ్ల క్రితం 182 మంది ఎస్సీ లబ్ధిదారులకు పక్కా గృహాలు మంజూరు చేశారు. అయితే అక్కడ గృహాలు నిర్మించేందుకు అవసరమైన నీటి సౌకర్యం, విద్యుత్, రోడ్ సౌకర్యం లేకపోవడంతో వారిలో కేవలం 48 మంది ఇళ్లను అసంపూర్తిగా నిర్మించుకొని వదిలివేశారు. ఐదు కుటుంబాల వారు మాత్రం గృహాలు నిర్మించుకొని అక్కడే ఎలాంటి సౌకర్యాలు లేకున్నా బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. రోడ్డు నిర్మించాలని గత పదేళ్లుగా వారు పోరాటం చేస్తున్నారు. కాగా గత వారం ఆంధ్రజ్యోతి మినీలో మదర్ థెరిసా కాలనీ వాసుల కష్టాల గురించి ప్రత్యేక కథ నం రావడంతో స్పందించిన ఆర్డీవో పెంచల కిషోర్‌కుమార్ గురువారం సాయంత్రం సర్వేయర్ సిలార్‌ఖాన్, డీటీ జితేంద్ర, వీఆర్వో రమణలతో గోడౌన్ పక్కన రోడ్డు స్థలాన్ని పరిశీలించారు.

బాలోత్సవానికి చైనీయుడి చేయూత

- భారతీయ సంస్కృతిపై మక్కువతో భాగస్వామ్యం
- నాలుగేళ్లుగా జంగ్‌షావోమింగ్‌కు చీమకుర్తితో అనుబంధం

చీమకుర్తి, జనవరి 4: రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించే బాలోత్సవాలకు చైనా వాసి జంగ్‌షావోమింగ్ అనే గ్రానైట్ వ్యాపారి చేయూత అందించడానికి ముందుకు వచ్చారు. గ్రానైట్ వ్యాపారిగా కొంత కాలంగా చీమకుర్తితో అనుబంధమున్న ఈయన భారతీయ సాంప్రదాయాల పట్ల ఆకర్షితులై ఈ కార్యక్రమంలో భాగస్వాములైనట్లు జంగ్‌షావోమింగ్ తెలిపారు. బారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు ఉట్టిపడేలా, నేటి తరం బాలలకు వాటి మాధుర్యాన్ని చవిచూపటానికి గత నాలుగేళ్లుగా చీమకుర్తిలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బాలోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఈనెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్నారు. కాగా గత రెండు సంవత్సరాల నుంచి బాలోత్సవంలో ప్రదర్శనలు, శాస్త్రీయ, సాంప్రదాయ, జానపద, దేశభక్తి గీతాలు, చిన్నారుల నృత్యాలు స్థానికులకే కాక చైనాకు చెందిన గ్రానైట్ వ్యాపారిని కూడా అబ్బురపరిచాయి. జేటీ స్టోన్స్ కంపెనీ అధినేత, చైనాకు చెందిన గ్రానైట్ వ్యాపారి జంగ్ షావోమింగ్‌కు గత కొన్నేళ్ళుగా చీమకుర్తితో అనుబంధముంది. గెలాక్సీ గ్రానైట్ బ్లాకులను కొనుగోలు చేయటానికి చైనా నుంచి చీమకుర్తికి రాకపోకలు సాగిస్తుంటారు. ఘనంగా నిర్వహిస్తున్న బాలోత్సవాన్ని గత రెండేళ్ళుగా ప్రత్యక్షంగా తిలకించిన జంగ్‌షావోమింగ్ ఈ ఏడాది నిర్వహించే బోలోత్సవంలో తాను భాగస్వామిని అవుతానని రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపకుడు చెరుకూరి రఘుకిరణ్‌ను సంప్రదించారు. రూ.1.5 లక్షల నగదు ఆందజేయడంతో పాటు బాలోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో హుషారుగా పాల్గొంటున్నారు. విద్యార్థులతో ముచ్చటించటం, వారి ప్రతిభా పాటవాలను ప్రత్యక్షంగా తిలకిస్తూ మరిసిపోవటం విశేషం. వ్యాపార పనుల్లో నిత్యం బిజీగా ఉండే జంగ్ షోవోమింగ్ బాలోత్సవానికి ఆర్థికంగా చేయుత ఇవ్వడంతో పాటు నిర్వహణలో కూడా భాగస్వామి కావడం పట్ల రోటరీక్లబ్ అధ్యక్షుడు శిద్దా సరేష్, కార్యదర్శి ముప్పూరి చలమయ్య, ఇతర ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. జంగ్ ఆంధ్రజ్యోతి తో మాట్లాడుతూ భారతీయ, సాంస్కృతి, సాంప్రదాయాలు, చిన్నారులు ఉత్సహం తనను ఆకట్టుకున్నాయని, ఇలాంటి ఉదాత్త కార్యక్రమంలో భాగస్వాములు కావటం ఎంతో సంతృప్తిని కల్గిస్తుందన్నారు. చైనాలోని తన మిత్రులకు బాలోత్సవ వీడియోను చూపించటం జరిగిందన్నారు. కాగా ఈనెల 7న బాలికలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



క్లబ్ సభ్యులతో జంగ్‌షావోమింగ్

'పేస్' విద్యార్థికి సిక్స్‌సిగ్మా సర్టిఫికెట్ ప్రదానం

ఒంగోలు విద్య, జనవరి 4: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగానికి చెందిన గుర్రం వెంకట సాయి పవన్ లక్ష్మణ్‌కుమార్ అనే విద్యార్థికి ప్రముఖ పరిశోధనా సంస్థ కేపీఎంజీ నిర్వహించిన కార్యక్రమంలో సిక్స్‌సిగ్మా గ్రీన్‌బెల్టు సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ గత నంబరు 30 నుంచి డిసెంబర్ 3 వరకు దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు, కంపెనీల నుంచి వచ్చిన విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో ప్రతిభా పాటవాలు చూపిన పేస్ కళాశాల విద్యార్థికి గుర్తింపు సర్టిఫికెట్ రావడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగ సాధనకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని శ్రీదర్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసన్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో సుమారు 50 మంది విద్యార్థులు వివిధ కోర్సులను ఆభ్యసించేందుకు కళాశాల యాజమాన్యం ప్రోత్సహించిందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈసీఈ విభాగాదిపతి కె.సందీప్ మాట్లాడుతూ మిగిలిన విద్యార్థులు కూడా లక్ష్మణ్‌ను ఆదర్శంగా తీసుకొని తమ ప్రతిభ చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఇంజనీరింగ్ విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థిని ఆభినందించారు.

గిరిజన యువతకు ఉపాధిలో శిక్షణ

ఒంగోలు నగరం, జనవరి 4: జిల్లాలోని గిరిజన యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి కె.రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని ఐటీడీఏ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పదవ తరగతి ఫెయిల్ అయిన వారికి ఎలక్ట్రీషియన్ కోర్సులో మూడు నెలలు, పదో తరగతి పాసైన వారికి ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ కోర్సులో రెండు నెలలు శిక్షణ ఉంటుందని తెలిపారు. రీటెయిల్ ట్రైనీ అసోసియేట్ కోర్సులో 45 రోజుల శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి గల యువత నెల్లూరు జిల్లాలో వెంకటాచలం మండలం ఎర్రగుంటలోని యూత్ ట్రెయినింగ్ సెంటర్‌కు ఈనెల 8వ తేదీన నేరుగా సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె కోరారు. ఇతర వివరాలకు సెంటర్ మేనేజర్ ఎం.బాలాజీని 81878 99877లో సంప్రదించాలని ఆమె కోరారు.

శిక్షణకు హాజరుకావాలి

ఒంగోలు నగరం, జనవరి 4: నెల్లూరులో జిల్లా లీగల్ సెల్ అథారిటీ మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని గిరిజన యువత హాజరు కావాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి కె.రాజ్యలక్ష్మి కోరారు. గిరిజన ప్రాంతాల్లో భూ సంబంధిత హక్కుల విషయంపై ఈ శిక్షణ ఉంటుందని ఆమె తెలిపారు. నెల్లూరులోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో ఈ శిక్షణ ఉంటుందని ఆమె తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆసక్తి ఉన్న గిరిజన యువత ఈ నెల 10వ తేదీలోగా ప్రగతిభవన్‌లోని జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదిం చాలని ఆమె కోరారు.

స్వచ్ఛభారత్‌కు అందరూ సహకరించాలి

గిద్దలూరు, జనవరి 4: ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్‌కు సహకరించి, పరిసరాలను పరిశుభ్రంగా కోవాలని బీజేపీ స్వచ్ఛభారత్ జిల్లా ప్రముఖ్ గోలి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో 5 మండలాలకు స్వచ్ఛ భారత్ మండల ప్రముఖ్‌లను ఎంపిక చేశారు. వీరికి శిక్షణ ఇచ్చి స్వచ్ఛభారత్ సక్రమంగా జరిగే విధంగా చూస్తామని ఈసందర్భంగా పేర్కొన్నారు. బేస్తవారపేట మండలానికి పసుపుల గోపాలక్రిష్ణ, కొమరోలు మండలానికి బి.సుబ్బారావు, గిద్దలూరు రూరల్ మండలానికి చిక్కుల ఆంజనేయులు, పట్టణానికి ఏనుగుల పవన్‌కుమార్, కంభం మండలానికి పి.శ్రీనివాసులును స్వచ్ఛభారత్ మండల ప్రముఖులుగా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, ఏనుగుల పద్మావతి, సారె ఓబులపతి, రామకోటయ్య, ఖాదర్‌వలి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జిల్లా స్వచ్ఛభారత్ ప్రముఖ్ నాగేశ్వరరావు

వెలిగొండను త్వరగా పూర్తి చేయాలి

వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వ నిధులను దోచుకున్నదని విమర్శించారు. నత్తనడకన జరుగుతున్న వెలుగొండ టన్నెల్ పనులను వేగవంతం చేయాలని, 2018 నాటికైనా టన్నెల్స్‌ను పూర్తి చేసి నీటిని అందించాలని కోరారు.

నేటి నుంచి సాహితీ త్రిధామము

ఒంగోలు కల్చరల్, జనవరి 4: ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు 'సాహితీ త్రిధామము' నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బి.హనుమారెడ్డి, పొన్నూరి వెంకట శ్రీనివాసులు తెలియజేశారు. తాతా ప్రసాదు కల్యాణమండపంలో తొలి రోజైన శుక్రవారం జరిగే సాహిత్యసభలో మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు పాల్గొని సాహిత్యోపన్యాసం చేస్తారు. శనివారం జరిగే సభలో ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోక్ తేజ పాల్గొంటారు. సాహితీ త్రిధామంలో చివరి రోజైన ఆదివారం జరిగే సభకు తిరుపతికి చెందిన భాషోద్యమ నేత కోటా పురుషోత్తంచే సాహిత్య ప్రసంగం ఉంటుందన్నారు. కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొని సభలను విజయవంతం చేయాలని వారు కోరారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం

- ఇంటింటికి టీడీపీలో ఎమ్మెల్యే రవికుమార్

బల్లికురవ, జనవరి 4: ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అద్దంకి శాసన సభ్యుడు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని కూకట్లపల్లిలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం జరిగింది. ఎస్సీ, ఎస్టీ బిసి, ఓసి కాలనీలలో నాలుగు పార్టీ జెండాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం 94 లక్షలతో నిర్మించిన 16 సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలోనే అద్దంకి నియోజకవర్గానికి 6500 పింఛన్‌లు ఇప్పించామని, రానున్న రోజులలో అర్హులందరికి పింఛన్లు అందించే బాధ్యత తనదన్నారు. 2019 ఎన్నికలలో అధికారంలోకి రావడం తధ్యం అన్నారు. ఈ సందర్భంగా మహిళలు రవికుమార్‌కు పూలతో ఘన స్వాగతం పలికారు. స్మశాన వాటిక అభివృద్ధి, మురికి కాలువలు నిర్మించాలని ప్రజలు ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పావులూరి సత్యం, మలినేని గోవిందరావు, సొసైటీ అధ్యక్షుడు యిప్పల అంజిరెడ్డి, యిప్పల



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

చిన్న నాసరరెడ్డి, పందిరి అబ్రహం, సర్పంచ్ రాపూరి నరసింహారావు, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అన్నగారి సంతలో నేటి కూరగాయల ధరలు

పంగులూరు, జనవరి 4: పంగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించే అన్నగారి సంతలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. అరటి కాయ ఒకటి రూ. 5, సొరకాయ ఒకటి రూ. 10, దోసకాయ రూ. 20, పొట్లకాయ రూ. 20, వంకాయలు రూ. 20, గుత్తి వంకాయ రూ. 20, టమోటా రూ. 10, క్యాబేజి రూ. 20, మునగకాయలు రూ. 80, బెండకాయలు రూ. 25, పందిరి కాకర కాయ రూ. 30, నేల కాకర కాయలు రూ 25, పందిరి చిక్కుడు(బ్లాక్), రూ. 30, పందిరి చిక్కుడు(వైట్), రూ 40, దొండకాయలు రూ. 20, గోరుచిక్కుడు రూ.25, బీరకాయలు రూ. 30, కీరదోసకాయలు రూ. 20, మిర్చి రూ. 20, క్యాప్సికం రూ. 40, బీట్ రూట్ రూ.40, క్యారెట్ రూ. 45, ముల్లంగి రూ. 20, బంగాళ దుంపలు రూ. 20, చేమదుంప రూ. 35, తోట కూర 2 కట్ట రూ. 10, చుక్కకూర 3 కట్టలు రూ. 10, మెంతికూర 2 కట్టలు రూ. 10, కొయ్య తోట కూర 3 కట్ట లు 10, గోంగూర 3 కట్ట లు 10, పొన్నగంటి కూర 3 కట్టలు 10, పాలకూర 3 కట్ట లు రూ. 10, కొతిమీర ఒక కట్ట రూ. 5, కోడి గుడ్లు 2 రూ. 10.00. పెద్ద ఉల్లిపాయలు రూ. 45, లు.

నేటి నుంచి ఇంటింటికి తెలుగుదేశం

అద్దంకి, జనవరి 4: నియోజకవర్గంలోని పలు గ్రామాలలో శుక్రవారం నుండి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం జరగనుంది. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరు కానున్నారు. 5వ తేదీ అద్దంకిలోని 11వ వార్డులో, 6వ తేదీ మల్లాయపాలెంలో, 7వ తేదీ కొణిదెన, 8 తేదీన సజ్జాపురం, 10 తేదీన కొమ్మినేనివారిపాలెంలో జరగనున్నాయి.

రేపు శింగరకొండలో ఉచిత వైద్య శిబిరం

అద్దంకి, జనవరి 4: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కోదండరామిరెడ్డి తెలిపారు. భక్తులు, దేవస్థాన సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

అభిషేకం ద్రవ్యాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

అద్దంకి, జనవరి 4: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం గర్భాలయంలో ప్రతి రోజు జరిగే అభిషేకాలు నుంచి వచ్చే ద్రవ్యాలను బయటకు పంపేందుకు అవసరమైన ఏర్పాట్లును దేవస్థానం అధికారులు చేపట్టారు. గర్భాలయం నుంచి ప్రత్యేక పైపు లైన్ ఏర్పాటు చేసిన గుంటలోకి చేరే విధంగా ఏర్పాటు చేశారు.

మోటార్ సైకిల్ మెకానికి మృతి- ఆర్థిక సాయం చేసిన మిత్రులు

అద్దంకి, జనవరి 4: మండలంలోని నాగులపాడుకు చెందిన సైకిల్ మెకానిక్ రవికుమార్(35) అద్దంకిలో అకాల మరణం పొందడంతో అద్దంకి పట్టణంలోని మోటారు సైకిల్ మెకానిక్‌లు షాపులు మూసివేసి తమ సంతాపాన్ని తెలియజేశారు. తోటి మెకానిక్‌లు అహీం, మాబు, శేఖర్ తదితరులు 35 వేల రూపాయలు సేకరించి రవికుమార్ కుటుంబసభ్యులకు అందజేశారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

అద్దంకిటౌన్ , జనవరి 4: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గురువారం అద్దంకి పట్టణ ఫ్రూట్ వెండర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్.గంగయ్య ఫ్రూట్ వెండర్స్ యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సెక్రటరీ మీరావలి, బాషా, రైతు సంఘం నాయకులు కాకర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

బల్లికురవ, జనవరి 4: మండలంలోని వైదన ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్‌ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు మాలకొండయ్య పాల్గొన్నారు.

నేడు చందలూరులో శ్రీనివాస కల్యాణం

పంగులూరు, జనవరి 4: శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం జీర్ణోద్ధరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు గ్రామస్థుల సహకారంతో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్నారు. చీరాలకు చెందిన శివసాయి జగన్నాధం సమాజం వారిచే శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగాఅన్న సంతర్పణగావిస్తున్నామని, గ్రామంలోని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యక్రమ పర్యవేక్షకులు తెలిపారు.

సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

అద్దంకిటౌన్, జనవరి 4: మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, మహిళలు చదువుకోవాలని పోరాడిన సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక ఉపాధ్యాయురాలు పనిచేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.సర్వేశ్వరరావు అన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం సాయంత్రం గోరంట్ల సుభాషిణి అధ్యక్షతన సావిత్రిబాపూలే జయంతి కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వారం రోజుల పాటు సావిత్రిబాపూలే జయంతి ఉత్సవాలు జరుగుతాయని సర్వేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నర్ర శ్రీలక్ష్మి, ఉపాధ్యాయురాళ్లు సిహెచ్.హైమావతి, కె.హెచ్. సబితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బి.చంద్రశేఖర్, జె.బాబురావు, సహాయ కార్యదర్శి కె.కుమార్‌లు పాల్గొన్నారు.

అవగాహన ప్రదర్శన



ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

అద్దంకిటౌన్ , జనవరి 4: ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పర్చుకోవాలని ప్రిన్సిపాల్ శ్యామ్ సుధాకర్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా గురువారం అద్దంకి పట్టణంలోని గి రిజన సంక్షేమ గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయలు శ్రావణి, జ్యోతిర్మయి, పిఈటి నాగేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

- ఎంపీడీవో కార్యాలయ కిటికీలో సిగరేట్, పేకలు, టీ గ్లాసులు
- జెడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు ఆగ్రహం



కిటికీలో ఉన్న సిగరెట్లు, టీ గ్లాసులను పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

బల్లికురవ, జనవరి 4 : ఉద్యోగులు ఇష్టారాజ్యంగా విధులను నిర్వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని జెడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు హెచ్చరించారు. గురువారం బల్లికురవ ప్రజాపరిషత్ కార్యాలయాన్ని జెడ్పీ ఛైర్మన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం కిటికీలో కాల్చిపడవేసిన సిగరేట్ పీకలు, ఖాళీపెట్టెలు, టీ గ్లాసులు, చించి పడవేసిన కాగితాలను జెడ్పీ ఛైర్మన్ పరిశీలించి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని చెత్త కుండీలో వేయించి తన కారులో పెట్టించుకున్నారు. అనంతరం కార్యాలయాన్ని తనిఖీ చేసి సిగరేట్ పేకలు వేసిన వారు ఎవరు అని దీనిపై తక్షణమే వివరణ కావాలని సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌ను కోరారు. ఓ వైపు స్వచ్ఛ కార్యాలయాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపడుతున్న ఉద్యోగులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జడ్పీ ఛైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. కార్యాలయ ఆవరణం బయట ప్రజల సౌకర్య కోసం పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని ఆదేశించారు. ఎంపీడీఓ ప్రద్యు మ్నకుమార్‌తో ఛైర్మన్ మాట్లాడుతూ తక్షణమే కార్యాలయాన్ని పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. పబ్లిక్ ప్లేస్‌లలో సిగరేట్లు తాగకుండా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

సామూహిక సత్యాగ్రహన్ని జయప్రదం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీతారామాంజనేయులు

అద్దంకిటౌన్, జనవరి 4: పోలవరం ప్రాజెక్టు కోసం కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి చేపడుతున్న మహా పాదయాత్రను, జనవరి 10వ తేదీన పోలవరంలో జరగనున్న సామూహిక సత్యాగ్రహన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి నన్నూరి సీతారామాంజనేయులు కోరారు. గురువారం స్థానిక కళామందర్ పక్కన గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాతయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆ యన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారామాంజనేయులు మాట్లాడుతూ 2018-19 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు అన్ని పూర్తి చేయాలని, రాష్ట్రానికి ఆర్థిక భారం లేకుండా కేంద్రమే పోలవరాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కోరే సురేంద్రనాధ్, పార్టీ కోరిశపాడు మండల ఆధ్యక్షుడు డి.బసవయ్య, బిసి నాయకులు కె.వెంకటేష్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల ఇళ్ళకు చేరిన కోడిగుడ్లు

అద్దంకిటౌన్ , జనవరి 4: అంగన్ వాడీ కార్యకర్తలు తమ కేంద్రాలకు వచ్చే పౌషికాహారంలో భాగంగా అందించే కోడిగుడ్లను ఆహారాన్ని కేంద్రాలలో కాకుండా కార్యకర్తల ఇళ్ల వద్ద దింపుకుంటున్నారు. సంబంధిత అధికారులు మాత్రం ఇదేమి పట్టనట్లు వ్యహరించడం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గురువారం అంగన్ వాడీ కేంద్రాలకు కోడి గుడ్లు లోడు రాగా వాటిని కేంద్రాలలో దించాల్సి ఉన్నప్పటికీ అంగన్ వాడీ కార్యకర్తలు మాత్రం వాటిని వారి ఇళ్ల వద్ద దింపుకుంటున్నారు. ఐసీడీఎస్ అధికారులు ఇప్పటికైనా స్పందించి తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఇంటి వద్ద దించుతున్న కోడిగుడ్లు

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థినులు

సంతమాగులూరు, జనవరి 4: సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థినులకు గురువారం ముగ్గుల పోటీలను ప్రారంబించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా హైస్కూలు విద్యార్థినులకు ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రదానోపాధ్యాయురాలు శాంతకుమారి తెలిపారు. ముగ్గుల పోటీలలో ఉత్తమమైన ముగ్గులను వేసిన వారికి ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.